

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు ఆదివారం 19-10-87 సంపుటం : 74 సంచిక : 191 పుటలు : 8 వెల : 90 పైసలు



జాఫ్నాలో భారతదళాల ప్రవేశం:
ఇరుకు వీధుల్లో భీషణ పోరాటం

కొలంబో, అక్టోబరు 18 :

భారతశాంతి పరిరక్షణ దళాలు జాఫ్నా తూర్పు దిశనుంచిపట్టణంలో ప్రవేశించాయి. తూర్పుదిశన టైగర్లు పటిష్టంగా ఏర్పాటు చేసిన బంకర్లను చేధించుకొని పట్టణంలో ప్రవేశించిన ఈ దళాలకు తీవ్ర ప్రతిఘటన ఎదురౌతున్నదనీ, ప్రస్తుతం జాఫ్నా ఇరుకువీధుల్లో తీవ్ర పోరాటం సాగుతున్నదనీ వార్త బందాయి.

టైగర్లు తమ బంకర్లనుంచి భారత దళాలపై రాకెట్లు, మార్టార్లు విరివిగా ప్రయోగించారనీ, నివాసగృహాల మీద తమబంకర్లు నిర్మించుకొన్నారనీ, బంకర్లపై దాడిచేయంగానే వారు ఇళ్ళలో దూరి అక్కడి నుంచి కాల్పులు జరుపుతున్నారనీవివరించారు.

అడుగడుగునా ఎదురౌతున్న టైగర్ల ప్రతిఘటనను అధిగమించటానికి భారత దళాలు ఎలాంటి అయుధాలు వినియోగిస్తున్నదీ చెప్పటానికి అధికారులు నిరాకరించారు. కొన్ని సందర్భాలలో నిర్దిష్ట లక్ష్యాలపై దాడికి సాయుధ శకటాలు వినియోగించబడుతున్నాయని వారు ఇంతకు ముందు అన్నారు.

టైగర్లు తమ అయుధాలు అన్నింటినీ అప్పగించే వరకూ పోరు ఆగదని అధికార్లు మరోసారి స్పష్టం చేశారు.

టైగర్ల నాయకుడు శ్రీ ప్రభాకరన్ నగర శివార్లలో గల ఒకదేవాలయంలో వున్నారని కొలంబో నుంచి వెలువడే 'టైమ్స్ ఆఫ్ ఎండ్' పత్రిక వెల్లడించింది.

ఈ ఆలయంలో దాదాపు 50 వేల మంది పౌరులు తలదాచుకుంటున్నారు. ప్రాణ రక్షణకు ఈ ఆలయాన్ని ఆశ్రయించి పౌరులే శ్రీ ప్రభాకరన్ తన అరెస్టును నిరోధించే మానవకవచంగా మార్చుకొనవచ్చారని తమిళ వర్గాల ద్వారా తెలియవచ్చిందని ఈ పత్రిక వెల్లడించింది.

తమిళ నాయకులతోనూ మాట్లాడానని, వారిలో ఎల్.టి.టి.ఇ నాయకులు కూడా వున్నారని శ్రీరాజీవ్ తెలిపారు. ఒప్పందంవల్ల తలెత్త బోయే సమస్యలను వారు లేవనెత్తారని, వాటిని తాము గమనించామని ఆయన చెప్పారు.

''అప్పటికి నేను శ్రీ జయవర్ధనేతో మాట్లాడక పోవటంవల్ల వారికి విరమైన హామీ యివ్వలేదు. అందువల్ల ఆ అంశాలను పరిశీలించి ముందుకు సాగుతామని చెప్పాము, ప్రతి సమస్యపై పరిష్కారం కనిపించింది, అదీ వారు కోరినట్లే సాధ్యమైంది'' అని ఆయన వివరించారు.

''సుదీర్ఘంతరపాలన విషయంలో కూడా ఎల్. టి. టి. ఇ. నుండి పట్టు నేకరిస్తామని. వారి నుండి శ్రీజయవర్ధనే మధ్యంతర ప్రభుత్వ నేత పేరు ఎంపిక చేస్తారని చెప్పాం'' అని ఆయన అన్నాడు.'' అలాగే శ్రీజయవర్ధనే ఒక పేరును ఎంపిక చేసుకున్నారు. కానీ ఎల్. టి. టి. ఇ. వెనుకకు తగ్గింది అని శ్రీరాజీవ్ విమర్శించాడు.

45 నిముషాలపాటు సాగిన యీ విలేఖరుల సమావేశంలో శ్రీలంక, ఫిజి, పంజాబ్ సమస్య, కామన్వెల్త్‌లో చర్చకు వచ్చిన వినయాంశాలపై ఆయన సమాధానాలు చెప్పారు.

దక్షిణాఫ్రికా సమస్యపై బ్రిటిష్ ప్రధాని శ్రీమతి థాచర్ వైఖరిపై వ్యాఖ్యానించవలసిందిగావిలేఖరులు ఆయనను పదేపదే కోరారు. దక్షిణాఫ్రికాపై ఆంక్షలవల్ల ప్రయోజనంలేదనే తన అభిప్రాయంపట్ల శ్రీమతి థాచర్ క్రమంగా కామన్వెల్త్ నేతలను తన వైపు తిప్పుకోవటంలో విజయంసాధిస్తున్నారనే వార్తలు అసత్యాలని శ్రీ రాజీవ్ అన్నారు.

''వర్ణవివక్షపై పోరాటంలో ఎలాటి రాజీలేదు'' అని ఆయన అన్నాడు. శ్రీలంక ఒప్పందంపట్ల కామన్వెల్త్ నిర్మాణాత్మక వైఖరి అవలంబించిందని ఆయన అన్నాడు. ఫిజీ యిక్కడి కామన్వెల్త్ వ్యవస్థదేశంకాదని ఆయన అన్నాడు.

101 మంది భారత సైనికుల మృతి

ఇదిలా వుండగా శ్రీలంకలో 101 మంది భారత సైనికులు మరణించారని శ్రీలంకలో భారత హైకమీషన్ కార్యాలయ ప్రతినిధి తెలిపాడు.

వీరిలో ముగ్గురు అధికారులు, ముగ్గురు జూనియర్ కమీషన్డు అధికారులు, 85 మంది యితర హోదాల వారువున్నారు. గాయపడిన వారిలో 9 మంది అధికారులు 16 మంది జె.సి.ఓ.లు 258 మంది యితర హోదాల వారువున్నారు. 25 మంది సైనికుల జాడ తెలియటం లేదు.

ఇంత వరకూ 515 మంది తిరుగుబాటు దారులు మరణించారు. జాఫ్నా కోట ప్రాంతంలో 1000 మీటర్ల భారతదళాల ఆధీనంలోకి కివచ్చింది. ఆ ప్రాంతంలో యిల్లిల్లూ పరిశోధిస్తున్నారు. జాఫ్నాకు నాలుగు వైపుల నుండి భారత దళాలు పురోగమించి చుట్టుముట్టాయి. జాఫ్నా మున్సిపల్ ప్రాంతంలో భీకర పోరాటం సాగుతోంది.

ప్రపంచ దేశాలన్నీ తీవ్రవాదులకు ఆశ్రయం యివ్వటానికి నిరాకరించాలని, వారు ఏ దేశాల వారో ఆ యా దేశాలకు తిప్పిపంపే ఏర్పాట్లు చేయాలని కామన్వెల్త్ సమావేశ ప్రకటనలో కోరారు

తీవ్రవాద బృందాలకు, మత్తు మందుల రవాణాదారులకు పరస్పరం పెరిగిపోతున్న సంబంధాలపట్ల కామన్వెల్త్ నేతలు ఆందోళన ప్రకటించారు. వ్యక్తులు, బృందాలు, దేశాలూ ఎవరూ తీవ్రవాదాన్ని అనుసరించినా నిందించాలని వారు కోరారు.

సందేహంలోపడిన రాజీవ్–రీగన్ సమావేశం

వాషింగ్టన్, అక్టోబర్ 18

అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ భార్య శ్రీమతి నాన్సీ రీగన్‌కు శస్త్రచికిత్స కారణంగా మంగళవారంజరగవలసిన రాజీవ్–రీగన్ సమావేశం అనుమానంలోపడింది.

శ్రీమతి రీగన్ బుధవారం రోజులపాటు ఆసుపత్రిలో వుండారని డాక్టర్లు చెప్పారు. శ్రీమతి నాన్సీ పట్ల అత్యంత అనురాగం కల శ్రీ రీగన్‌పై యీ శస్త్రచికిత్స ప్రభావం అమితంగా వుంటుందని పరిశీలకులు అంటున్నారు. అందువల్ల శ్రీ రాజీవ్ పర్యటన, శ్రీరీగన్‌తో సమావేశం జరిగిన వ్యవహారాలన్నీ శ్రీ రీగన్ యంత్రాంగమే చూస్తుందని వారు అన్నారు. అంతే 'అన్నీ అనుకున్న ప్రకారమే, జరుగుతాయి'' అని భారత రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, అక్టోబర్ 18

కరువు సహాయక కార్యక్రమాల కింద ప్రజలకు ఉపాధి కల్పించేందుకు వచ్చే జూన్‌వరకు 300కోట్లరూపాయలు ఖర్చుతో వివిధ పథకాల కింద పనులు చేపట్టి పూర్తిచేయనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు తెలియజేశారు. కరువు సహాయక కార్యక్రమాలకు కేంద్రం ఇచ్చిన 80కోట్లరూపాయలు రాష్ట్ర ప్రణాళికానిధులను కూడా కలిపి ఈ మొత్తం ఖర్చుచేయనున్నట్లు అదివారంనాడు కలెక్టర్ల సమావేశం సందర్భంగా ఆయన విలేకరులతో చెప్పారు.

ఇందువల్ల 4లక్షలమంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు.

తెలుగుగంగా ప్రాజెక్టు కింద మునిగిపోయే 25వేల ఎకరాల అటవీప్రాంతానికి బదులుగా 45వేల ఎకరాలభూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఆయన చెప్పాడు. అందువల్ల ఆప్రాంతంలో తెలుగుగంగ పని ప్రారంభించడానికి అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని అనుమతిరాగానే పని ప్రారంభిస్తామని తెలిపాడు.

పర్యవేక్షణకు 7 మంది ప్రత్యేక ప్రతినిధులు

కరువుసహాయక కార్యక్రమాల పర్యవేక్షణకు కేబినెట్ రాంక్‌లో తొమ్మిది మంది ప్రభుత్వప్రత్యేక ప్రతినిధులను నియమిస్తున్నట్లు కరువుకు గురైన 18 జిల్లాల కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

ముగ్గురు ఉప మంత్రులను అడుగుడు కాసున సభ్యులను ఈ విధంగా ప్రత్యేక ప్రతినిధులుగా నియమిస్తున్నామని ఒక్కొక్కరు రెండేసి జిల్లాలు చొప్పున వచ్చే జూన్ వరకు సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని వివరించాడు.

ఉప మంత్రులు శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ రామచంద్రయ్య శ్రీ దామోదర్‌రెడ్డి, శాసనసభ్యులు శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) శ్రీ జి. సాంబశివరావు (పశ్చిమ గోదావరి శ్రీ బుద్ధా వెంకట్ రెడ్డి (కర్నూలు) శ్రీ నారాయణప్ప, శ్రీ చంద్రశేఖర్ (మెదక్) డాక్టర్ జనార్దనరెడ్డిలను నియమిస్తున్నట్లు ఆయన చెప్పాడు.

మరో ఉపమంత్రియైన శ్రీ ముక్తా గోపాలకృష్ణ (పొరపరపరాలు)కు కూడా కేబినేట్ రాంక్ కల్పిస్తున్నట్లు ఆయన చెప్పాడు.వీరికి తోడుగా జిల్లామంత్రులు సంబంధించిన శాఖల మంత్రులు కూడా సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని ఆయన తెలిపాడు.

రాష్ట్రంలో కరువు పరిస్థితి గురించి కేంద్రానికి ఎప్పటికప్పుడు తెలుపుతూ మొత్తం 546 కోట్ల రూపాయలు అడిగితే 80 కోట్ల రూపాయలు మాత్రమే సహాయంగా లభించిందని ఆయన వివరాలు వ్యక్తం చేశారు.

కరువు వల్ల రాష్ట్రప్రజల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయని తాము స్వయంగా 16 జిల్లాలు సందర్శించి పరిస్థితిని తెలుసుకున్నామని ఆయన చెప్పాడు. సహాయక కార్యక్రమాల కింద మార్చి 31వ తేదీలోగా ఖర్చు చేసే నిమిత్తం కేంద్రం 58 కోట్ల రూపాయలు ఇచ్చిందని అదికాక భారీ మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులకు 11 కోట్ల రూపాయలు ఎన్. ఆర్. ఇ. పి, ఆర్, ఎల్. ఇ. జి. పి. కార్యక్రమాలకు 11 కోట్ల రూపాయలు ఇచ్చిందని వివరించాడు.

కేంద్రం నిధులు ఇచ్చే వరకు ఆగకుండా తాము ఆయా జిల్లాలు సందర్శించినప్పుడు వివిధ పథకాలకు నిధులు మంజూరు చేశామని వచ్చే మార్చి, జూన్‌లోగా పూర్తయ్యే పనులకు ప్రాధాన్యత ఇచ్చి చేపట్టాలని ఆదేశించామని తెలిపాడు.

కరువు సహాయక కార్యక్రమాలు అమలులో నిర్లక్ష్యవైఖరి ఉండకూడదని చేపట్టిన పనులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తిచేయాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి హెచ్చరించాడు. ఆయా జిల్లాలలో చేపట్టబడిన సహాయక కార్యక్రమాల జాబితాను వెలువడుకల్లా రూపొందించాలని ఆయన కోరాడు.

అవినీతి అస్కారం కల్పించకూడదని మధ్య దళారులకు, కాంట్రాక్టర్లకు ప్రమేయం కల్పించకూడదని ఆయన అన్నాడు. పాలమూరు తదితర జిల్లాల నుంచి పనులకోసం వలసవెళ్ళే కార్మికుల జాబితాలను తయారుచేసి పని కల్పించాలని చెప్పాడు.

జూరాల ప్రాజెక్టు, శ్రీశైలం ఎడమ గ్రాండ్ కాల్వ అనంతపురం జిల్లాలో ధర్మవరం, యాడికి కాల్వలను నిర్మాణాన్ని త్వరగానే చేపట్టాలని అన్నాడు. సహాయక కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టి కేంద్రమంచి సరిన్ని నిధులను పొందేందుకు కృషిచేయాలని ఆయన

(మిగతా 8 వ పేజీలో)

రు.300కోట్లతో రాష్ట్రంలో కరువు సహాయ చర్యలు

"టైగర్లు తోకముడిస్తేనే పోరాటం ఆగుతుంది"

కొలంబో, అక్టోబర్ 18 :

శ్రీలంకలోని తమిళ తీవ్రవాదులు తమ అయుధాలను భారత దళాలు స్వాధీనం చేసి, శ్రీలంక శాంతి ఒప్పందం అంశాలను పూర్తిగా అమలు జరపటానికి అంగీకరిస్తే జాఫ్నాపై భారత సైనిక ఒత్తిడిని నిలిపి వేస్తామని భారత ప్రధాని శ్రీ రాజీవ్ అన్నారు.

ఎల్.టి.టి.ఇ తాము యిచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవటంలో విఫలమైందని ఆయనఅన్నాడు. ''ఎల్.టి.టి.ఇ చెప్పే మాటలను విశ్వసించటం కష్టం, చెప్పిన దానికి వారు కట్టుబడి వుంటారనే నమ్మకం కలగటం లేదు''అని ఆయన విలేఖరులతో అన్నారు.

''శ్రీలంక ఒప్పందం అక్కడి తమిళులు చేసిన ప్రతి డిమాండ్‌ను నెరవేర్చగలదు.. అంతే కాదు, వారు కోరిన దానికన్నా అధిక పలాన్ని అందిస్తుంది'' అని ఆయన అన్నారు.

జాఫ్నాపై ఒత్తిడి విరమించాలని ఎల్.టి.టి.ఇ మీద యిక్కడ వుండగా సందేశం పంపిందా అని విలేఖరులు అడిగారు. ''నాకు రెండు పుత్రరాలు వచ్చాయి. అయితే అవి యిక్కడ వుండగా కాదు. వారుభారత్‌కుపంపారు'' అని శ్రీరాజీవ్ అన్నారు.

ఒప్పందం కుదరటానికి ముందు ఆసమయంలో భారత్‌లో వున్న ప్రతి తమిళ నాయకుడితోనూ మాట్లాడానని, వారిలో ఎల్.టి.టి.ఇ నాయకులు కూడా వున్నారని శ్రీరాజీవ్ తెలిపాడు. ఒప్పందంవల్ల తలెత్త బోయే సమస్యలను వారు లేవనెత్తారని, వాటిని తాము గమనించామని ఆయన చెప్పారు.

''అప్పటికి నేను శ్రీ జయవర్ధనేతో మాట్లాడక పోవటంవల్ల వారికి విరమైన హామీ యివ్వలేదు. అందువల్ల ఆ అంశాలను పరిశీలించి ముందుకు సాగుతామని చెప్పాము, ప్రతి సమస్యపై పరిష్కారం కనిపించింది, అదీ వారు కోరినట్లే సాధ్యమైంది'' అని ఆయన వివరించాడు.

''సుదీర్ఘంతరపాలన విషయంలో కూడా ఎల్. టి. టి. ఇ. నుండి పట్టు సేకరిస్తామని. వారి నుండి శ్రీజయవర్ధనే మధ్యంతర ప్రభుత్వ నేత పేరు ఎంపిక చేస్తారని చెప్పాం'' అని ఆయన అన్నాడు.'' అలాగే శ్రీజయవర్ధనే ఒక పేరును ఎంపిక చేసుకున్నారు. కానీ ఎల్. టి. టి. ఇ. వెనుకకు తగ్గింది అని శ్రీరాజీవ్ విమర్శించాడు.

45 నిముషాలపాటు సాగిన యీ విలేఖరుల సమావేశంలో శ్రీలంక, ఫిజి, పంజాబ్ సమస్య, కామన్వెల్త్‌లో చర్చకు వచ్చిన వినయాంశాలపై ఆయన సమాధానాలు చెప్పారు.

దక్షిణాఫ్రికా సమస్యపై బ్రిటిష్ ప్రధాని శ్రీమతి థాచర్ వైఖరిపై వ్యాఖ్యానించవలసిందిగావిలేఖరులు ఆయనను పదేపదే కోరారు. దక్షిణాఫ్రికాపై ఆంక్షలవల్ల ప్రయోజనంలేదనే తన అభిప్రాయంపట్ల శ్రీమతి థాచర్ క్రమంగా కామన్వెల్త్ నేతలను తన వైపు తిప్పుకోవటంలో విజయంసాధిస్తున్నారనే వార్తలు అసత్యాలని శ్రీ రాజీవ్ అన్నాడు.

''వర్ణవివక్షపై పోరాటంలో ఎలాటి రాజీలేదు'' అని ఆయన అన్నాడు. శ్రీలంక ఒప్పందంపట్ల కామన్వెల్త్ నిర్మాణాత్మక వైఖరి అవలంబించిందని ఆయన అన్నాడు. ఫిజీ యిక్కడి కామన్వెల్త్ వ్యవస్థదేశంకాదని ఆయన అన్నాడు.

101 మంది భారత సైనికుల మృతి

ఇదిలా వుండగా శ్రీలంకలో 101 మంది భారత సైనికులు మరణించారని శ్రీలంకలో భారత హైకమీషన్ కార్యాలయ ప్రతినిధి తెలిపాడు.

వీరిలో ముగ్గురు అధికారులు, ముగ్గురు జూనియర్ కమీషన్డు అధికారులు, 85 మంది యితర హోదాల వారువున్నారు. గాయపడిన వారిలో 9 మంది అధికారులు 16 మంది జె.సి.ఓ.లు 258 మంది యితర హోదాల వారువున్నారు. 25 మంది సైనికుల జాడ తెలియటం లేదు.

ఇంత వరకూ 515 మంది తిరుగుబాటు దారులు మరణించారు. జాఫ్నా కోట ప్రాంతంలో 1000 మీటర్ల భారతదళాల ఆధీనంలోకి కివచ్చింది. ఆ ప్రాంతంలో యిల్లిల్లూ పరిశోధిస్తున్నారు. జాఫ్నాకు నాలుగు వైపుల నుండి భారత దళాలు పురోగమించి చుట్టుముట్టాయి. జాఫ్నా మున్సిపల్ ప్రాంతంలో భీకర పోరాటం సాగుతోంది.

ప్రపంచ దేశాలన్నీ తీవ్రవాదులకు ఆశ్రయం యివ్వటానికి నిరాకరించాలని, వారు ఏ దేశాల వారో ఆ యా దేశాలకు తిప్పిపంపే ఏర్పాట్లు చేయాలని కామన్వెల్త్ సమావేశ ప్రకటనలో కోరారు

తీవ్రవాద బృందాలకు, మత్తు మందుల రవాణాదారులకు పరస్పరం పెరిగిపోతున్న సంబంధాలపట్ల కామన్వెల్త్ నేతలు ఆందోళన ప్రకటించారు. వ్యక్తులు, బృందాలు, దేశాలూ ఎవరూ తీవ్రవాదాన్ని అనుసరించినా నిందించాలని వారు కోరారు.

శాంతి ఒప్పందానికి కామన్వెల్త్ జేజేలు

వాంకోవర్, అక్టోబర్ 18 :

భారత ప్రధాని శ్రీరాజీవ్, శ్రీలంక అధ్యక్షుడు శ్రీజయవర్ధనేల నడుమ కుదిరిన ఒప్పందం ''అభ్యున్నత రాజకీయ చతురత''లోకూడినదనికామన్వెల్త్ సమావేశం హర్షం ప్రకటించింది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో శ్రీలంకలోని అన్నివర్గాల ప్రజలు ఆశలు, ఆశయాలు పరిపూర్తికి యీ ఒప్పందం తోడ్పడుతుందని సమావేశ ప్రకటనలో అభినందించారు.

ఈ ఒప్పందంవల్ల శ్రీలంకలోని జాతిసంక్షోభం హింసలకు తెరపడి శాంతి సుస్థిరత్వాలు నెలకొని దేశ సమగ్రత, సమైక్యత, భద్రతలకు రక్షణ లభించిందని కామన్వెల్త్ నాయకులు ప్రశంసించారు.

రెండు కామన్వెల్త్ సభ్యదేశాల నడుమ ప్రాంతీయ స్థిరత్వం, శాంతి లక్ష్యంలో అవగాహన సద్భావాలతో ద్వైపాక్షిక ప్రాతిపదికపై కుదిరిన యీ ఒప్పందం ప్రశంసనీయమైనదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ఒప్పందం అమలులో యిద్దరు నాయకులూ పరిపూర్ణవిజయాన్ని సాధించాలని కామన్వెల్త్ నాయకులు ఆకాంక్షించారు. శ్రీలంక ప్రాంతీయ సమగ్రత, స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాలకు కామన్వెల్త్ పూర్తి మద్దతు ప్రకటించింది.

22 పేజీల ప్రకటనలో కామన్వెల్త్ సమావేశం ప్రపంచ పరిస్థితులు, నిరాయుధీకరణ, గల్ఫ్‌యుద్ధం, దక్షిణాసియా పరిస్థితి, హిందూమహాసముద్ర విషయాలు స్పృశించింది.

7వ అంబ్టాడ్ సమావేశంలో ఏకాభిప్రాయం సాధించినవాటి పరస్పర సహకార వైఖరి తిరిగి నెలకొనాలని యీ ప్రకటనలో కోరాడు. ఆ సమావేశ నిర్ణయాలను అమలు చేయాలని, దానిపల్ల సామరస్య పూర్వకమైన అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు నెలకొంటాయని యీ ప్రకటనలో ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

వివక్షా బాధితులకు కెనడా సహాయం

దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్షకు గురైన వారి సహాయానికి కెనడా 44 లక్షల కెనడియన్ డాలర్లు వ్యయం చేయగలదని కెనడా ప్రధాని శ్రీ బ్రియన్ ముల్రోనీ ప్రకటించారు.

విద్య, సామాజిక అభివృద్ధి, న్యాయ, మానవీయ సహాయం, కార్మిక విద్యారంగాలలో యీ సహాయం చేస్తాడు. ఈ సంవత్సరం వ్యయమైన 50 లక్షల డాలర్లు కాక యిదే అదనం.

ఈసారి కామన్వెల్త్ కౌలాలంపూర్‌లో

1989లో జరుగవలసిన కామన్వెల్త్ సమావేశాన్ని కౌలాంపూర్‌లో నిర్వహిస్తారు. ఈ సమావేశాన్ని తాము నిర్వహిస్తామని మలేషియా ప్రభుత్వం అందించిన ఆహ్వానాన్ని కామన్వెల్త్‌నేతలు ఆనందంగా అంగీకరించారు.'' అని కామన్వెల్త్ ప్రకటనలో తెలిపాడు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ భార్య శ్రీమతి నాన్సీ అనారోగ్యంపట్ల భారతప్రధాని శ్రీ రాజీవ్ ఆందోళన వ్యక్తంచేశారు.

అంజయ్య ప్రథమవర్ధంతి సందర్భంగా నగరంలోని గాంధీభవనలో అదివారం ఏర్పాటయిన ఒక సభలో పటువుడు నాయకులు నివాళులర్పిస్తున్న దృశ్యం. కేంద్రమంత్రి శ్రీ ఎం. ఎల్. ఫోతేదార్‌ను, పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి మణెమ్మ అంజయ్యను కూడా చిత్రంలో చూడవచ్చు.

'ప్రజలే అంజయ్యకు పట్టా ఇచ్చారు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 18:

రాష్ట్రంలో తిరిగి కాంగ్రెసు పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్న 'అమరజీవి అంజయ్య ఆశయ సాధనకు కృషి చేయవలసిందిగా కి.శే. అంజయ్య ప్రథమ వర్ధంతి సభలో పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు.

అట్టడుగు వర్గాల సముద్ధరణ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసి అధికారంలోకి తిరిగి తీసుకురావాలన్న మాజీ ముఖ్యమంత్రి కీ. శే. టి. అంజయ్య ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు స్మృత్యాంజలి ఘటించడం కాగలదని వారు పేర్కొన్నారు.

హైదరాబాదు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లోని ప్రసేశం హాలులో అదివారం జరిగిన శ్రీ అంజయ్య ప్రథమ వర్ధంతి సభలో కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ ఎం. ఎల్. ఫోతేదార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శ్రీ అంజయ్య చిత్రపటానికి శ్రీ ఫోతేదార్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సమావేశానికి శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. జానారెడ్డి అధ్యక్షత వహించారు.

పేద కుటుంబంలో జన్మించి, తన జీవితమంతా పేదప్రజల, కార్మికుల శ్రేయస్సుకు కృషిచేసిన ధన్యజీవి శ్రీ అంజయ్యను ప్రజలు ఎన్నటికీ మరువరని అనేకమంది వక్తలు ఘనంగా నివాళులర్పించారు.

శ్రీ ఫోతేదార్ తమ ప్రసంగంలో శ్రీ అంజయ్య గొప్ప విద్యావంతుడు గాకపోయినప్పటికీ అయన అధిష్ఠించిన వివిధ పదవుల ద్వారా దేశ ప్రజలకు చిరస్మరణీయమయిన సేవలను చేయడం ద్వారా ప్రజా విశ్వవిద్యాలయం నుండి పట్టం పొందిన పట్టభద్రుడని శ్లాఘించారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజాస్వామ్యాన్నిపటిష్టంచేయడానికి శ్రీఅంజయ్య దోహదపడ్డారని శ్రీ ఫోతేదార్ పేర్కొన్నారు.

శ్రీ అంజయ్యను ఎందుకు గౌరవిస్తారనిపూర్వప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అడగ్గా, అయన ప్రజలందరినీ సమైక్యం చేయగలరని చెప్పారనీ అదే ప్రశ్నప్రధాని శ్రీ రాజీవ్‌గాంధిని అడగ్గా, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడేవ్యక్తి శ్రీ అంజయ్య అని అన్నారని శ్రీ ఫోతేదార్‌చెప్పారు.

మాజీమంత్రి శ్రీ జి. వెంకటస్వామి మాట్లాడుతూ, కార్మిక నాయకుడుగా శ్రీ అంజయ్య,తాను కార్మిక హక్కుల కోసం పోరాడిన సంఘటనలను వివరించి, దేశంలో దారిద్ర్యాన్ని తొలగించాలని శ్రీ అంజయ్య కన్నకలలను సఫలీకృతం చేసేందుకు కృషిచేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ అంజయ్య పదిమంది మాటను గౌరవించే వ్యక్తి అని మాజీమంత్రి శ్రీ ఎన్, జనార్దనరెడ్డి పేర్కొంటూ, పంచాయితీ ఎన్నికలలోనే అయన సంస్కరణలు పెట్టబోతే, అవి ఇతర పార్టీలకు హానికలుగుతాయనీ పలువురు చెప్పడంవల్ల విరమించుకొన్నారని చెప్పారు.

ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిన ఎన్నికల సంస్కరణల గూర్చి కాంగ్రెస్ పార్టీ ఆలోచించలేదనీ అయితే ఈ సంస్కరణలను అన్ని

(మిగతా 8 వ పేజీలో)

700కోట్లతో యూరియా ఫ్యాక్టరీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 18 :

కోస్తా తీర ప్రాంతంలో సహజ వాయువు ఆధారంగా యూరియాను ఉత్పత్తిచేసే కర్మాగారం నెలకొల్పే అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి.

ప్రస్తుతం కాకినాడలో డి.ఎ.పి. ఎరువుల కర్మాగారం నెలకొల్పుతున్న గోదావరి ఎరువులు, రసాయనాల సంస్థ సహజవాయువు ఆధారంగాయూరియా కర్మాగారాన్ని నెలకొల్పే ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తోంది.

ఏటా ఏడున్నరలక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేయగల ఈ కర్మాగారానికి రు. 700కోట్లు వ్యయం కాగలదని అంచనా వేయబడింది.

ఈ కర్మాగారాన్ని సహజవాయువు నిక్షేపాలకు సమీపంగా ఉండే కృష్ణా తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాలలోఎక్కడైనా నెలకొల్పే అవకాశం ఉంది.

ఈ కర్మాగారంవల్ల 1200మందికి ప్రత్యక్షంగా 3వేలమందికి పరోక్షంగా ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి.

This Diwali,
give the people you have in mind
gifts that go to their heart.

Delicious dry fruits and nuts.
In beautiful, re-usable containers.

Appropriate Diwali gifts. For your executives, staff, business associates, friends, relatives etc.
Pista, Badam, Kaju, Dates, Kismis, Anjeer, Cherries, Apricot, Chocolates, Toffees, Mukhwas.
All festively gift-wrapped.
In fruit bowls, serving trays, dining table servettes, lunch sets and a variety of attractive containers.
Made of acrylic, plastic and stainless steel.
At prices ranging from Rs. 21/- to Rs. 500/-.
Come, take a look at samples on display.
And place your orders in advance.

Where all good gifts come from

Institutional Sales Division
Mahavir Enterprises
5 9 1115, Kanchenjunga Complex
King Kothi Road
Hyderabad 500 001
Tel: 231198, 235856

No retail sales please

కాలేజి విద్యార్థినుల సేవా కార్యక్రమం

నర్సాపురం, అక్టోబరు 18 :

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యం పరిధిలోని ఇప్పుడికి పరికిలో మీలర్ల దూరంలోని విట్టంగుడా వద్ద ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో కాలేజి విద్యార్థినులు రోడ్లను వెడల్పు చేయడం, బంహీనవర్గాల కాలనీలో చెట్లను నాటడం, టీకాం కార్యక్రమం, ఆరోగ్య అక్షర పరిస్థితుల సర్వే తదితర కార్యక్రమాలు చేపట్టి నిర్వహించారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. పుల్లారావు, జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ సుభాష్‌గౌడ్, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ వి. మల్లారెడ్డి యీ శిబిరాన్ని సందర్శించారు. వలంటీర్లు సాంస్కృతిక కార్యక్రమాలు కూడ చక్కగా నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన

జి.ఓ.ఆర్.టి., నెం. 395 ఇరిగేషను మరియు సి.ఎ.డి (ప్రాజెక్టు వింగ్) డిపార్టుమెంటు తేది : 10-7-87

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలు నిర్దిష్టపరచిన అనంతపురం జిల్లా ధర్మవరము మండలం రేగటిపల్లి గ్రామములో ఉన్న భూమి ప్రజాహితకార్యాలకు అంటే పెన్నాహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కుడికాలువ త్రవ్వుటకుగాను అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923. భూసేకరణ (సవరణ చట్టం) 1923లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉంచే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగములోని నిబంధనం మేరకు ఆ విషయం గురించి అందుకు పరిందించిన వారందరికి ఎరుకకు నిమిత్తం ఇందుమూలముగా తెలియ జేయడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 4వ విభాగపు (2) ఉప విభాగముద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సంగంగద్ర ఎగువ కాలువ అనంతపురమునకు అయన నిబ్బందికి వనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నాడు.

ఆ చట్టములోని 17వ విభాగపు (4)వ ఉప విభాగము క్రింద ఈ విషయములో త్వరలోనే చర్య తీసికోవలసిన అవసరము ఉన్న రైట్స్ ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు చట్టములోని 5ఎ విభాగపు నిబంధనలు ఈ విషయాన్ని వర్తించరాదని ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం మండలము : ధర్మవరం గ్రామము : రేగటిపల్లి

స. నెం.	భూమి వివరణ	పట్టాదారు మరియు భుక్తదారుల పేర్లు	సేకరింప వలసిన భూమి స్థలము హెక్టారులలో	సాగు భూమి
1	2	3	4	5
340-2ది	పర్యాడు ఖుష్కి	పట్టాదారు 1. రామిరెడ్డి, 2. కురాకుల కొండన్న 3. అన్నగిరి కొండన్న అనుభవదారు కె. కొండన్న తండ్రి కె. కాటమయ్య 2. అన్నగిరి కొండప్ప	0-26-0	సాగు భూమి
340-4ది	డిటో	పట్టాదారు హెచ్. మద్దాయిసాబు అనుభవదారు అన్నగిరి కొండప్ప తండ్రి మల్లప్ప	0-14-0	..
340-3ది	డిటో	పట్టాదారు ప్రసిడెంటు అగ్రికల్చరల్ కాంప్లైటేషన్ సొసైటి రేగటిపల్లి	0-42-0	..
344-2	డిటో	సర్వే నెంబరు 340-3ది మీదిది	0-72-0	..
345-2	డిటో	సర్వే నెంబరు 340-3ది మీదిది	2-26-0	..
		మొత్తం	3-80-0	

(సం) యస్. హనుమంతరెడ్డి
అసిస్టెంటు సెక్రటరీ టు గవర్నమెంటు

తెలుగు సమాచారం : 10-47/ANT/Adl/C2/87

ఉక్కుకర్మాగారంలో భాషా సమస్య : మంత్రికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 18 :

విశాఖ ఉక్కు కర్మాగారం నిర్వాసుల సంఘంవారు కేంద్ర ఉక్కు, గనుల శాఖామంత్రి శ్రీ ఎమ్. ఎల్. పోతేదార్‌కి విశాఖపట్నంలో ఒక వినతిపత్రం సమర్పిస్తూ, విశాఖ ఉక్కుకర్మాగారంలో చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌కి తెలుగు రాకపోవడంవలన, మాకు ఆంగ్లం రాకపోవడంవలన మా సమస్యల్ని స్వయంగా ఆయనకి తెలియచేయలేకపోతున్నాము" చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఒరియావ్యక్తి. ఆయనకి తెలుగు తెలియదు. మాకు ఆంగ్లంలో మా సమస్యల్ని వివరించిచెప్పే శక్తిలేదు. మా సమస్యల్ని మధ్యవర్తుల ద్వారా ఆయనకిచెప్పరు, ఆయనచెప్పినది తిరిగి మధ్యవర్తులద్వారా వినవలసి జరుగుతోంది. ఇదివాస్తవ అసంతృప్తికి కారణం అవుతోంది. కనీసం చీఫ్‌పర్సనల్ ఆఫీసరయినా తెలుగువాళ్ని నియమిస్తే మామర్య అవగాహన పెరగడానికి అవకాశం వుంటుందిగా అని వాడు మంత్రిని అభ్యర్థించాడు. నిర్వాసుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. భూలోకరెడ్డి, కార్యదర్శి శ్రీ ఎమ్. సత్యనారాయణరావు కేంద్రమంత్రిని కలసి వినతిపత్రం సమర్పించారు.

వినతిపత్రంలో ఇంకాఇలా తెలియచేశారు. క్రిందటి నెల భారత ప్రధాని విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా, ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి భూములు అందచేసిన వారికి నష్టపరిహారం క్రింద మెట్టపంటకానికి రూ.17,000లు, పల్లం ఎకరానికి రూ 20,000 చెల్లించడం సమంజసమని ఆదేశాలిచ్చారు. నష్టపరిహారం విషయంలో న్యాయస్థానాలకి వెళ్లినవారికి వెళ్లనివారికి కూడా ఈ ఆదేశాలు వర్తిస్తాయని ప్రధాని చెప్పారు. కనుక నష్ట పరిహారం చెల్లించవలసివున్న నిర్వాసితులందరికి వెంటనే నష్టపరిహారం చెల్లించవలసినదిగా కోరుతున్నాం" అని అభ్యర్థించారు.

వారు ఇలా తెలియచేశారు. "నిర్వాసులందరికి ఉక్కు కర్మాగారంలో ఉద్యోగాలు ఈయబడలేదని, నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తెలియ చేశారు. అయినా 15,000 నిర్వాసిత కుటుంబాలలో నేటి వరకూ 2,246 మందికి మాత్రం ఉద్యోగాలు ఇచ్చారు. మిగతా వారికి కూడా ఉద్యోగాలు ఇప్పించవలసినదిగా కోరుతున్నాం. ఉద్యోగాలకి చేసే "ఇంటర్‌వ్యూ"లు చాలాకఠినంగా వుండడం వలన అందులో ఉత్తీర్ణులు అవలేకపోతున్నారు. కనుక ఇంటర్‌వ్యూలు సులభతరం చేయవలసినదిగా అర్థిస్తున్నాం. నిర్వాసుల పునరావాస కేంద్రాలలో మంచి నీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, ఇతర ప్రాథమిక సౌకర్యాలులేవు. కనుకపునరావాస కేంద్రాలుగావున్న పెదగంట్యాడ, దిబ్బపాలెం, వడ్లపూడి, అడవివూడి గ్రామాలలో ప్రాథమిక సౌకర్యాలు సమకూర్చవలసినదిగా కోరుతున్నాం" అని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

వి. పి. సింగ్‌పై పోతేదార్ విమర్శలు

మాజీ కేంద్ర మంత్రి శ్రీ వి.పి.సింగ్ కొత్తగా స్థాపించిన పోరం రాజకీయాంశాలతో సంబంధం లేదని ప్రకటించడం శ్రీ సింగ్ అనుయాయుల్ని మోసంచేయడమే అవుతుందని కేంద్రమంత్రి శ్రీ పోతేదార్ విమర్శించారు. ఇక్కడగా ఆదివారాలలో కాంగ్రెస్ పార్టీ వారు ఏర్పాటు చేసిన ఒక సభలో కేంద్ర మంత్రి శ్రీ పోతేదార్ ప్రసంగిస్తూ, పార్టీ మార్పుం చట్టంకి భయపడిరాజీనా కొత్తగాస్థాపించిన పోరం రాజకీయ పక్షంగా శ్రీ సింగ్ ప్రకటించలేకపోతున్నారని శ్రీ పోతేదార్ తెలియచేశారు. శ్రీ సింగ్ తన గమ్యం ఏదో తెలుసుకోకుండా ముందుకి పోతున్నారని, ఆయన బంగాళా ఖాతంలోకి చేరుతారో, హిందూ మహాసముద్రంలోకి చేరుతారో తెలియడంలేదని శ్రీపోతేదార్ వ్యంగ్యంగా విమర్శించారు. తన పునర్వ్యాసంలో శ్రీ సింగ్‌పేరు ఉదహరించకుండా శ్రీ పోతేదార్‌పరోక్షంగా ఆయన్ని విమర్శించారు. రాజకీయపక్షం కాకపోతే దానికి ఒకవాతావరణం, ప్రణాళిక ఎందుకు ప్రకటించారని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ గురించి ప్రస్తావిస్తూ, శ్రీ పోతేదార్ ఇలాఅన్నారు. కాంగ్రెస్ పార్టీకికాని, భారత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకికాని ప్రస్తుతానికి ప్రత్యామ్నాయంలేదని, పార్టీలో అంతర్గత కలహాలవలన కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ బలహీనపడిందని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలు పార్టీలో అంతర్గత కలహాలమాని పార్టీపటిష్టతకు, ప్రజాసేవకు ఉద్యమించాలని కార్యకర్తల్ని కోరారు. జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ ద్రోణంరాజు, సత్యనారాయణ శ్రీ వై. మరియదాసు- శ్రీ ఎస్.గోపాల్, శ్రీ పులిబూలోకరెడ్డి, శ్రీ మంత్రి రాజశేఖర్, శ్రీ కొమ్మూరి అప్పస్వామి శ్రీ గుడివాడ గురునాథరావు, మరికొంతమంది కాంగ్రెస్ నాయకులుకూడా సభలో ప్రసంగించారు.

నీటి వడపోతకు సులభ పద్ధతులు

పూసే, అక్టోబరు 18 : నీటి పారిశుద్ధ్యంలో సంబంధపడులు తన పెట్టారు. ఈ పద్ధతులు వివరిస్తూ డాక్టర్ జె.ఎస్. కార్డియర్ ఒక గ్రంథం వ్రాశారు. నీటి వడపోతకు సంబంధించి తక్కువ వ్యయంతోగల పద్ధతులను ఆయన కనుగొన్నాడు. బనుగుదేశాలలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ పద్ధతుల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆ గ్రంథంలో పేర్కొన్నారు.

నాసిక్‌లోని మహారాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థలో ఆయన జరిపిన పరిశోధనలు ఫలించాయి. వడపోత పద్ధతులు సులభతరం చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో నీటి సరఫరాకు ఎక్కువ ఖర్చుకాదు.

డాక్టర్ కార్డియర్ మూడు రకాల తికైన్లు రూపొందించాడు. నీటిని శుభ్రపరచి సరఫరా చేయడానికి ఈ తికైన్ల ఆధారంగా నిర్మాణం జరిగితే ఖర్చు చాలా తక్కువ అవుతుంది.

శునక కేశ చస్త్రాలు

చికాగో, అక్టోబరు 18 : శునక కేశాలతో కాలుష్యం వెంట ఉపయోగపడే తయారు చేయడం అమెరికాలో కనుగొనబడింది.

శునక కేశాలను శుభ్రపరచి, దారంతీసి, అల్లికద్వారా ఉడుపులు తయారు చేస్తున్నాడు.

శ్రీమతి బురియన్ కిర్క్ అనే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని తన కుటుంబసభ్యులకు, ఇరుగుపొరుగు వారికి ఈ ఉడుపులు తయారుచేసి ఇస్తున్నది. ఇతరులకు ఇచ్చే ఉడుపులకు డబ్బు తీసుకుంటున్నది.

ఇరుగు పొరుగువారు తమ పెంపుడు కుక్కల కేశాలు తీసుకువచ్చి తనవో ఉడుపులు తయారు చేయించుకుంటున్నారని కిర్క్ చెప్పింది.

కిర్క్ 1981నుంచి ఇలా ఉడుపులు తయారు చేస్తూవేవుంది. దీని ద్వారా తనకు కాంక్షపమేగాక డబ్బు కూడా గిట్టుబాటవుతోందని ఆమె చెప్పింది.

అన్నపూర్ణ అధిరోహణకు బృందం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 18 : విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళంలోని కొందరు అధికార్లు కుమార్లు, కుమార్తెలతో కూడిన ఒకబృందం హిమాలయా పర్వత శ్రేణిలోవున్న అన్నపూర్ణ పర్వతం అధిరోహించడానికి బయలుదేరారు. ఈ బృందంలో 11మంది బాలురు, ఇద్దరు బాలికలు వుంటారు. ఈ బృందానికి తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ ఎస్.పి. చోప్రా వీడ్కోలు చెప్పారు.

అన్నపూర్ణ పర్వతం నేపాల్-టిబెట్ సరిహద్దుకి దగ్గరగా వుంది. దీని ఎత్తు 23,000అడుగులు. ఈ పర్వతారోహక బృందం నేపాల్‌లోని పోఖరా అనే 3,000 అడుగుల పర్వత ప్రాంతం దగ్గర అధిరోహణ ప్రారంభిస్తారు. ఈ బాట మొత్తం 120కి.మీ.వుంది. మార్గమధ్యాన 6 రోజులు, 2నదులు వున్నాయి ఈ దూరం చేరడానికి 8 రోజులు పడుతుందని అంచనా వేయబడింది.

బృందంలోని సభ్యుల వయసు 12 నుంచి 18 సంవత్సరాల వరకూ వుంది. పర్వతారోహక బృందంలో చేరడానికి వచ్చిన అనేక దరఖాస్తులు నుంచి వైద్య పరీక్ష, మైర్యసాహసాల పరీక్ష జరిపి ప్రస్తుత సభ్యుల్ని ఎన్నికచేశారు. తదనంతర కష్టతరమయిన అనేకరకాల శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ బృందం కో-ఆర్డినేటర్‌గా కమాండర్ డి.ఎన్.సాహా అనే నౌకాదళ అధికారి లెఫ్టినెంట్ కె. వేణు వుంటారు.

రక్షణలోని "నేవల్ ఎడ్వెంచర్ క్లబ్"వారి ఆధ్వర్యాన ఈ బృందం పంపబడుతోంది. ఈ బృందం కంకల్తా మీదుగా భాటమందు (నేపాల్) చేరి అక్కడ నుంచి పోఖరా చేరుతారు.

మతాలు వేరయినా మోక్షం ఒక్కటే

పొలకొల్లు, అక్టోబరు 18 దేహంలోని వ్యాధిని తొలగించుకోవటం ఎంత అవసరమో, మనస్సులో ఉన్న మాలిన్యమును తొలగించు కొనుట కూడా అంతే అవసరం., మోక్షమార్గంలో ప్రయాణంచేయుటకు అవగుణములు అడ్డుగా ఉన్నాయి, దైవమును స్మరించుటవలన, ప్రార్థించుటవలన, ధ్యానించుటవలన అవి పడిపోతాయి, మనస్సును సంస్కరించుకొనుటయే నిజమైన విప్లవం అని సుప్రసిద్ధ ఆధ్యాత్మిక తత్త్వవేత్త శ్రీ నాన్నగారు (వి.వి.యల్.ఎస్. రాజు) జ్ఞానయోగమును గూర్చి ప్రసంగిస్తూ తెలియజేశారు.

పొలకొల్లు సమీప గుమ్మలూరు ప్రాథమికపాఠశాలలో ఈ నెల 11న జరిగిన శ్రీరమణ సత్సంగ ఆ సమావేశంలో శ్రీ నాన్నగారు తెలిపారు.

మానవుడుదనవంతుడైనా, పేదవాడైనా అజ్ఞానమును నిస్సందేహంగా ప్రయత్నం చెయ్యాలి, అజ్ఞానమునుతొలగించలేనివిద్య, విద్యయేకాదుకాదుఅనిఆయనతెలిపారు. ఆత్మవిద్యను బోధించుటలో అతిసమర్థుడు శ్రీ రమణస్వామి అని అన్నారు. గురుపురమణుడుగురుడుపుంపు గురువన్నారు.

హృదయమును జ్ఞానమయం చేసుకోవాలి., అదే మోక్షం అని తెలియజేశారు/ డాబులవేర్లైనా, పశాబులవేర్లైనా మోక్షము ఒకటే అని శ్రీ నాన్నగారు ఉద్ఘాటించారు. అల్పభావాలను, స్వల్పభావాలను విడిచిపెడితే ఉన్నది మోక్షమే నని వక్కాణించారు/ మోక్షం అంటే దుఃఖంలేని స్థితిని అందుకోవటమేనని చెప్పారు. ఆత్మను అనుభవించిన వాడు ఆనందమయుడవుతాడు., అతనికి నిజం తెలుస్తుందని. అతని నాగుకను నిజం విలుస్తుందని వివరించారు.

మతం వ్యాపారం కాదు అని ఆయన నొక్కివక్కాణించారు. నిజమును దర్శించుటకు సహకరించునదే మతం. పత్రగ్రంథములు చెప్పిన మాటలోతులకు దిగిచూస్తే తత్త్వం తెలుస్తుంది అని వివరించారు.

తాత్త్విక దృష్టికలవాడు సహజ ఆరోగ్యం కోసం పనిచేస్తాడని, అదే నిజమైనపూజ అని శ్రీ నాన్నగారు వివరించారు. పూజ, జపం, ధ్యానం వీటి ప్రయోజనం అహంభావమును తొలగించుకొనుటకు మాత్రమేనని బోధించారు. అహంభావము మిక్కిలి బరువైనది., దానిని భరించుట కష్టం. అభారమును తొలగించువాడే అచార్యుడు అని ఆయన వక్కాణించారు.

జ్ఞానమును సంపాదించు లక్ష్యంలో పనిచేయాలి, అలా పని చేయలేకపోతే చేసినపని నేలపాలవుతుందన్నారు. జ్ఞానం కోసం మంచేసుందెలో జ్ఞానోదయమవుతుందని ఆయన బోధించారు. జ్ఞానలే జాతి భూషణములు అని చెప్పారు. జ్ఞానం లేని జీవితం ప్రయోజనం లేని రథన లాంటిదని తెలియజేశారు.

మానవ మానసమును అశాంతినుండి విడిపించి చెలుగును చూపించేది మాత్రమే జ్ఞానము అని ఉద్ఘాటించారు. డబ్బు లేకపోతే లోగములేదని, జ్ఞానములేకపోతే మోక్షములేదని, జ్ఞానమే జీవితసర్వస్వము అని శ్రీ నాన్నగారు ప్రవచించారు.

బొబ్బిలి కవి "శ్రీశ్రీ" శ్రీ రమణాచార్యుని గురించి పద్యములు వ్రాసి వినిపించారు. శ్రీ అల్లూరి రామకృష్ణంరాజు తెలిపబడులు చెప్పగా శ్రీమతి సరిపల్లి సూర్యాకాంతం రుచిపబడులు చెప్పారు. ఈ సభకు వేంకాంతి లక్ష్మణ పాల్గొని సభను జయప్రదం చేశారు. (శ)

చచ్చిన వాళ్ళకూ గృహ సమస్య

న్యూఢిల్లీ, అక్టోబరు 18 : ప్రతి మనుష్యుడూ ఇల్లులేకపోయినా ప్రాణం పోయాక సమాధిలోనయినా విశ్రమించడానికి చోటరాక బయటి రోజులు పడ్డారు.

పాకిస్తాన్ పట్టణాలలో మృతులకు ఇది పెద్ద సమస్య అయింది. గోరీలకు ప్రభుత్వం కొత్త స్థలాలను తేలయించకపోతే మృతుల గృహ సమస్య తీరేట్టు లేదు.

దీనికంతటికీ ముఖ్యకారణమేమి టంటే ధనవంతులు తమ బంధువులు చనిపోయాక వక్కాణి గోరీలు నిర్మించాలని కోరుకోవడం.

లాహోరులోనిగోరీదొడ్లపైజనాభా వత్రిక సర్వే జరిపింది. ఈ గోరీదొడ్లు ఇక పెరిగితే లాగా కూడా లేకుండా పక్కా గోరీ కట్టడాలతో నిండిపోయాయి.

పైగా గోరీలు నిర్మించడం పెద్ద ఖర్చుతో కూడిన పనయింది. అంత్యక్రియలకయ్యే ఖర్చు వేలరూపాయలవుతోంది. అన్ని ఖర్చులూ భరించ వేసుకుంటే చావు కంటా పెళ్ళి ఖర్చంత అవుతోంది.

బాలకొటే హత్యానేరాన్ని దారి మళ్లిస్తున్నారు?

కూచిపూడి, అక్టోబరు 18 : నడ్పు దాలకోటి ఇందరుకు గడ్డిబండి తోలుకొని వెడుతుండగా క్రిందటి నెల 23న నిన్న కుడుతుండగా వడ్డ దారికాచి హత్య చేయబడ్డారు. కాని ఇంతవరకూఎవరినీ అరెస్టు చేయకపోవడంపట్ల గ్రామస్థులు పలువురు విమర్శిస్తున్నారు.

పోలీసువర్గాలు దేశంవారితోకుమ్మక్కు అయి కేసును తప్పుదారికి మళ్ళిస్తున్నారని కాంగ్రెస్‌వాడు ఆరోపిస్తున్నాడు. అసలు ముద్దాయిలుకాని రేణుకయ్య అతని సోదరులను ఈ కేసులో బనాయించేందుకు ప్రయత్నించటంఅతిపేదమైనపనియనని కాంగ్రెస్ వాడు అంటున్నాడు.

15 వందల రూపాయల ఆస్తికోసం దాలకోటిని అతని బంధు వర్గంవారే హత్య చేసినట్లుగా వినవస్తున్నాయి. రేణుకయ్య, అతనిసోదరులనుమల్యారావులు హత్య చేసిన వారిలోలేరని పోలీసులు అంగీకరించారని కాంగ్రెస్‌వాడుఅన్నాడు.

ఈ హత్య గురించి పోలీసువారిని అడగగా ముద్దాయిలలో ఒకరు పరారీలోనున్నారని అతనుదొరికిన తరువాత అందరినీ అరెస్టుచేసి పూర్తి వివరాలు తెల్పుగలరని చెప్పారు.

అష్టాధ్యాయి సరళతమ బోధన

హైదరాబాద్, అక్టోబరు 18 :

అష్టాధ్యాయి సరళతమ విధి అనే కొత్త పద్ధతిలో బంజరగర్రాల్లో కాశీ నుండి వచ్చిన పండిత ధర్మానందశాస్త్రి సంస్కృత బోధన తరగతులు నిర్వహిస్తాడు. ఈ తరగతులు ఈనెల 25 నుండి ప్రారంభమయి 8 నెలలు నడుస్తాయి.

సీతాఫల్‌మండి పేద విద్యాలయంలో ఉదయం 7నుండి 8-30 వరకు, దిల్‌సుఖనగర్ పాండీయ అధ్యాపక శిక్షణ కళాశాలలో మధ్యాహ్నం 3 నుండి నాలుగున్నర వరకు, సోమాజిగూడ శాంతిమందిర భవనంలో సాయంకాలం 6 నుండి 7.30 వరకు తరగతులు నడుస్తాయి. ఆసక్తి కలవాడు అయా కేంద్రాలలో సభ్యత్వాన్ని నమోదుచేసుకోవచ్చు. ఈ ధర్మకార్యం మహేంద్రకర్ ధార్మికసంస్థ ఆధ్వర్యంలో జరుగుతోంది.

పత్రికా సమావేశ పురపాలక సంఘము
పార్టు టెండరు ప్రకటన

అర్.ఓ.సి. నెం. 2076/87-A1
తేది : 15-10-1987

పత్రికా సమావేశ పురపాలక సంఘం మ ప్రణాళికా సంవత్సరం 1987-88 పారిశుద్ధ్యమునకు సంబంధించిన పనులు, కున్నము, కొత్త రి మా వ, వైపాయి పనులు సరఫరా చేయుటకు పిల్చు టెండర్లు కమిషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని తి. 24-10-1987 శనివారము సాయంత్రము 4.00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రము 4.30గంటలకు పోలైన టెండర్లన్నీ సమక్షమున టెండర్లు తెరవబడును. టెండర్ షెడ్యూల్లు పురపాలక సంఘ కార్యాలయమునకు పని దినములలో పనివేళలలో తేది : 21-10-1987 బుధవారము సాయంత్రము 4.00 గంటల లోపు ఇచ్చి టెండర్లు పొందవచ్చును లేదా టెండర్ ఫారమును కొనుగోలు చేసి పోస్టు ద్వారా పంపవచ్చును. టెండర్లు తేది : 23-10-1987 శుక్రవారం సాయంత్రము 4.00 గంటల లోపు మున్సిపల్ ఆఫీసులో చెల్లించవలెను. మిగతా వివరములు ఆఫీసు పనివేళలలోపు తెలుసుకోవచ్చును.

సయ్యద్ మస్తాన్‌వలి బి. ఏ
కమిషనరు,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
చిట్ టెండర్ నోటీసు

నెం. 23/87-88 తేది : 6-10-87

ఈ క్రింద నమోదుచేసిన పనులకు పర్యవేక్షక ఇంజనీరు, రహదారులు మరియు గనులు మరియు భవనముల శాఖ వారిచే తేది 20-11-87 3.00 గంటల వరకు సీలుచేసిన టెండర్లు తీసుకొనబడును. మరియు అదే రోజున గం. 3.30 నిలకు టెండర్లు తెరువబడును.

పనుల నెం.	పని పేరు	దరావత్తు టెండరుతో	కాంట్రాక్టు అగ్రిమెంటు సమయమున	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో	టెండరు షెడ్యూలు ఖరీదు ఎవరికి కట్టవలసినది	పని పూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్లు
1	2	3	4	5	6	7	8
		రూ	రూ	రూ			
1	నర్సీపట్నం-చింతపల్లి సీలేరు రోడ్డులో కి.మీ 96/0 నుండి 117/0వరకూ గం రోడ్డుపై ప్రత్యేక మరమ్మత్తులు చేయుటకు.	12750	3500	200	ఇ.ఇ. ర.భ. పాడేరు	12నెలలు	క్రొత్త నిబంధనల ప్రకారము క్లాసు III కంట్రాక్టర్లు నుండి, పాతనిబంధనల ప్రకారము క్లాసు I కంట్రాక్టర్లు ఈ పనికి టెండరుపెట్టుటకు అర్హులు
2	నిలిగాం జిగతి రోడ్డు కి.మీ. 0/0 నుండి 8/7 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట (5వ విలువు)	7395	4930	170	ఇ.ఇ. ర.భ. శ్రీకాకుళం	6నెలలు	క్రొత్త నిబంధనల ప్రకారము క్లాసు IV సివిల్ కంట్రాక్టర్లు లేక పాత నిబంధనల ప్రకారము క్లాసు I సివిల్ కంట్రాక్టర్లు.

టెండరు పత్రముల కొరకు దరఖాస్తులు తీసుకొను చివరి తేది. 11-10-87
టెండరు పత్రములు ఇవ్వబడు తేది : 16-11-87

టెండరు పత్రముల ఖరీదు జమ చేయవలసిన విధానము. పై నుదహరించిన కార్యనిర్వాహక ఇంజనీరు (ర. భ.) వారి ఖాతాకు క్రాసుచేయబడిన డిమాండు డ్రాఫ్టు ద్వారా

మిగిలిన షరతులు చిట్ టెండరు నోటీసు ప్రకారం పర్యవేక్షక ఇంజనీరు (ర. భ.) విశాఖపట్నం వారి వద్ద నుండి పొందవచ్చును.

పర్యవేక్షక ఇంజనీరు (ర.భ.) విశాఖపట్నం వారు ఏ టెండరు నైనను లేక అన్ని టెండర్లను ఏ కారణము నుదహరించకనే తిరస్కరించు అధికారమును కలిగియున్నారు.

[సం] వి. సీతారామరాజు
పర్యవేక్షక ఇంజనీరు,
రహదార్లు మరియు భవనముల శాఖ, విశాఖపట్నము

తెలుగు సమాచారం Ro. No. 3442/Adl/C2/87



యలమంచిలిలో భూలోకమాంబ ఉత్సవాలు

యలమంచిలి, అక్టోబరు 18 : విశాఖ జిల్లా యలమంచిలి గ్రామంలో ప్రతిసంవత్సరం దీపావళినుండి నాగులచవితివరకు జరిగే ఉత్సవాన్ని పంచరాత్రమహోత్సవంగా శ్రీ భూలోకమాంబ పేరున జరిపిస్తారు.

యలమంచిలిలో తులసీనగర్ జంక్షన్ వద్ద ఏటా దీపావళి మొదలు నాగుంచవితి వరకు ఈ ఉత్సవాన్ని జరిపిస్తూ ప్రతిరాత్రి వినోదకార్యక్రమాలు నిర్వహించి ప్రేక్షకులకు రసానుభూతి కల్గిస్తారు.

1973 సంవత్సరం నుండి నాగుంచవితి రోజు మాత్రమే ఈ ఉత్సవాన్ని చేసేవారు. తరువాతి ఈ పండుగను ఐదు రోజుల పండుగగా మార్చారు. భక్తులు విరాళాలు, హుండీరోపచేసి ఆదాయం ఈ తర్జి కార్యక్రమాని వినియోగిస్తారు. అమ్మవారికి అలంకరణములుగాని, ఇతర రాదడులుగాని లేవు. సుమారు 100సంవత్సరాలవయస్సుగల రావిచెట్టువద్ద ఈ అమ్మవారి విగ్రహం ఉంది.

శ్రీ పుష్పపురలో ఈ అమ్మవారి ప్రాంత నివాసులు "భూలోక" భూలోకమాంబ అనే పేర్లు ఎక్కువగా ఉంటాయి. ఇష్టదైవంగా, బోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, ఈతర్జిని కొడుతూ భక్తులు కలిస్తున్నారు.

26 సంవత్సరాల క్రితం ఆళ్ళవీరన్న పొలంలో దాని తవ్వకంలో ఓ విగ్రహం బయల్పడింది. భూమిలో దొరికిన విగ్రహానికి భూలోకమాంబ అను నామకరణం చేశారు. కీ.శే. కాళ్ళ సోమనాయుడుగారి అధ్యక్షతలో అదాలి సన్యాసినాయుడు, రమణ, మల్ల పరమేశు, వినవెంకయ్య సహకారముతో ఈవిగ్రహం ప్రతిష్ఠింపబడింది.

ప్రస్తుతం యువజన సంఘ అధ్యక్షులు అనేక రూపాంతరాలు చిద్దుకొని వచ్చినవద్దతుల్లో కార్యక్రమాలు క్రమం తప్పక జరిపిస్తున్నారు. దీపావళిరోజు ప్రమిత్తల్లో నూనెను పోసి, వత్తులు వెలిగించి, ఆ దీపాంకరణ అమ్మవారికి చేస్తారు. రోజుకొకరంగా అమ్మవారికి నాణెములతో, పట్టువస్త్రములతో, మామిడి పైవేద్యాలతో అలంకరిస్తూ మహా పైతుంచింలా ఈ ఐదు రోజులు ఈ స్థలాన్ని ప్రభావితం చేస్తారు. వేలాది భక్తులు చూసి తరించే ఈ ఉత్సవాలు అక్టోబరు 22 నుంచి 26 వరకు జరుగుతాయి. (శ)

రవాణా శాఖ - పాండిచేరి

No. TD/T15/156/85

ఆటోరిక్షా ఛార్జీలు-ప్రకటన

యానాం ప్రాంతంలో ఆటోరిక్షాల ప్రయాణమునకు అద్దెవిషయంలో పాండిచేరి ప్రభుత్వము తేది 13-2-87న జి. ఓ. ఎం. ఎస్. నెం. 7/87/-Wel/(Tr)లో ఈ క్రింది ఛార్జీలు నిర్ణయించింది.

పగలు ప్రయాణానికి :

(1) ప్రతి కిలోమీటరు ... రు. 1-00
(2) కనీసఛార్జి ... రు. 2-00
(3) వెయిటింగ్‌ఛార్జి ... ప్రతి నిముషానికి ఐదుపైసల చొప్పున.

రాత్రి ప్రయాణానికి :

రాత్రి 11-00 నుండి తెల్లవారి 5-00 గం.వరకు మీటరులో నమోదైన రేటుకు ఒకటిన్నర రెట్లు ఛార్జి రాత్రి 11-00నుండి వుదయం 5-00 గంటలలోగా ఆటో ఆద్రైకింద చెల్లించవచ్చును.

ఆటోరిక్షా త్రయివడ్లు నిర్ణయించు రేట్లకంటే హెచ్చు మొత్తం యిమ్మని వేధించినపుడు ప్రజలు బండి రిజిస్ట్రేషను నెంబరు, త్రయివడు పేరు, స్థలం, సమయం స్పష్టమైన వివరాలతో ఈ క్రింది అధికారులకు మెయిలు పంపుకోవచ్చును.

1. ది అడ్మినిస్ట్రేటర్, యానాం.
2. ది ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, యానాం.

వర్కింగ్ హోల్డర్లు, ఆటోరిక్షా త్రయివడ్లు పైన పాండిచేరి ప్రభుత్వం నిర్ణయించిన రేట్లను ఖచ్చితంగా అమలుపరచవలసినదిగా కోరబడుతున్నారు.

ఎస్. జోసెఫ్ బాస్టిలె, BE(Elcec)
ట్రాన్స్‌పోర్టు కమిషనరు,

No. Info/7746/SE[T]/Advt/87/dt.13.

యూరప్‌లో పుంజుకుంటున్న రాజీవ్ ప్రతిష్ట

జెనీవా, అక్టోబరు 18 :

ఈ ఏడాది మొదటి ఏడు నెలల కాలంలో భారతదేశ రాజకీయాలను సంక్షోభంలోపడవేసినట్టున్న పరిణామాల తర్వాత ప్రధాని రాజీవ్‌గాంధి ఇప్పుడిప్పుడే అనేకయూరప్ దేశాల విశ్వాసం చూరగొనడం ప్రారంభమైనట్లు భావిస్తున్నారు యూరప్ దేశాలకు చెందిన అధికార వర్గాలు ఇష్టాగోష్ఠిగా జరిపిన అభిప్రాయ వ్యక్తీకరణలో వెల్లడైన వివరాలనుబట్టి వివిధ దేశాలలో రాజీవ్ ప్రతిష్ట మళ్ళీ పుంజుకొంటున్నట్లు తెలుస్తోంది. అయితే రాజకీయప్రత్యర్థులఆరోపణల పర్వంలో ఎదురైన సవాళ్లను రాజీవ్‌గాంధి అలవోకగా చేయకుండా మరింతచురుకుగా సమర్థవంతంగా ఎదుర్కొని ఉండవలసిందని వివిధ దేశాల్లో అభిప్రాయపడుతున్నట్లు భావిస్తున్నారు కొన్ని పత్రికా కార్యాలయాలపై, ఇంటలిజెన్స్ దాడులు పత్రికా స్వేచ్ఛను అణచివేసే చర్యం వంటి వాటితో రాజీవ్ ప్రభుత్వం ఆత్మరక్షణార్థం చేసిన ఎత్తుగడం విషయంలో విస్మయంలో నుంచి ఇంకా కొన్ని దేశాలు తేరుకోలేదంటున్నప్పటికీ, రాజీవ్‌గాంధి కష్టాల తీరందాటి గట్టెక్కారన్న అభిప్రాయం చాలా దేశాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

అవినీతి ఆరోపణల నుంచి తనను, తన ప్రభుత్వాన్ని సమర్థించుకుంటూ తన నిజాయితీ నిరూపించుకోవడానికి ప్రత్యర్థులపై దాడుల మార్గం కాదు సమర్థత చూపుతూ అడుగు తీయను రాజీవ్ అనుసరించాలని యూరప్ దేశాల్లో ఒక అభిప్రాయం ఉన్నట్లు తెలుస్తోంది.

సంస్కరణం పరిష్కరించుకోవలసిన సమస్యలు నాగ్పుకుండా, సకాలంలో సరియైన నిర్ణయాలు తీసుకోవడం ప్రస్తుతం రాజీవ్ ఎదుటగల ప్రధానమైన సవాలు అని ఆదేశాలు భావిస్తున్నాయి. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇతరులు ఇచ్చే సలహాలపై ఆధారపడకుండా, అంతరాత్మ ప్రబోధం తనకు ఏది సముచిత మనిపిస్తే ఆ నిర్ణయం తీసుకోవడం రాజీవ్ నేర్చుకోవాలని మాజీ ప్రధాని ఒకరు వ్యాఖ్యానించినట్టు తెలిసింది.

అవినీతి ఆరోపణలవంటి వాటివల్ల ప్రస్తుతం రాజీవ్ పదవికివచ్చిన ముప్పేదీ లేదని, మహా అయితేఆయన చిత్తశుద్ధి, నిజాయితీలకు అవికొంత మచ్చ తేవచ్చనీ అభిప్రాయపడుతున్నారు. అయితే, శ్రీలంక ఒప్పందం అమలు జరపడం పంజాబ్ సమస్య పరిష్కరించడం, అనే రెండు ప్రధాన సమస్యలకు చూపే పరిష్కారం నాయకునిగా ప్రపంచ దేశాల్లో ఆయన స్థానం నిర్ణయిస్తుందని యూరప్ దేశాలు భావిస్తున్నాయి. శ్రీలంకలో ఇండియా సైనిక జోక్యానికి పశ్చిమ దేశాలు వేటినుంచీ అభ్యంతరం ఎదురు రాలేదు. తమ దృష్టిలోగానీ, పొరుగువారుగానీ హింస ద్వారా పేర్పాటువాదులు జనస్తారను కోవడం కల్లు అని ఖలిస్తాన్ వాదుల విధ్వంసకాండలకు చేరవేసిన పంజాబ్ సమస్యలే ప్రధానమైనవి. వచ్చేఎన్నికల లోపున రాజీవ్‌గాంధిని అధికారం నుంచి తప్పించగల సామర్థ్యం ఉన్న ప్రత్యర్థిగా విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌ను యూరప్ దేశాలు పరిగణించడం లేదు. శ్రీలంక విషయంలోనూనీ. పంజాబ్ టెర్రరిస్టులు సమ్యంచించడానికి అవకాశం ఇచ్చిన విధంగా రాజీవ్ లోపమైన తప్పు జరుగుతుంటే చెప్పగలిగేవారనీ, లేకుంటే వి.పి. సింగ్ ప్రాముఖ్యాన్ని ఆ యన నమ్మకంగా అధిగమిస్తారనిఆదేశాలు అంటున్నాయి. అయితే రెండోసారి కూడా రాజీవ్‌గాంధి అయిదేళ్ల పాలన పూర్తి చేసిన తర్వాత, ప్రధాని కాగల లక్షణాలు వి.పి.సింగ్‌కున్నాయని వివిధ దేశాలు అనుకొంటున్నాయి. చురుకైన రాజకీయవేత్తగా వి. పి. సింగ్ పరిశీలకుల దృష్టిని ఆకట్టుకున్నారు.

రాజీవ్‌గాంధి కున్న ప్రధానమైన బలహీనత మీద దాడావు అన్నిదేశాలూ ఏకాభిప్రాయానికి వచ్చాయి. మిత్రులెవరో శత్రువులెవరో తెలుసుకోలేక పోవడం వివిధ దేశాలు ఈ సందర్భంగా సూచిస్తున్నాయి. మాజీ రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌తో అనవసరవాదం, తొందరపడి శ్రీవి.సి. సింగ్‌నుఆర్థికశాఖ నుంచి రక్షణ శాఖకు మార్చడం, అతర్వాత ఆయన్నుతొలగించడం వంటి ఉదహరణలు వివిధదేశాలు ప్రస్తావిస్తున్నాయి. భారతదేశం వంటి సువిశాల దేశానికి అధినేత అయిన ఒక వ్యక్తి ప్రతి చిన్న విషయానికి విగ్రహం కోల్పోకూడదనీ, వయసుమీద ప్రదర్శించాలనీ మాజీ ప్రధాని వ్యాఖ్యానించారు.

చిన్నచౌక్ పంచాయతీకి రక్షిత మంచినీరు లభ్యం

కడప, అక్టోబరు 18 :

ఒక దశాబ్దంనుంచి రక్షిత మంచినీటి సరఫరా పథకంకోసం నిరీక్షిస్తూ తపస్సు చేస్తున్న చిన్నచౌక్ పంచాయతీ ప్రజల తపస్సు ఫలించింది. సోమవారంనాడు ఆర్థిక కార్యక్రమాల మంత్రి శ్రీ సి. రామచంద్రయ్య ఈ పథకానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకం రు. 26 లక్షల 51 వేల ఖర్చుతో ఎట్టకేలకు పూర్తయింది. ఈ పథకానికి మంచినీటిని సంగంవల్లి రిజర్వాయరునుంచి రోజుకు 150 వేల గ్యాలన్ల వంతున ఈ పంచాయతీలోని 30వేల మందికైగా ప్రజలకు సరఫరా చేస్తాడు. మంత్రి ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నప్పుడు ప్రజలు ఆనందంతో మునిగిపోయారు.

గ్రామాలలోని ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి ఎంతో ఆదుర్దాపడుతున్నారని శ్రీ రామచంద్రయ్య అన్నాడు గ్రామీణ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి చేర్పడంవల్ల మంత్రి విచారం వెలిబుచ్చారు. బడా భూస్వాములు కూడా ఇలాంటి పని చేస్తున్నారని ఆయన అన్నాడు.

దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేయకుండా పోవడమేగాక, రాష్ట్ర ఆదాయం కూడా దెబ్బ తింటున్నదన్నాడు. అనావృష్టిని ప్రస్తావించి, చెట్లను నరికేయడంవల్ల వర్షాలు రావడంలేదనీ, బోరింగులలోను, బావులలోను నీరు లేకుండా పోతున్నదనీ మంత్రి అన్నారు. అందువల్ల ప్రజలు చెట్లు నాటే కార్యక్రమాన్ని ధారి ఎత్తున చేపట్టాలన్నాడు.

రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి సమస్య పరిష్కారం విషయంలోను, ప్రజలకు తిండి బట్ట కల్పించే విషయంలోను ఎంతో ఆసక్తిగా ఉందని పరిషత్ అధ్యక్షుడు శ్రీ బలరామరెడ్డి అన్నాడు చిన్న చౌక్ సర్పంచ్ శ్రీ సుబ్బరామయ్య కృతజ్ఞతలు తెలిపాడు.

ఆదిలాబాదు జిల్లాలో పరపతి సౌకర్యాలు

ఆదిలాబాదు, అక్టోబరు 18 :

ఈ సంవత్సరం ఆదిలాబాదుజిల్లాలో నెలకొనిన కరవు పరిస్థితులను నివారించేందుకు వచ్చే మూడు నెలల్లో ప్రాధాన్యతాంగంగాంట ఆ జిల్లాలోని బాధితులకు రూ. 205 లక్షల మొత్తానికి ప్రత్యేక పరపతి విధానాన్ని పొడిగించారు. 1987 సంవత్సరానికి జిల్లా వార్షిక పరపతి ప్రణాళికలో ఉద్దేశించిన రూ. 24 కోట్ల పరపతి సౌకర్యానికి ఇది అదనం. ఆదిలాబాద్‌లో అక్టోబరు 12వ తేదీన జరిగిన జిల్లా సంప్రదింపుల సమావేశంలో జిల్లాలోని మొత్తం 150 బ్రాంచుల శాఖల ప్రతినిధులు పాల్గొని బాధితులకు కరవు రుణాల మంజూరి కొరకు వారికి కేటాయించిన లక్ష్యాలను అమోదించారు.

హైదరాబాదు స్టేట్ బ్యాంకు యొక్క రిక్ బ్యాంకు మేనేజరు శ్రీ ఎస్. శ్రీనివాసా చార్యులు స్వాగతం పలుకుతూ, చిన్న, సన్నకారు రైతులు, వృత్తిపనివారు, స్వయం ఉపాధిపథకాలు, చిన్న తరహా, కుటీర పరిశ్రమలవారికి సంస్థ ఎదుర్కొనే కరవు పరిస్థితులను గురించి ప్రసంగించారు. కడపు సంతర్పణ చేసిన వారికి గరిష్టస్థాయిలో పరపతి సౌకర్యాన్ని అందించి సహాయ పడవలసిందిగా వరంగల్లులోని స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ ప్రాంతీయ మేనేజరు శ్రీ వి.వి. సుబ్రమణ్యం బ్యాంకర్లను కోరారు. రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శక సూత్రాలను గురించి హైదరాబాద్‌లోని రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ చీఫ్ ఆఫీసరు శ్రీ ఆర్.వి. రావు ప్రసంగిస్తూ, రుణాల కొరకు బాంకులను సంప్రదించలేని మహిళలకు ఆర్థిక సహాయం చేయడంలో ప్రత్యేక చూపెట్టాలని, రొక్కిస్తే చెప్పారు, జిల్లా ఆఫీసర్లందరూ, ఆర్థిక సంస్థల ఆఫీసరూ ఈ సమావేశానికి హాజరైనారు.



వికలాంగుల జాతీయ ఉపాధి కల్పనా వారోత్సవాలు

అనంతపురం, అక్టోబరు 18 :

స్థానిక సిండికేట్ బ్యాంక్ శాఖ ఐదుమంది వికలాంగులకు స్వయం ఉపాధి కల్పనకై రుణాలు మంజూరు చేసింది. ఈ నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగిన జాతీయ వికలాంగుల ఉపాధి కల్పన వారోత్సవాల సందర్భంగా ఈ రుణాలు మంజూరు చేశారు.

ఈ వారోత్సవాల సందర్భంగా 8వ తేదీన, అత్యుదయ సమావేశ హాలులో విద్యార్థులకు వికలాంగుల సముద్ధరణ సమాజ బాధ్యత అను అంశం మీద వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో ఎస్. తిపపాల రెడ్డి అదిరామచేంద్రస్వామి పాల్ నాయక్ అను విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందారు.

మరుసటి రోజున అనగా 9వ తేదీన వికలాంగ విద్యార్థులకు ఇంగ్లీషు తెలుగు భాషలలో టైపురైటింగ్ శిక్షణతరగతుల ప్రారంభోత్సవం వీరికి మంజూరైన మూడు చక్రాల వాహనాల పంపిణీ కార్యక్రమం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ సి.టి.ఎస్. వెంకటరమణఅధ్యక్షతన జరిగాయి. వికలాంగులు ప్రభుత్వోద్యోగాల మీద ఆశ అంతగా పెట్టుకోకుండా స్వయం ఉపాధి కల్పించుకోడానికి ప్రయత్నించాలని శ్రీవెంకటరమణ సలహా ఇచ్చాడు. వికలాంగుల సంక్షేమ సహాయ సంచాలకుడు శ్రీఅల్లిరెడ్డి ప్రసంగిస్తూ, ప్రభుత్వం కల్పించిన అవకాశాలను వినియోగించుకోవాలన్నాడు. జాయింట్ కలెక్టర్ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

అనాథ 'వికలాంగులకు ఉపాధి కల్పనా ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల పాత్ర' అను అంశం మీద చర్చ జరిగింది. శ్రీ వెంకటరమణ అధ్యక్షత వహించాడు. స్వయం ఉపాధి పథకాల కింద వికలాంగుల శిక్షణ ప్రభుత్వకార్యాలయాలకు, హాస్టళ్ళకు కావలసిన స్టేషనరీ, పంటపొలాల్లో విద్యార్థుల నిమిత్తం చిన్న పెట్టెల తయారీ, మైనపువత్తుల తయారీ, పుస్తకాల బైండింగు వంటి వృత్తులలో శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించాడు.

జిల్లా పౌర సంక్షేమ అధికారి శ్రీ రాధాకృష్ణ ప్రాజెక్టు అధికారి శ్రీ జగదీశ్వరుడు చర్చల్లో పాల్గొన్నారు.

రాయచోటి లారీఛార్జీ మీద విచారణ

కడప, అక్టోబరు 18 :

రాయచోటిలో సెప్టెంబర్ 17వ తేదీన కలెక్టరు మరియు ప్రత్యేక జూడిషియల్ సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీఎస్ ఆలీసాహెబ్ ఇంటి ముందు జరిగిన లాఠీఛార్జీ మీద ఈనెల 7వ తేదీన జిల్లా రెవెన్యూ ఆఫీసరు మరియు అడిషినల్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ కె. నాగేశ్వరరావు విచారణ జరిపారు. ఈ సంఘటన మీద 28 మంది తన ముందు సాక్ష్యమిచ్చారనీ, ఇంకా కొంత మంది సాక్ష్యం యివ్వదలచినట్లు తనకు తెలిసిందనీ శ్రీ నాగేశ్వరరావు అన్నారు. సాక్ష్యమివ్వదలచినవారు ఈనెల 15వ తేదీన కడపలో కలెక్టరు కార్యాలయంలో ఉదయం 11 నుంచి సాయంకాలం 5 గంటల వరకు తనను కలసి సాక్ష్యమివ్వవచ్చని ఆయన అన్నారు.

వికారాబాదులో 30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన

హైదరాబాద్, అక్టోబరు 18 :

రంగారెడ్డి జిల్లా వికారాబాదులోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో 30 పడకల ఆస్పత్రికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా॥ డి. వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఇబ్రహీంపట్నం, మేడ్చల్, పర్గి, వికారాబాద్ 10 పడకల ఆస్పత్రులను 30 పడకలకు పెంచేందుకు వైద్య ఆరోగ్యశాఖ రు 40 లక్షల మంజూరు చేసింది. ఈ కొత్త భవన నిర్మాణానికి రు 9 లక్షలు ఖర్చవుతుందని, 6 నెలల్లో ఇది సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. వికారాబాద్‌లోని 50 వేల మందికి ఇది సౌకర్యంగా ఉంటుంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 700 మంది డాక్టర్లలను నియమించినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ త్వరలో రు 1.70 కోట్లు ఖర్చుతో ప్రింటింగ్ ప్రెస్ పెడుతున్నట్లు, ఇందువల్ల 350 మందిస్థానికులకు ఉద్యోగావకాశాలు ఉంటాయనీ ముఖ్య అతిథి విద్యామంత్రి శ్రీ ఇంద్రారెడ్డి పర్గిలో రు 40 లక్షల ఖర్చుతో కట్టేపని త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు.

డా॥ నందరాజ్ సింగ్ స్వాగతం పలికారు.

మార్పల్లిలో ఎస్.సి హాస్టల్

మార్పల్లిలో రు21 లక్షల ఖర్చుతో నిర్మించే ఎస్.సి. బాల, బాలికల హాస్టలు, పాట్లూరులో బాలురకు హాస్టలు నిర్మాణానికిమంత్రిడా. డి. వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. నిరిపురంలో బలహీన వర్గాల కాలనీకి, రు 6-50 లక్షలతో కట్టిన పాట్లూరులోని ఎస్.సి హౌసింగ్ కాలనీకి వైద్య, విద్యా మంత్రులు ప్రారంభోత్సవం చేశారు. ఈసమావేశానికి వికారాబాద్ ఎం.ఎల్.ఎ శ్రీడా.ఎ. చంద్రశేఖర్ అధ్యక్షత వహించాడు. పాట్లూరు సర్పంచ్ శ్రీదామోదర్ పన్నాలం చేశారు.

పట్టణాల్లో మంచినీటికి రు. 19 కోట్లు విడుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 18 :

దుర్భిక్షానికి గురైన రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో మంచినీటి పథకాలు నీటిమట్టం ప్రకటించిన తాత్కాలిక సహాయంతో మొదటి హాయిదాగా కేంద్రం రు. 19 కోట్లు విడుదల చేసిందని పట్టణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి శ్రీ దళీప్‌సింగ్ వెల్లడించారు.



శ్రీ రవీంద్రనాయక్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18

మాజీమంత్రి, కాంగ్రెస్ నాయకుడు శ్రీ రవీంద్రనాయక్‌ను అఖిల భారతీయ అనివాసివికాస్ పరిషత్‌కు దక్షిణ భారత విభాగం కార్యదర్శిగా నియమిస్తూ పరిషత్ అధ్యక్షుడు శ్రీ సుదర్శన్ దామోదర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నల్లూరులో ఇళ్ళ కాలనీ ప్రారంభం

నిజామాబాద్, అక్టోబరు 18 :

ప్రభుత్వం ప్రారంభించిన వివిధ బలహీన వర్గాల సంక్షేమ పథకాల అమలులో ప్రజలు ప్రభుత్వ ఉద్యోగుల నుండి హృదయపూర్వక మద్దతు కావాలని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీపతి కె. ప్రతిభా భారతి కోరారు. నిజామాబాదు జిల్లా, బాలకొండ మండలంలోని నల్లూరు గ్రామంలో నిర్మించిన బలహీన వర్గాల 36 శాశ్వత ఇళ్ళ కాలనీకి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ఇళ్ళను ప్రతి సంవత్సరం 20 లక్షలను నిర్మిస్తుందని. దానివల్ల ఇళ్ళు లేనివారికి శాశ్వత ప్రాతిపదికపై ఆశ్రయం కల్గుతుందని అన్నారు సామాన్య ప్రజలకు లాభం చేకూర్చే పథకాలను గురించి ప్రజా ప్రతినిధులు వారికి తెలియజేయాలని మంత్రి అన్నారు

మంత్రి తమ పలుకుబడిని ఉపయోగించి నల్లూరు గ్రామ పునరావాసానికి భూసేకరణ జరిగేట్టు చూడవలసిందిగా బాలకొండ తాసిల్దార్‌ను శ్రీ మధుసూదనరెడ్డి తన అధ్యక్షోపన్యాసంలో మంత్రిని కోరారు. పునరావాస, కొత్తగా నిర్మించిన ఇళ్ళ కాలనీలకు విద్యుత్ కనెక్షన్లు అదనపు కోటాను కూడా ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ శ్రీ అజయేందర్ ప్యార్ మంత్రితో కలిసి పర్యటిస్తూ, మహిళలు, పిల్లలు, వికలాంగుల కొరకు జిల్లాలో అభివృద్ధి పథకాలను చేపట్టినందుకు మంత్రిని ప్రశంసించారు.

గృహ నిర్మాణ సంస్థ బాలకొండలో 63 ఇళ్ళకు రుణాలు చెల్లించలేదని బాలకొండ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ గడ్డం నర్సయ్య అన్నాడు. బాలకొండ మండలంలో 10 ఇళ్ళ కాలనీలకు మించి విద్యుత్ సరఫరా చేయలేదని కూడా ఆయన బహిర్గతంచేశాడు. దీని విషయమై త్వరలో చర్య తీసుకోవలసిందిగా ఆయన కోరాడు, శ్రీ నారాయణ వంద సమర్పణ చేశాడు.

ఆమె నిజామాబాదు పెట్టు, పర్కిట్ గ్రామంలో రూ. 5.5 లక్షల ఖర్చుతో నిర్మించిన తెలుగుబాల మహిళా ప్రగతి ప్రాంగణంను సందర్శించారు.

ఉద్యోగాలు చేసుకొనే మహిళలకు నిజామాబాదులో ఒక హాస్టల్‌ను మంజూరు చేసేందుకు శ్రీమతి ప్రతిభా భారతి హామీ ఇచ్చారు. దీనికోసం ప్రతిపాదనలు పంపవలసిందిగా జిల్లా కలెక్టరుకు ఆమె సలహా ఇచ్చారు. నిజామాబాదులో జరిగిన నట్సుల "క్యాపింగ్" ఉత్సవ కార్యక్రమంలో ప్రసంగించారు. శ్రీ. సంక్షేమశాఖ 8మందిని నట్సుపైనింగుకు పంపగా, వారు జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రిలో శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో వారికి 'క్యాప్స్' ప్రదానం చేశారు. మహిళాభివృద్ధి రంగానికి సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపు రూ. 39.6.

కోట్లను పెంచినట్లు, ఈ కేటాయింపు ఇంతకుముందు రూ. 6కోట్లు మాత్రమే ఉండేదని మంత్రి అన్నారు. శ్రీ. శిశులాంగుల సంక్షేమం కొరకు ప్రత్యేకించిన నిధులను పూర్తిగా ఉపయోగించవలసిందిగా సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. రాబోయే మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమశాఖలకు సంబంధించి ప్రజా విజ్ఞప్తులను మంత్రి స్వీకరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అందజేసిన రూ. 77,000 మొత్తానికి రుణ మంజూరీ ఉత్తర్వులనుకూడా ఆమె పంపిణీ చేశారు.

పాంతేక విద్యాశాఖమంత్రి శ్రీ డి. సత్యనారాయణ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, రాష్ట్రంలో శిక్షణపొందిన నట్సుల కొరతఉందనీ, శిక్షణపొందిన నట్సులు బోగులకు మానవతా దృక్పథంతో సేవ చేయాలని అన్నారు.

జిల్లా అభివృద్ధికి కలెక్టరు ఎంతో కృషిచేస్తున్నందుకు ఆయనను మంత్రి ప్రసంసించారు. రవాణా, పెద్దోళ్లు కులాల ఆర్థికసంస్థ అందజేసిన రుణ మంజూరీ ఉత్తర్వులను మంత్రి పంపిణీ చేశారు.

"ఆర్టీసీ యాజమాన్య నిరంకుశ నిర్ణయాలు"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18 :

రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సిబ్బంది నిష్పత్తిని తగ్గించడం, దూరపు ప్రాంతాల బస్సులకు ఒకే డ్రైవరు సర్వీసు నిర్వహణ ప్రవేశపెట్టడం, కంప్యూటర్ పద్ధతిని ప్రవేశపెట్టడం, టెర్రికాటన్ బదులు సాధారణ యూనిఫారం బట్టలను ఇవ్వడం లాంటి నిరంకుశ నిర్ణయాలను ఆర్.టి.సి. యాజమాన్యం ఉపసంహరించుకోవాలని ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘం కేంద్ర మండలి ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.

ఈనెల 11వ తేదీన ఎ పి ఎస్ ఆర్ టి సి ఉద్యోగుల సంఘం కేంద్ర మండలి సమావేశంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో బస్సులను జాతీయం చేసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యవిధానాలను నిరసించింది.

సిబ్బంది ప్రమోషన్ అవకాశాలను మెరుగు పరచడం, ప్రోత్సాహకాల సవరణ లాంటి ఆ పరిష్కారతంగా ఉన్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కేంద్ర మండలి డిమాండ్ చేసింది.

ఈ సమస్యలు ఆర్ టి సి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించడానికి ఆందోళన కార్యక్రమాన్ని రూపొందించడానికి కేంద్ర మండలి సంఘానికి అనుమతి నిచ్చింది.

పెండ్లి ముందు తర్వాత



డా. మల్లిక్
మోడరన్ క్లినిక్

హలో! ఒక్క క్షణంఇటు చూడండి!!



గోల్డ్‌స్టార్ నందమూరి బాలకృష్ణ యువ నట సమ్రాట్ నాగార్జున అపూర్వమయిన పంచ రంగుల ముఖ చిత్రం!!

"సామ్రాట్" రమేష్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ!!

దీపావళి తారావళి!!
(నటీ నటుల, దర్శకుల అనుభూతులు!!)

"మా సోదరునితో నటించడానికి నాకు అభ్యంతరం లేదు!!"
-డ్రీమ్‌బోయ్ స్పష్టీకరణ



ఎన్.టి.ఆర్.తో మళ్ళీ ఢీకొనడానికి సిద్ధం
-ఓ ప్రముఖ నిర్మాత సవాలు!!

అందాల తారల దీపావళి వర్ణ చిత్రాలు
సినిమా రంజనికి ప్రత్యేకం!!

సినిమా రంజని
ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో అణిముత్యం!!

సత్య చలన చిత్ర వారపత్రిక
చిత్రరంజని
చిల్లపల్లి సంచికలో (28-10-1987)

కేరళ రాష్ట్ర లాటరీలు

15-10-87న కలక్కోడే సర్వీస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆడిటోరియం, కలక్కోడేవరపూర్ క్విలన్‌జిల్లా వద్ద జరిగిన 289వ డ్రా ఫలితాలు

X, Y, Z సీరీస్‌లలో టిక్కెట్లు

1వ బహుమతి: రూ. 9,00,000/- (తొమ్మిది లక్షలు) టిక్కెట్ నం. X-213919
కన్సోలేషన్ బహుమతి రూ. 5000/- (అయిదువేల రూపాయలు) టిక్కెట్ నంబర్లు Y-213919 Z-213919
2వ బహుమతి రూ. 1,00,000/- (లక్ష రూపాయలు) టిక్కెట్ నంబరు Y-382902
దిగువ నంబర్లతో అంతమయ్యే టిక్కెట్లకు
3వ బహుమతి రూ. 5,000/- (45) 08414 10327 64960.
4వ బహుమతి రూ. 1,000/- (90) 82010 51576 74270 85177 29749 92656
5వ బహుమతి రూ. 500/- (450) 7230 2303 4389
6వ బహుమతి రూ. 100/- (1497) '919'
7వ బహుమతి రూ. 20/-(15000) '36'
8వ బహుమతి రూ. 10/-(15000) '77'
9వ బహుమతి రూ. 5/- (3,00,000) '4' '9'

1 మరియు 2వ బహుమతులను పొందిన టిక్కెట్లను అవసరమయిన వివరాలతో డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్‌కు స్వాధీనపరచాలి. రూ 5000/- మరియు అంతకంటేలోపు బహుమతుల క్లయిమ్‌లకు చెల్లింపు (ఎరకమయిన తగ్గింపులు లేకుండా) సంబంధిత జిల్లా లాటరీ కార్యాలయాలలో జరుగుతుంది. బహుమతి విజేతలను గెలుపొందిన తమ నంబర్లను ఆఖరిసారిగా కేరళ రాష్ట్ర గెజిట్‌లో ప్రచురితమైన ఫలితాలతో సరిచూసుకోవలసిందిగా కోరడమయినది.

290 వ డ్రా: 22-10-87 ఉ. 10 గం.కు

స్థలం:- బాలుర ఉన్నత పాఠశాల, వెంగనూరు త్రివేంద్రంజిల్లా.
సం/- సి.వి. థామస్ డైరెక్టర్ రాష్ట్రలాటరీలు.
వికాస్ భవన్, త్రివేంద్రం కేరళ -695 033
గ్రామ్: 'KERLOT' ఫోన్: 65230 / 65193.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు. 1938-1972

సినిమా-సినిమా



"పిల్లల చిత్రాలు తియ్యాలి"

ఈ రోజుల్లో సినిమా చూడాలంటే భయంగా వుంది. వినోదం కోసం సినిమాకి వెళ్తే రాజకీయాలతో, పగలు-ప్రతీకారాలతో, పైటింగులతో బుర్ర పిచ్చిక్కిపోతుంది. కొన్ని సినిమాల్లో సెక్స్ ఎక్కువగా పెట్టి ధ్వంధ అర్థాలతో కూడినమాటలు-పాటలతో యువతరాన్ని పక్కదారులను దారితీసే విధంగా తీస్తున్నారు.

సినిమాల్లో హీరో పాత్రలో చాలా మంది యువకులు సమాజంలో ప్రవర్తిస్తున్నారు. కొంతమంది సినిమా స్టార్ అభిమానసంఘాలన్న పేరుతో డబ్బును వ్యయం చేస్తున్నారు.

అంతేకాకుండా సినిమాల్లో శ్రీలంకి బొత్తిగా విలువ లేకుండా రీస్తున్నారు. మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ఎలా పెరుగుతున్నాయో, అలాగే రోజురోజుకి సినిమా హాళ్లో టిక్కెట్స్ రేట్లు కూడా పెరుగుతున్నాయి. నిర్మాతలు వ్యాపార దృష్టితో సినిమాలు తీస్తున్నారే తప్ప సమాజానికి ఎంత వరకు ఉపయోగపడుతున్నాయో అనే ఉద్దేశ్యం లేదు.

పిల్లలు చూసే విధంగా కొన్ని చిత్రాలు తీస్తే బాగుంటుంది, అలాగే మంచి కుటుంబ కథా చిత్రాలు, సందేశాత్మక, చారిత్రాత్మక చిత్రాలు తీస్తే బాగుంటుంది.

— ఆర్. తిరుమలరావు

కళా ? వ్యాపారమా !

మానిషి నిత్య జీవితంలో నేను "సినిమాలు" ఓ భాగం. ఆ సినిమాలు ఎలా వున్నాయంటే...?

నిస్సు, నీతి, నిజాయితి, మానవత్వం కాన రాకున్నవి. అర్థరహిత, ద్వంద్వార్థ పాటలు, అర్థనగ్న నృత్యాలు, బెడ్‌రూమ్ సీన్సు, బాత్‌రూమ్‌సీన్సు, డిస్కో అండ్ క్లబ్ పాటలు, డ్యూయెట్‌పాటలు, త్రీ అంగాంగ విన్యాసాలు, సెక్స్, హింస, కొంగతనాలు, లోపిడీలు, వగ, ప్రతీకారంతో కూడుకునిమంచిని పెంచే కన్నా చెడును ప్రోత్సహించేవిగా యున్నాయి. ఏ మాత్రం పటుత్వం లేని కథలు, ఒకే మూస చిత్రాలు, అశ్లీలపదజాలాలు ద్వంద్వార్థపుమాటలు. పాటలు ప్రేక్షకుల మానసికోల్లాసానికి కాకున్నా ప్రేక్షకులకు తలనొప్పిగా చేసేవిగా నున్నవి.

కళ యొక్క విలువను కాపాడి కథ బలం గల, విజ్ఞానదాయకమైన, పందర్భోచితమైన పాటలు, సంభాషణలు కూర్చి సకుటుంబంతోకలసి చూచు నటువంటి చిత్రాలు తీయాలి కొద్ది చిత్రాలైనా మంచి చిత్రాలు తీసామన్న సంతృప్తి వుండాలి.

సినిమాంగీ డిస్కో పాటలు, రేప్ సీన్సు, క్లబ్బుపాటలు, పైటింగ్‌లు, పగలు, ప్రతీకారాలు,స్త్రీని అవమానము చేసి డబ్బు చేసుకునే భావం విడనాడి మంచి సందేశాత్మక చిత్రాలు రావాలి. యీ ఆశన్నది "ఎవరిలో ఎంతమంచి" వుందంటది తెలిసినమనిషి అశావాగి గనుక ఆశించడం మానవధర్మం.

— గుడ్ల సంజీవరావు

లేఖలు

విప్లవాభినందనలు

అయ్యా, 11-10-87నాటి ఆంధ్రపత్రిక ఆదివారం అనుబంధంలో నిని లేశ్వర్‌గారి "వ్యాపార సంస్కృతిని పోషిస్తున్న నేటి తెలుగు నవల" రచన చాలా బాగుంది. ఆయన ఆవేదనను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. ప్రస్తుత సామాజిక పరిస్థితులకు రాజీపడి నేటిరచయితలు ప్రజలను వాస్తవ దృక్పథంనుండి పక్కదారి మళ్ళించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలకు సామాజిక స్పృహ కలిగించకుండా వ్యాపార దృష్టితో మాత్రమే రచనలు చేస్తున్న రచయితలను నిని లేశ్వర్‌గారు చక్కగా విమర్శించారు. వారు చెప్పినట్లు ప్రజల్ని చైతన్యవంతం చేసే వాక్యాలపై సంపాదకులు రచయితలపై ఒత్తిడి చేయడం విచారకరం నిని లేశ్వర్‌గారికి. నా విప్లవాభినందనలు తెలియజేస్తున్నాను. ఆంధ్రపత్రికకి కృతజ్ఞతలు.

వి. సుదర్శన్, 2-6-5, శివరావుపేట, భీమవరం- 534 202.

సమిష్టి వ్యవసాయం

అయ్యా. కష్టించి పనిచేసే రైతులు దాటిపాలని ఆదాయంతో, తిండి, బట్ట, ఇల్లు, విద్య, వైద్యం మున్నగు కనీస అవసరాలు కూడా మహాదవి స్థితిలో ఉంటున్నాడు. కరువు కాటకాలవల్ల భయాందోళనలతో జీవిస్తూ వ్యక్తిగతముగా నష్టపోవుచున్నాడు. జాతీయ సంపద కొన్ని వేలమందికి మాత్రమే చెందిఉన్న పద్ధతిని తొలగించి దేశ ప్రజలందరుదానిమీద అధికారం పొందే సమిష్టి వ్యవసాయ క్షేత్రములను ఏర్పాటు చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వి. గంగునాయుడు, బిరగ (శ్రీకాకుళం)

ఆటస్థలము

అయ్యా, మన విజయవాడ, సత్యనారాయణపురం నందు పిల్లలు ఆడుకోవడానికి ఒక్క ఆటస్థలము కూడా లేదు. దీనికిగాను పిల్లలు రోడ్డుమీదే క్రికెట్, బంతి ఆటలు ఆడుకోవలసి వస్తోంది. ఇది పాదచారులకు మరియు అన్ని రకముల ప్రయాణీకులకు ఎంతో ప్రమాదకర మయినది. పిల్లలకు సహజంగా ఉండే ఆటలమీద ఆసక్తి వారిని ఆ విధంగా చేస్తోంది. ఇది పిల్లల తప్పు కాదు కేవలం దీనిమీద శ్రద్ధతీసికొనే దాధ్యత కార్పొరేషన్ వారిదే. దీనికి సం ఎ.కె.టి. పి. ఎమ్. స్కూలులో నయినా పిల్లలను ఆడుకోవడానికి అనుమతించ వలసినది. బయటవారిని కూడా.

కె. ఎల్. గణపతి, 23-7-31, గిరిపేట, సత్యనారాయణపురం విజయవాడ.

కంచిస్వామి కలియుగం

అయ్యా, హిందూ మతంకి మతం యొక్క పీఠాలు అతిముఖ్యం పీఠాధిపతులు సాక్షాత్తు దైవస్వరూపులు. ఆదివారంనాడు కంచిపీఠం స్వామి, కంచి పీఠాన్ని వదిలివెళ్ళిపోవడం ఆశ్చర్యకరం అయిన విషయం. ఒక విధంగా హిందూ మతంలోనే ఆశ్చర్యకరం అయిన విషయం! మన భారతదేశంలో ఉన్న పీఠాధిపతుల నియమ నిష్టలు ఎమిటి? ప్రతి పీఠానికి వేరేవేరే సిద్ధాంతాలు(రూల్సు) వున్నాయా! పీఠాధిపతుల దినచర్య ఎమిటి? యింతవరకు యిటువంటి ఆశ్చర్యకరం అయిన "సంఘటన" ఏ పీఠంలోనైనా జరిగిందా? జరిగితే కారణాలు ఎమిటి? యిత్యాది విషయాలు బహిర్గతంఅయితే బాగుంటుంది.

యిప్పటి సంఘటన మీద యితర పీఠాధిపతుల అభిప్రాయాలు ప్రకటించటం జరిగితే బాగుంటుంది.

కలియుగం ఈ సంఘటనతో మరింత పెరిగిందా అన్పింపజేస్తోందని చెప్పక తప్పదు.

కె. ఎస్. రామాంజనేయులు ("విష్ణురామ్"). 9-248, గౌరీశంకర పురం, గుడివాడ-521 301.

అర్థంలేని ప్రజాసదస్సులు

అయ్యా, రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొని కడుపు విలయ తాండవం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదు. కరువు తీవ్రంగా విజృంభించుట వలన అనేక ప్రాంతాలలో రైతు కూలీల జీవన పరిస్థితులు మరీ కృశించినవి ఒకప్రక్క ప్రజలు కరువు పరిస్థితిల్లో అల్లాడి పోతుంటే మన ముఖ్యమంత్రిగారు ప్రజాసదస్సు లంటూ చైతన్యయాత్ర జరుపుతూ, కేంద్రం ఇచ్చిన నిధులను ప్రజాసదస్సుల పేరుతో ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేయడం లోచనీయమైన విషయమే!

కె. ఎస్. వి. రవికుమార్, 8-9, రాజానగరం వీధి, మైలవరం 521 230.



నిరాశ్రయ చేనేతకార్మికులనాదుకోవాలి

కర్నూలుజిల్లా ఒంటిమిట్టలోని సుప్రసిద్ధమైన శ్రీ కోదండరామస్వామి ఆలయమునకు 16 కిలోమీటర్ల దూరములో పెన్నానది తుడిగట్టున జరిగే చేలెత్తిక పేరుపొందిన మాధవరంవుంది. మాధవరమును అంటుకొని ఉప్పరపల్లె, పడ్డిండ్లమిట్ట, బోయినపల్లె, చిన్నవరిడిపల్లె, కొండమాదపల్లి గ్రామాలున్నాయి. ఈ గ్రామాలన్నీ చేనేత గ్రామాలే. వాటిల్లో 4000 మగ్గాలున్నాయి. ఇచ్చట ఉత్పత్తికాబడే జరీచీరెలు మాధవరం చీరెలుగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మొదలుగా గల రాష్ట్రాలలో అమ్మకాలు జరుగుచున్నాయి. అయితే సోనుశిల ప్రాజెక్టువలన ఈ గ్రామాలన్నీ మునిగిపోనున్నాయి.

ఈ గ్రామాలలోని నివాస గృహములకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించింది. ఇండ్లస్థలాలు సొంతం అని ఋజువులులేనందున, వాటికి మాత్రము నష్టపరిహారంఇవ్వలేదని, పారితోషికము క్రింద ప్రతి ఇంటికి రు. 1000/లు ఇచ్చినట్లు కొందరు చెప్పారు.

ఈ అన్ని గ్రామాలో గుర్తించబడిన చేనేత కుటుంబాలు 3500. కాగా యితరులు మొత్తం 10 శాతం కూడా వుండరని చెప్పారు. చేనేత పారిశ్రామికులందరు ఒకచోట పునరావాసం ఏర్పాటుచేసికొని, ఆ గ్రామానికి "మాదవరం" అని పేరు పెట్టుకొని, వారుత్పత్తిచేసే చీరెలకు పూర్వం వున్న పేరును నిలబెట్టుకోవాలన్న అభిప్రాయం వుంది. ఈ విషయాన్ని అర్థం చేసికొన్న అప్పటి జిల్లాకలెక్టర్ శ్రీజె.హరినారాయణ 1986కి పూర్వం భాకరాపేట, ఒంటిమిట్ట గ్రామాలకు మధ్య కడప-తిరుపతి రోడ్డుకు ఎడమ భాగమున గుంట, మెట్టలు, తుప్పలు, పొదలుకలిగి ఒకకొండకు ఇరుప్రక్కల వెనుక భాగములో 400 ఎకరాల భూమిని కేటాయించి, 3500 మంది చేనేత పారిశ్రామికులకు పట్టాలిచ్చాడు. ఒక్కొక్కరికి 5 సెంట్ల భూమిని కేటాయించారు.

ప్రభుత్వం జారీ చేసిన యిండ్ల స్థలాల పట్టాలలో 3 సెంట్ల స్థలానికి క్రయము లేదని, మిగిలిన 2 సెంట్ల స్థలమునకు ప్రభుత్వం ఉత్తరోత్తర నిర్ణయించే క్రయ ధనమును పట్టాదారు చెల్లించాలని వుంది.

చేనేత పారిశ్రామికుల యిండ్లు కాపురం వుండటానికి, మగ్గం అడించుకోవటానికి వీలుగా కనీసం 5 సెంట్ల స్థలం అయినా వుండాలి. అందువల్ల 3 సెంట్ల స్థలముతోపాటు మిగిలిన 2 సెంట్ల స్థలమునకు కూడా క్రయధనం చెల్లించవలసివస్తుందని అంగీకరించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలి.

ఈ గ్రామాలను వెంటనే వదిలివెళ్లాలని ప్రభుత్వాధికారులు ప్రజలను ఒత్తిడి చేస్తున్నారు. కాని ఆ పని తొందరలో సాధ్యపడేలా లేదు.

ప్రభుత్వం పట్టాలిచ్చిన స్థలాలను వెంటనే ఆక్రమించగల అవకాశం కూడా లేదు.

ఆ భూమి ఏనాడో పేదలకు నేద్యం కొరకు యివ్వబడిందని అన్నారు. కాని ఆ భూమిని నేద్యంలోకి తెచ్చుటకు ప్రయత్నం జరిగినట్లు లేదు. ఇప్పుడా భూమి ఆ పట్టాదారుల చేతులలో లేదంటున్నారు. ఎన్నైతేనేమి, ఆ భూమి తమ స్వాధీనంలో వుందని చెప్పేకొందరు కోర్టుకువెళ్ళి స్టే ఆర్డరు పొందారు. ఆ స్టే ఆర్డరును రద్దు చేయించి, భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసికొని, ఆ తర్వాత పట్టాదారులకు కాగితాలపైకాక, పూర్తిగా స్వాధీనం చేయాలి. నీటికోసం వేసిన బోరింగులను రాళ్ళతో పూడ్చి వేశారు. ఇండ్లస్థలాల హద్దుల కోసం వేసిన సర్వే రాళ్ళను బలవంతంగా పీకివేశారు. ఈ పరిస్థితులలో స్థలాలను స్వాధీనం చేసికొని, పాకలను నిర్మించుకొని, కాపురం చేయగలమన్న ధైర్యం కనిపించడం లేదు.

భూమిని చదునుచేసి, యిండ్ల నిర్మాణము చేపట్టుటకు అనువుగా మార్చాలి. ఆ పనంతా చేనేత పారిశ్రామికులు స్వయంగా చేసికొనగల ఆర్థికస్తోమత లేదనేది విదితం. పేదలకు యిండ్ల స్థలములు యిచ్చినచోట, ప్రత్యేకించిపల్లపు భూములను మెరకచేయుటకు, పట్టిరోడ్లు వేయుటకు ప్రభుత్వం గ్రాంటు మంజూరుచేస్తున్నది. అదే విధమైన గ్రాంటు మంజూరు చేయించి, స్థలాలను చదునుచేయించి, యిండ్ల నిర్మాణమునకు అనువుగా మార్చవలసివుంది.

చేనేత పారిశ్రామికులు యిచ్చిన గ్రామాలను వదిలి, పనిచేసికోవటానికి వీలైన గృహములను ప్రభుత్వ సహాయంవుంటే నిర్మాణము చేసికోవటానికి 7-8 మాసములు పట్టవచ్చును. అంతవరకు చేనేతపారిశ్రామికులు తలదాచుకొని, జీవనం చేసేమార్గం కనిపించదు. ఇదిచాలా చిక్కుసమస్య.

పేదల శాశ్వత గృహనిర్మాణ పథకం క్రింద నిరాశ్రయులైన చేనేత పారిశ్రామికులకు గృహములు కట్టించిపెట్టాలి.

స్టేట్‌బ్యాంకు, సిండికేటు బ్యాంకు గృహాల నిర్మాణం కొరకు 2500 చేనేత పారిశ్రామికులకు ఒక్కొక్కరికి రు. 34000 ల వరకు ఋణం ఇవ్వగలరని, ఆ ఋణంలో నిర్మాణం చేయదగు ఇండ్ల నమూనాలు తయారయి వున్నట్లు మాధవరం పెద్దలు కొందరు చెప్పారు. అయితే వారి ఇండ్లపై వచ్చిన నష్టపరిహారం మొత్తం ఆ బ్యాంకులలో డిపాజిట్ చేసిన వారికే బ్యాంకుల ఋణసహాయం అందుతుందని మరికొందరు చెప్పినారు.

కాందిశీకుల పునరావాసమునకు కోట్ల రూపాయలు వెచ్చించి, సమస్త సదుపాయాలు, ఆర్థిక సహాయం అందచేస్తున్న ప్రభుత్వాలు ప్రాజెక్టుల వలన నిరాశ్రయులైన చేనేత పారిశ్రామికులకు అట్టి సదుపాయాలు, ఆర్థిక సహాయం అందచేయుట న్యాయము.

ఈ చేనేత పారిశ్రామికులు వివిధ ప్రాంతాలకు వలసపోయే ప్రమాదమును నివారించి, అందరికిఒకేచోట ఆశ్రయం కల్పించిన యెడల, ప్రస్తుతం ఆ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత సహకార సంఘాలను రద్దు చేయడం లేక పునర్నిర్మాణం చేయవలసిన అవసరం యేర్పడదు.

పేదలైన చేనేత కుటుంబం విద్యార్థులకు విద్యావకాశాలు సమకూరడం కష్టము. దూరప్రాంతాలకువెళ్ళి విద్యాభ్యాసము చేయగలస్తోమతయీ విద్యార్థులకు అమరడం అసాధ్యం. అట్టివి సంభవించకుండ చూడాలంటే అక్కడున్న విద్యా సంస్థలన్నీ చేనేత పారిశ్రామికులు చేరిన చోటుకు బదిలీ కావాలి.

ఈ సందర్భములో ఒక విషయాన్ని వివరించడము అవసరము. ఇచ్చట చేనేత పారిశ్రామికులు పేదవారై, డిగ్రీ చదువులు కోసం కడప వరకు వెళ్ళగం అవకాశములేక అన్ని అర్హతలుండి డిగ్రీ చదువులకు వెళ్ళక, నిలిచిపోయి, నిరుద్యోగంతో సతమతమగుచుండిన వారెందరో వున్నారు, వారటు రమవృత్తిలోతొరబడక్కున్నారు. ఇటు ఉద్యోగాలు లేవు. ఈ పరిస్థితులను గ్రహించిన యీ గ్రామ చేనేత పారిశ్రామికుడు, ప్రస్తుతం అమెరికాలో డాక్టరుగా స్థిరపడిన ఒక దయామయుడు డాక్టరు పామల రామయ్య తూరి విరాళము నొసంగి, డిగ్రీ కళాశాలను యేర్పాటు చేయించాడు. ఈ డిగ్రీ కళాశాలను యెచ్చటికి తరలించాలనేది నిర్ణయించడంపైసాధ్యంకాక ముందుగా మేల్కొనడం మంచిదని, యీ విద్యా సంవత్సరం ప్రారంభములోనే నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు బదిలీ చేశారు. డిగ్రీచదువులలో చేరిన పేదలు ఆత్మకూరు వరకు వెళ్ళి చదువు సాగించడము సాధ్యం కాదుకదా. అట్టి వారంతా డిగ్రీ చదువులకు స్వస్తిచెప్పకోవలసి వచ్చింది. కావున అట్టి పరిస్థితి "ఉన్నత విద్య"లో జరగకుండగా చూడాలి.

చేనేత పారిశ్రామికులకు పునరావాసము యేర్పడినచోటనే ఆయా దేవాలయాలను నిర్మించవలసి వుంటుంది.

జిల్లా అధికారులయిన వివిధవిషయాలను లోతుగా పరిశీలించి, పరిష్కార మార్గములను కనుగొని, అమలు జరుపుటకు కృషి చేయాల్సిన బాధ్యత వుంది.

— ప్రగడ కోటయ్య

సర్గ 57

—: దివ్య కథలు :—

తాం శ్రుత్వా దివ్యసంకాశాం
కథా మద్భుత దర్శనాం
అబ్రవీత్ పరమప్రీతో
రాఘవం వాక్యమబ్రవీత్ 1

అద్భుతమైన దేవకథ విని లక్ష్మణుడు ఆశ్చర్యం, ఆనందం పొంది రామునితో అన్నాడు.

ఉత్తరకాండ

నిక్షిప్తదేహా కాకుత్స్థ!
తావుభౌ ద్విజసత్తమౌ
పునర్దేహేన సంయోగం
జగ్మతు ర్దేవసమ్మతౌ 2

రామునాథా! విధేయులైన ఆ బ్రాహ్మణులు. క్షత్రియుడున్నూ తిరిగి తాలాటి దివ్య సమ్మతములైన శరీరాలను ఎలా పొందారు?

తస్య తద్భాషితం శ్రుత్వా
రామ స్సత్యపరాక్రమః
తాం కథాం కథయామాస
వసిష్ఠస్య మహాత్మనః 3

తమ్ముడి ప్రశ్నకి ఉత్తరముగా ఆ అన్న సత్యవాగ్ని రాముడు ముందు వసిష్ఠుని కథ చెప్పాడు.

యస్తుకుంభో రఘుశ్రేష్ఠ!
తేజఃపూర్ణో మహాత్మనోః
తస్మిన్ శేతోమయో
విప్రౌ సంభూతౌ ఋషిసత్తమౌ 4

ఆ దివ్యనాయకుం తేజస్సుతో నింపుగా ఉన్న ఆ కుంభములోంచి తేజోమూర్తులు, ఋషిసత్తములు ఇద్దరు బ్రాహ్మణులు అవిర్భవించారు.

(సశేషం)

నిత్యభారతం

అరుణ్ నెహ్రూగారు
అంతా తమాషా చేస్తారు
అతి చిత్రమైనవి
అందరికీ చెబుతారు!

అసలు మన దేశాన్ని
అనాదిగా నెహ్రూలే ఏలుతున్నారు
అలాంటిది గాంధీ ఎవరు
అంతా దగా అంటున్నారు!

ఇందిర పరే, నెహ్రూనే
ఇందిరా కుమారుడు ఎవరు
ఇంతమందిలో నెహ్రూని నేనే
ఇంకా సందేహమెందుకంటున్నారు!

— శ్రీరమేశ్త

మళ్లీ మరో పాదయాత్రికుడు

కె.శే. చరణ్‌సింగ్ కుమారుడు శ్రీ అజిత్‌సింగ్ పార్టీ హర్యానా ఎన్నికలలో శ్రీ దేవీలాల్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. సాను భూతి పవనాలు పనిచేయకపోగా ఎన్నికలలో కట్టిన డిపాజిట్లుకూడా దక్కకుండా పోయాయి.

దీనికంతా కారణం తాను ప్రజలవద్దకు వెళ్లి ప్రత్యక్షంగా వారితో మాట్లాడకపోవడమేనని శ్రీ అజిత్‌సింగ్ భావించారట. ప్రజలవద్దకువెళ్లడానికి మార్గంగా పాదయాత్రని ఎంచుకున్నారట.

రోజుకి 30 కి.మీ చొప్పున కాలినడకన హర్యానా అంతా పర్యటిస్తున్నారు. చిన్నాపెద్దా అని లేకుండా అందరితో మాట్లాడుతున్నారు. రోజుకి డజన్లకొద్దీ మీటింగ్‌లని నిర్వహిస్తున్నారట కూడా!

ఈ పాదయాత్రికుడిని "ఫలితందక్కని పాత పాదయాత్రికుడు" శ్రీ చంద్రశేఖర్ ఆశీర్వదించడమేకాక వత్తాసు కూడా ఇస్తున్నారట. ఈ పాదయాత్రలను ప్రజలు ఎలా స్వీకరిస్తారో కాలమే చెప్పాలి!

-వంశీకృష్ణ

డాక్టర్ కబుర్లు

హృదయపు పైకప్పు పొర వాయటం

హృదయ గోడలలో మూడు పొరలుంటాయనీ, పై పొర లేక కప్పు నేడు పెరికార్డియం అనీ, మధ్యనున్న కండలతో హృదయపు కండరాలనుకావయోర్డియం అంటారనీ, లోపలి పొరను ఎండోకార్డియం అని వ్యవహరిస్తానని కొన్నివారాల క్రితమే తెలియజేశాను ఈ వారం హృదయపు పైకప్పు (పొర) వాయటాన్ని గురించి తెలుసుకొందాము ఈ పొర వాయటాన్ని పెరికార్డైటిస్ అని వైద్యులు అంటారు.

రోగ కారణాలు

రుమాటిక్ జ్వరం వల్ల ఎక్కువగా పెరికార్డైటిస్ వస్తూ ఉంటుంది. వైరస్ లనబడే సూక్ష్మక్రిముల వల్ల. క్షయ రోగంవల్ల, హార్ట్ అటాక్ ఉధృతంగా వచ్చినప్పుడు. సూక్ష్మక్రిములు శరీరములో అధిక మోతాదులో ప్రవేశించినప్పుడు, మూత్రపిండాల పనితనం తగ్గి రక్తంలో యూరియా పేరుకు పోయి యురీమియా ఏర్పడినప్పుడు. కాన్సర్ మొదలయిన రోగాలు ఉన్నప్పుడు, పెరికార్డియంకి కర్తృంతరోగాని ఇతరత్రగాని దెబ్బ తగిలినప్పుడు మరికొన్ని అరుదైన కారణాల మూలంగాను పెరికార్డియం వాచే అవకాశం ఉటుందని నిపుణుల అభిప్రాయం.

ఇలా వాయటం వల్ల చిక్కనిద్రవంగాని, పలుచని ద్రవంగాని ఈ పెరికార్డియం గోడల నుంచి ఉత్పత్తి అయి దీని రెండు పొరలమధ్య పేరుకొనిపోవటం జరుగుతుంది. ఈ ద్రవం ఎండినప్పుడు ఈ రెండుపొరలూ ఒకదానితో ఒకటి అతుక్కుపోవటం, ద్రవం అధికం అయినప్పుడు ఈ రెండు పొరలు చాలా వేడం అయి హృదయస్పందనకి అవరోధం కలిగించటము జరుగుతుంది. కొద్దిగా మొదలయి దాదాపు 2లీటర్ల నీరు వంటి ద్రవం ఈ పొరలమధ్య చేరే అవకాశం లేకపోలేదు.

రోగ లక్షణాలు

రోగకారణాలకి ఉన్న ప్రత్యేక లక్షణాలతోబాటుగా కొన్ని అదనపు లక్షణాలు కనబడతాయి.

దీనిని అంటుకునిఉన్న ఊపిరితిత్తుల పైకప్పు కూడా వాయటంతో ఛాతీ భాగంలో నెప్పి బయలు దేరుతుంది. వైరస్‌వల్ల పెరికార్డైటిస్ వచ్చినప్పుడు నెప్పి అధికం అని అనుభవజ్ఞుల అభిప్రాయం.

వారి భాగంలో ఏదో నొక్కిపట్టినట్లు ఉండటం రోగ ప్రత్యేకత.

స్టెతస్కోప్‌తో పరీక్షించినప్పుడు హృదయ స్పందన నడుమంలో అదనంగా రాపిడి ఇరిగినట్లు అదనపు శబ్దాలు వినబడతాయి.

దీని రెండు పొరలు మధ్యా నీరు చేరినప్పుడు ఆయాసం మొదలయిన లక్షణాలు కనబడతాయి. హృదయం పెద్దదిగా కనిపించటం. మొదలయిన కొన్నిటిని వైద్యులు తమ పరీక్షలో కనుగొంటారు.

ఈ ద్రవం వల్లనాని పెరికార్డియం వాపువల్ల నేడుగానే హృదయ వ్యాకోచానికి అవరోధం కలిగినప్పుడు, హృదయం నుంచి వెలువడే రక్త ప్రమాణం తగ్గిపోనుంది. బి. పి. తగ్గుతుంది, మెడ మీది రక్తనాళాలు ఉబ్బిపోతాయి. కొంత సేపట్లో రోగికి "షాక్" ఏర్పడుతుంది. శరీరం చల్లబడటం, ఆయాసం, శరీరం నీలంగా మారటం మొదలయిన లక్షణాలు ఈ సమయంలో రోగికి కనబడతాయి.

రోగ నిర్ధారణ

ఛాతీ భాగాన్ని వివిధ కోణాలలో ఎక్స్‌రే తియ్యటం వల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది. స్క్రీనింగ్‌లో ఇంకా వివరంగా ఈ రోగాన్ని గమనించవచ్చును.

ఇ.సి.జి.లో కూడా ఈ రోగానికి ప్రత్యేకమయిన మార్పులు కనబడతాయి.

చికిత్స

రోగ మూలకారణానికి చికిత్స చెయ్యటం చాలా అవసరం.

నూచి ద్వారా ద్రవాన్ని తీసివేయటం వల్ల ఆయాసాన్ని తగ్గించవచ్చు. కొద్ది మూత్రపు ద్రవం చేరగానే ఇలా తీసివేయనవసరం లేదు. రోగ నిర్ధారణకి గాని, హృదయం అణచి ఉంచటాన్ని తగ్గించటానికి గాని ఇది అవసరం అవుతుంది. దీని వల్ల కొన్ని అవాంతరాలు ఉండటంవల్ల చాలా జాగ్రత్తగా చెయ్యవలసి ఉంటుంది. కరోనరీ ఆర్టరీగాని, హృదయం గాని దీని మూలంగా తొట్లువడే అవకాశం లేకపోలేదు. ఆపరేషన్ థియేటర్‌లో టారసిక్ పద్ధతిలో దీనిని చేయించటం చాలా ఉత్తమం. ఎన్నో అవాంతరాలను దీని మూలంగా అరికట్టవచ్చును.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

డైరక్టరియల్ ప్రేమమందిరం

పెదపూడి రాజ్యలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

73 రమేష్ వాంట్లోని రక్తమంతా ఒక్కసారి నీరయిపోయినట్లనిపించింది. శక్తంతా ఎవరో లాగేసినట్లయి నిరాశా నిస్పృహలు ఆవరించాయి.

"ఏమిటి యీ రోజీ ప్రవర్తన... ఎంత నిర్లక్ష్యంగా వుంది...! ఆఫీసు నుంచి అలసిపోయి యింటికివచ్చిన భర్తకి ఏంకావాలో కనుక్కుందామన్న జ్ఞానమేనా లేకుండా ఫ్రెండ్స్‌తో కబుర్లు చెప్పుకోవడానికి వెళ్ళిపోయింది. ఇదే రజని అయితే...!

రమేష్‌కి హఠాత్తుగా రజని గుర్తుకువచ్చింది. "తను బ్యాంకునుంచి యింటికిరాగానే అమెచూపే ప్రేమాదరణలూ, చేసే సేవలు జ్ఞాపకం వచ్చాయి. రజని విషయంలో తను తొందరపడ్డాడు. చిన్న విషయానికి వంతానికి పోయి విడాకులుదాకా వచ్చాడు. తన మనస్సులో నిండిన రోజీవల్లే అలా విధంగా ప్రవర్తించాడు. గతించిపోయిన అమూల్యమైన జీవితం మరి జీవితంలో తిరిగిరాదు. ఈమధ్య రోజీ పొగడుతోతు ప్రవర్తనలో ఆమెపట్ల విముఖత కలుగుతోంది. మనస్సు రజని గురించి ఆలోచిస్తోంది. ఆమె సాంగత్యాన్ని కోరుకుంటోంది. తన దుడుసు ప్రవర్తనని రజని క్షమిస్తుందా...! ఎప్పట్లా తనని గుండెల్లో దాచుకుని సముదాయిస్తుందా...? రజని క్షమించినా మళ్ళీ తను 'ఏ మొహం పెట్టుకుని ఆమె దగ్గరికి వెళ్ళగలడు...? అనాడు మావగారు తండ్రి ఎంత బ్రతిమాలినా ఎంత నచ్చచెప్పినా తన మొండిపట్టు విడువలేదు. తల్లి అన్నట్లు రెండు నిండు జీవితాంతో ఆడుకున్నాడు రజనిని అన్యాయంచేసాడు. తన జీవితాన్ని పాడుచేసుకున్నాడు. రోజీని పెళ్ళాడి నలుగురిలోనూ నవ్వుల పాలయ్యాడు. ఇక జీవితంలో తనకేం మిగిలింది.! రోజీ విచ్చలవిడితనాన్ని అనుక్షణం భరిస్తూ, తననితాను హింసించుకుంటూ బ్రతకడమే...

అరోచనల్లో మునిగిపోయిన రమేష్‌కి అవరం ఆఫీసుగదిలో కూర్చుని తనకోసం ఎదురుచూస్తున్న బ్యాంకు వుద్యోగులు జ్ఞాపకంవచ్చారు.

తనకు తెలియకుండానే చెంపమీదుగా జారుతున్న కన్నీటిని రుమాలుతో వొత్తుకుని గాఢంగా నిట్టూర్చి ఆఫీసు గదిలోకి నడిచాడు రమేష్.

17

మేనల్లుడు చెప్పిన విషయం సీతారామయ్యని ఆశ్చర్య చకితుడ్ని చేసింది.

హరి రెండుచేతులూ పట్టుకొని, "నిన్నెలా అభినందించాలో తెలియంలేదు. హరీ... చిన్నవాడివైనా దొడ్డబుద్ధి నీది..." అన్నాడు సీతారామయ్య ఆనంద భాష్పాలతో...

"మావయ్యా... నీ ఆనందం చూస్తూంటే నువ్వు యీ విషయాన్ని అప్పుడే అందరికి చెప్పేసేలా వున్నావు. రజని అభిప్రాయం తెలుసుకునేవరకూ యీ రహస్యాన్ని నీలోనే దాచివుంచు." అన్నాడు హరి నవ్వుతూ.

"హరీ...దీనికి సంఘం ఆమోదిస్తుందా...? నలుగురూ ఏమంటారో...!"

"సంఘం పిరికివాళ్ళని అణచివేస్తుంది ధైర్యవంతుల్ని అభినందిస్తుంది. ఈవేళ విమర్శించినవాళ్ళే రేపు మెచ్చుకుంటారు. మూఢనమ్మకాలు ప్రబలంగా వుండే పూర్వకాలంలో సంఘాన్ని ఎదిరించి ధైర్యంగా నిలబడి ఎన్నో వితంతు వివాహాలు జరిపారు కందుకూరి. ఆ కాలంతో పోలిస్తే యీ కాలంవాడు ఎంతో అదృష్టవంతుడు, మానసికంగా ప్రజల్లో ఎంతో మార్పువచ్చింది మావయ్యా...!"

"ఏమిటి బావా... ఏదో పుపన్యాసం యిస్తున్నట్లున్నావు...?" అంటూ వచ్చింది రజని.

[రజని తరువాత]

సీలేరు, బలిమెల ప్రాజెక్టుల్లో ఆంధ్రకు అన్యాయం

జం విద్యుత్ ఉత్పత్తికి వరంగా మారిన సీలేరు నదిపై అటు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నిర్మితమయ్యాయి. అనంతగిరికొండల్లో పుట్టిన మాచ్‌ఖండ్‌నది పేరే ఈ సీలేరు. ఈ నది తూర్పు కనుమలలో పశ్చిమ దిశగా 1646 మీటర్ల ఎత్తులోపుట్టి వాయువ్య దిశగా ప్రవహించి, చికెన్‌పుట్టు దగ్గర కుడివైపుకు మళ్ళి- అక్కడ నుంచి నైరుతి దిశగా ప్రవహించి గోదావరి ఉపనది అయిన శబరిలో కలుస్తుంది. ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలోని సరిహద్దులను తాకుతూ 320 కిలో మీటర్ల మేరకు ప్రవహిస్తోంది. ఈ నదీ ప్రాంతంలో కనిష్ఠ వర్షపాతం 80 సెంటీ మీటర్లుకాగా గరిష్ఠ వర్షపాతం 200 సెంటీ మీటర్లు నమోదవుతుంది. సీలేరు నదీ ప్రవాహ వేగం చాలా ఎక్కువగా ఉన్నందువల్ల ఈ నదిపై మాచ్‌ఖండ్,బలిమెల, ఎగువ సీలేరు, దొంకరాయి,దిగువసీలేరు అనే అయిదు ప్రాంతాలలో జలవిద్యుత్ ఉత్పాదక కేంద్రాలు నిర్మించారు. వీటినుండి మొత్తం 1085 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది. మరో 410మెగావాట్ల మేరకు ఉత్పత్తి పెంచడానికి ప్రణాళిక సిద్ధమైనది. ఈ నదికి వరద సిద్ధమైన నదీప్రవాహక దిగువు చాలా ఎక్కువ ఉన్నందువల్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాం నిర్మాణానికి అనువుగా ఉన్నది. మాచ్‌ఖండ్ వద్ద జలాశయంఎత్తు2,750అడుగులు కాగా దిగువసీలేరు దగ్గర 267అడుగుల ఎత్తు ఉన్నది. ఈ నది 200మైళ్ళ దూరం వరకు 2,500 అడుగుల ఎత్తు నుంచి వాలుగా ప్రవహిస్తోంది.

ఒకే నదిపై ఇన్ని ప్రాజెక్టులు నిర్మించి, కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి నప్పటికి ఈ ప్రాజెక్టులలో పని చేస్తున్న సిబ్బంది బాగోగులు మాత్రం ఎవరూ పట్టించుకోవటం లేదు. ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్మించిన బలిమెలదాం ప్రాజెక్టులో పని చేస్తున్న ఆంధ్ర రాష్ట్ర సిబ్బంది కనీస సౌకర్యాలులేక నానా యాతనాలకు గురవుతున్నారు. ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు 1963లో ఈ బలిమెల డామ్ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైనది. డామ్ పరిపాలనా భారాన్ని ఒరిస్సా ప్రభుత్వం స్వీకరించింది. 1972 వరకు డామ్ నిర్మాణానికైన 24 కోట్ల రూపాయల ఖర్చులో 12 కోట్లను ఆంధ్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వానికి చెల్లించినది. 1972 నుంచి 1975 వరకు అయిన ఖర్చులో 12కోట్లకు పైబడిన మొత్తాన్ని ఇవ్వడానికి ఆంధ్ర ప్రభుత్వం తిరస్కరించిందన్న నెపంతో ఖర్చులో సగం, సిబ్బందిలో సగం, ప్రతిపదంలో సగం అను నిబంధన ఉన్నప్పటికీ, 1977లో బలిమెలడామ్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఇక ఇరవమంది సిబ్బంది అవసరంలేదంటూ మొదటి విడతగా కొంతమంది ఒరిస్సా సిబ్బందితోపాటు 68మంది ఆంధ్ర సిబ్బందిని కూడా పనిలో నుండి తొలగించారు. అయితే ఒరిస్సా సిబ్బందిని మాత్రం ఆ ప్రభుత్వం వెంటనే "పాస్టేటు", "కాలాబ్", రంగేళా ప్రాజెక్టులలో తిరిగి చేర్చుకుంది. ఆ తర్వాత ఆంధ్ర సిబ్బందిని మన ప్రభుత్వం నాగార్జునసాగర్ లెఫ్ట్‌కెనాల్ ఖమ్మం ఇరిగేషన్ సర్కిల్‌లో నియమించింది. మళ్ళీ రెండుమూడు విడతలుగా ఒరిస్సా ప్రభుత్వం బలిమెల ప్రాజెక్టు నుంచి ఆంధ్ర ఉద్యోగుల్ని తొలగించింది.

వారిని సిటీ పౌరుదల, విద్యుత్ శాఖల్లోకి మన ప్రభుత్వం చేర్చుకుంది. 1979 జూన్‌లో ఒరిస్సా ప్రభుత్వం మరో 30 మంది ఆంధ్ర సిబ్బందిని తొలగించింది.వీరంతా అప్పుడు కోర్టుకు వెళ్ళగా 1981 జనవరిలో ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ సంస్థలోని వర్కిల్స్‌లో వారిని చేర్చుకున్నాడు. 1985 డిసెంబరు వరకూ వీరు తమ ఉద్యోగాల్లో కొనసాగారు. తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరిని ఉద్యోగాల నుండి తొలగించింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ 30 మంది ఉద్యోగాలు లేక కోర్టుచుట్టూ తిరుగుతున్నారు. ఇదిలా ఉండగా ఒరిస్సా ప్రభుత్వం ఆంధ్ర సిబ్బందిని తగ్గించేస్తూ వచ్చింది. ఒప్పందంలో ఉన్న సిబ్బంది నియామకం సగం సగం నిష్పత్తి నుంచి ఒకటి, తొమ్మిదిగా మారింది.అంటే ప్రస్తుతం ఉన్న 150 మంది రెగ్యులర్ సిబ్బందిలో ఆంధ్రకు చెందిన వారు 15 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఒక్క గజెటెడ్ అధికారుడూ లేకపోవడం గమనార్హం. ఇక ఈ ప్రాజెక్టులో పనిచేయుచున్న ఆంధ్ర ఉద్యోగులు అనేక ఇక్కట్లు పాలవుతున్నారు. ఇక్కడ ఆంధ్ర ఉద్యోగులు 30 శాతం ఉంటారు. వీరు తమ స్వగ్రామాలకు దూరంగా ఈ దండకారణ్యంలో గత ఇరవై ఏళ్ళుగా గిరిజనుల మాదిరి జీవిస్తున్నారు. తమ పిల్లలకు తగిన చదువు చెప్పించుకొనే అవకాశాన్నికోల్పోయారు. ఉన్నతపాఠశాల విద్యకోసం 20 కిలో మీటర్ల దూరానగల సీలేరుకు రోజూ బస్సుపై వెళ్ళవలసివస్తోంది. కళాశాల విద్యకు అవకాశమే లేదు. చాలామంది తమ పిల్లలను పై చదువులకోసం విశాఖ, కాకినాడ, అనకాపల్లి పంపిస్తున్నారు. ఒరిస్సా ప్రభుత్వం మాత్రం తమ అన్ని సౌకర్యాలు కల్పించింది.ఒరియా వారి పిల్లలు చదువుకోడానికి రెండు నర్సరీ లక్షంతో ఒక పాఠశాలను నిర్మించింది. ఇక్కడ మరో రెండు లక్షలతో నెలకొల్పిన ఆసుపత్రిలో ఆంధ్ర సిబ్బంది అసలే లేరు. ఏదైనా వ్యాధి సంక్రమిస్తే చికిత్సకోసం ఆంధ్ర ఉద్యోగులు విశాఖపట్నం వెళ్ళుచున్నారు. ఆంధ్ర ఉద్యోగుల గురించి రాష్ట్ర ప్రభుత్వం నిమ్మాత్రం పట్టించుకోవడంలేదని వీరు విమర్శిస్తున్నారు.

(ఇంకా వుంది)

—కుడుపూడి నాగేశ్వరరావు

ఫైనాన్స్ కార్పొరేషన్ ఆర్థిక సహాయాలు

జమ్మలమడుగు, అక్టోబరు 18 : గత నెలలో ఒక్కొక్కటి 1 లక్ష 58 వేల రూపాయలు విలువచేసే నాలుగు అర్విన్ నిస్సాన్ రేస్టార్ వాహనాలను మైనారిటీ అభ్యర్థులకు పంపిణీచేయడం జరిగిందని కడపజిల్లా ఎ. పి. స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ వి. ఆంజనేయులు జమ్మలమడుగులో తెలియజేశారు.

కడప రాయలసీమ గ్రామీణ బ్యాంక్ ఒకరికి, యూనియన్ బ్యాంక్ ఒకరికి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ యిద్దరికి ఋణాలు మంజూరుచేసినట్లు తమ సంస్థ ఒక్కొక్కరికి 40 వేల రూపాయలు మార్జిన్ మనీగా సమకూర్చినట్లు యీ నెలలో యింకా యిద్దరు అభ్యర్థులకు వాహనాలను కేటాయించనున్నట్లుఆయన తెలియజేశారు. ఇంతవరకు దారిద్ర్య నిర్మూలన పథకంక్రింద కడప జిల్లాలో నూరుమందికి సుమారు 3 లక్షల రూపాయల మేరకు వివిధ బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించినట్లు, యింకా వందకు పైగా దరఖాస్తులు పరిశీలనలో నున్నట్లు. ముద్దనూరు సిండికేట్ బ్యాంక్ 26 మందికి సుమారు లక్ష రూపాయల మేరకు ఋణాలను మంజూరు చేసినట్లు శ్రీ ఆంజనేయులు తెలియజేశారు.

సింహాద్రిపురం సిండికేట్ బ్యాంకు ద్వారా "డాక్రా" పథకం క్రింద 13 మంది ముస్లిం మహిళలకు ఒక్కొక్కరికి 3 వేల రూపాయల వంతున బీడీ పరిశ్రమకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, తమ సంస్థ ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల వంతున మార్జిన్‌మనీ సమకూర్చిందని, సబ్సిడీ విడుదలకు డి.ఆర్.డి.ఎ.కు వ్రాయడం జరిగిందని ఆయన తెలియజేశారు. కాగా జమ్మలమడుగు సిండికేట్ బ్యాంకు నిర్దేశించిన లక్ష్యం కన్నా ఎక్కువగా 30 మంది అభ్యర్థులకు లక్ష రూపాయల మేరకు ఋణాలు మంజూరుచేసి విడుదల చేయడం కూడా జరిగిందని శ్రీ వి. ఆంజయులు తెలియజేశారు.

"రౌడీ నెంబర్ 1" రికార్డింగ్ ప్రారంభోత్సవం రోజున ఎస్. ఎస్. రవిచంద్ర, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, రాజ్-కోటి, కె.వి.వి. సత్యనారాయణ. వేటూరి, కృష్ణ

బాలకృష్ణులు కలిసిన శుభసంభవం

ప్రముఖ కథానాయకుడు కృష్ణ... ప్రసిద్ధ గాయకుడు బాలు ఈ విజయదశమి రోజున మళ్ళీ ఏకంఅయ్యారు. విధి ఈ యిద్దరినీ యిరవై రెండు మాసాలు విడదీసింది. "పల్నాటి సింహం" చిత్రం తరువాత కృష్ణగారికి మరో గాయకుడు పాడిన నిజం అందరికీ తెలిసిందే.

సౌదామిని క్రియేషన్స్ నిర్మిస్తున్న "రౌడీనెంబర్ వన్" చిత్రంలో కృష్ణగారికి శ్రీ బాలు పాడాలి అని పట్టుబట్టిన శ్రీ వేటూరి, రాజ్-కోటి, శ్రీ సత్యనారాయణ కృషి ఫలించింది.

సినిమా వార్తలు

కృష్ణగారు, బాలుగారు పాడడానికి వమ్మతించడం, పరిశ్రమలో ప్రతి వొక్కరికీ ఆనందదాయకమే. ఇద్దరు సహృదయులు కలవడానికి దోహదపడ్డ సౌదామిని క్రియేషన్స్‌ను అభినందించి తీరాలి.

ఈ చిత్రంలో కృష్ణ, రాధ, "ఊర్వశి" శారద, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్,వై .విజయ,గొల్లపూడి ముఖ్య తారాగణం.

సాంకేతికవర్గం

పటమురి ద్రదర్శ, రాజ-కోటి, రమ, తారక రమురామ్, గాడినత్యం, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు.

దర్శకత్వం-రవిచంద్ర ఎస్. ఎస్., నిర్మాత- కె. వి. వి. సత్యనారాయణ, సహనిర్మాత-కె. నాగేశ్వరరావు.

— శ్రీనివాస్

కోసిగి మండలంలో సామాజిక అడవుల పెంపకం

ఆదోని, సెప్టెంబరు 18 : కోసిగి మండలంలో వివిధ పథకాల క్రింద సామాజిక అడవుల పెంపకానికి గాను రు. 66 వేలు ఖర్చు చేయడం జరిగిందని యం. డి. వో శ్రీ యు. కరెన్న చెప్పారు. యన్. ఆర్. ఈ. పి. క్రింద 2.8 కి. మీ పొడువున చెంగల్. టి. బి. పి కాలువ గట్టున రు. 8,528 ఖర్చుతో మొక్కలు నాటినట్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో 460 మొక్కలు నాటినట్లు అందుకు రు. 2265 ఖర్చు చేసినట్లు, బ్లాకు ప్లాంటేషన్ ప్రోగ్రాం క్రింద యూకలిప్టస్, పోంగ్మా మొక్కలు రు. 2284 ఖర్చుతో నాటినట్లు, ఆర్. యస్ ఈ. జి. పి పథకం క్రింద పాతమాదు గ్రామంలో 5 ఎకరాల్లో రు. 4537 ఖర్చుతో మామిడి మొక్కల పెంపకం, టి. పి. ఏ. పి క్రింద కందుకూరు గ్రామంలో సుమారు 5 ఎకరాలలో పపాటా మొక్కలు రు. 21,581 ఖర్చుతో పెంచుతున్నట్లు ఆయన చెప్పారు.

కందుకూరు గ్రామంలో 10 ఎకరాల్లో యన్.ఆర్.ఈ.పి. క్రింద మామిడి మొక్కలు, పాతమాదు గ్రామంలోని 5 ఎకరాల్లో మామిడి, కందుకూరు గ్రామములో 15 ఎకరాల్లో మామిడి, పెంపకం జరుగుతుందని, వాటివలన వచ్చే ఆదాయం ఆ గ్రామ పంచాయతీలకు చెందుతుందని ఆయన చెప్పారు.

తోట పెంపకం క్రింద మామిడి, పపాయా, నిమ్మ చెట్ల పెంపకం రు. 26 వేల ఖర్చుతో 20 ఎకరాల్లో చేపట్టబడ్డాయని, దానిద్వారా కోసిగి, వందగల్లు గ్రామాన్ని చెందిన 20 కుటుంబాలవారికి మేలు కలుగుతుందని యం.డి.వో తెలిపారు.

చింతకుంట, దొడ్డి, చిరతనగల్లు, కందుకూరు,తుంబిగనూరు,కోసిగి బి.ఆర్ జి. పి. క్రింద ఎంపిక చేయబడిందని, 127 లబ్ధిదారులను గుర్తించబడినట్లు తెలిపారు. వీరికి చిన్ననీటి వనరులు చేపట్టడానికి రు. 6.95 లక్షలు ఆర్థికసహాయం చేయడం జరుగుతుందని, తద్వారా మోటార్లు అయిల్ ఇంజన్లు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులలో 70 యస్.సి.లు, 37 చిన్న సన్న రైతులున్నట్లు తెలిపారు. మొత్తం ఖర్చులో రు. 1.92 లక్షలు సబ్సిడీ, రు. 1.03 మార్జిన్‌మని, రు. 4 లక్షలుఅప్పు భాగమని చెప్పారు. ఈ సంవత్సరం రు. 8 లక్షలతో 100 ఇండ్లు నిర్మాణం చేపట్టుతున్నట్లు, ఇంచందగల్లు, సజ్జం గూడెం చిరతనగల్లులో నిర్మిస్తారని, లబ్ధిదారులలో 60 బి.సి.లు, 40 యస్. సి, లని తెలిపారు. 1986-87లో 65 ఇండ్లు కోసిగి, దొడ్డిగ్రామంలో నిర్మించడం, జరుగుతుందని. ఈ సవంబరులో ఇండ్లు పూర్తికాగవలని యం. డి. వో. శ్రీ యు. కరెన్న చెప్పారు.

కాలం మీరిన మందులు : డాక్టరు వివరణ

ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో వికాంప్లెక్సు ఇంజక్షను తర్వాత యస్. సి.టి. మాత్రలు లీసుకోగానే కడుపులో త్రిప్పుతున్నట్లు కొద్దినేపు స్పృహ కోల్పోవడం జరిగిందని గడువు మీరిన మందులు ఇవ్వడంతో ఇలా జరిగిందని కర్నూలు జిల్లా భారతీయ జనత యువ మోర్చాకార్యదర్శి శ్రీ దేశాయిచంద్రన్న ఆరోపించారు. అంతేకాక రోగులకు మందులు వాని ఇచ్చి బయట కొనుక్కోమంటూన్నారనీ రోగులకు రోజు ఇంజక్షన్లు ఇచ్చి సూది మొద్దుపారిపోయివున్నా అదే వాడుతూన్నారని. క్రుచ్చినపుడు ఒక్కొక్కసారి రక్తం కూడా వస్తూన్నదని శ్రీ చంద్రన్న ఆరోపించాడు.

ఈ విషయం ఆస్పత్రి డాక్టర్లను విచారించగా, ఆస్పత్రిలో కాలంమీరిన మందులు ఏవీ లేవని, కొన్ని మందులకు గడువులేదని, సామాన్యంగా యన్. పి. టి. మాత్రలు తీసుకొన్న కడుపులో వికారం కలగడం సహజమన్నారు. ఆస్పత్రిలో వుండే మందులు రోగులకు ఇవ్వడం జరుగుతూందని లేనివి బయట నుండి తీసుకొని రావాలని చెప్పడం జరుగుతూందని డాక్టరు వివరించారు. ఇంజక్షను సూదులు మొద్దుబారినట్లు తమ దృష్టికి రాలేదని, సూదివి తరచుగ మార్చుటకు హామీ ఇచ్చారు. లేనిపోని ఆరోపణలు చేయడం వల్ల డాక్టర్లు తమ నిరసన తెలిపారు.

జమ్మలమడుగు విద్యార్థినుల శ్రమదానం

జమ్మలమడుగు, అక్టోబరు 18 : జమ్మలమడుగు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల యిటీవల మైలవరం గ్రామంలో యన్. యస్. యస్. శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో 47 మంది కాలేజి విద్యార్థినులు పాల్గొని చెట్లు నాటడం, గ్రామీణ ప్రజలకు పరిసరాల శుభ్రత, కుటుంబ సంక్షేమ ముఖ్యమైన విషయాలు వివరించడమే కాకుండా, గర్భిణీ స్త్రీలకు బలవర్ధక్‌పు మందులు, టాబ్లెట్లను కూడా పంపిణీ చేశారు.

జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. పంపెన్న శిబిరాన్ని ప్రారంభించారు. జమ్మలమడుగు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ టి. క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథి గా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. మైలవరం మండల అభివృద్ధి అధికారి శ్రీ కె. రామక్రిష్ణయ్య ప్రసంగించారు. మైలవరం కార్యక్రమాలు యన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి సన్యాసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.

"కరువు నివారణ పనులు: మండలాధ్యక్షుని విజ్ఞప్తి

అస్పరి మండలంలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని, కరువు నివారణ పనులు చేపట్టి కూలీలు, కార్మికులకు జీవనాధారం కల్గించాలని అస్పరి మండలాధ్యక్షులు శ్రీ ఉద్దేపాటి గోవిందప్ప ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారంనాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయనమాట్లాడుతూ,రు.5లక్షల వ్యయంతో 12 రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని తద్వారా 600 కుటుంబాలకు మేలు కలుగుతుందన్నారు.

1986-87 లో ఐ. ఆర్. డి. పి. అమలు చేసిన యాటకట్ల, చెడుమాన్ దొడ్డి, చిన్నహోతూరు, జొహరాపురం బలపనూరుగ్రామాలను సమీక్షించడం జరిగింది. ఈ సంవత్సరం ఐ. ఆర్. డి. పి.కి ఆస్పరి, ముతుకూరు, డి. కోటకొండ, యాటకట్ల గ్రామాలు ఎంపిక చేసినట్లు అందుకు 100 బెనిఫిషరీస్‌ను గుర్తించినట్లు ఆయన చెప్పారు. వివిధ గ్రామాలలో పథకాలు అమలు చేసేటప్పుడు లబ్ధిదారుల పేర్లను సర్పంచులకు తెలుపాలని సర్పంచులకోరారు. ప్రభుత్వం మ్యాచింగుగ్రాంట్సు విడుదల చేసిందని అందుకుగాను స్కూలుబిల్డింగులు, పంచాయతీ భవనాలు, రోడ్లనిర్మాణం, మురుగు కాల్వలు యన్.సి. కాలనీలో చేపట్టాలని సర్పంచులను ఆయన కోరారు.

టి. బి. పి. రిజర్వాయరులో 53 టి.యం.సి.ల నీరు

టి. బి. పి. రిజర్వాయరులో నీటిమట్టం నేటికి 53 టి.యం.సి. వుంది ప్రస్తుతం దిగువకాలువకు రోజుకు 610 క్యూసెక్కులనీరు సరఫరా అవుతున్నందున ఐదిప్ పంటలకు ఇబ్బందిలేదని ఆదోని టి.బి.పి. డివిజను ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ గోపాలయ్య చెప్పారు. అయితే ప్రస్తుతం రిజర్వాయరు నీరు రబీకి పిమాత్రం సరిపోదు. రబీలో దిగువ కాలువ క్రింద 66 వేల ఎకరాల ఆయకట్టు వుంది. రబీకి 11 టి.యం.సి.ల నీరు అవసరం ఉంది. అయితే రిజర్వాయరు పరిస్థితి చూస్తేచూరో 60 టి. యం.సి వరకు నీరు తప్పేగాని రబీకి పూర్తిగా నీరుండదు. లేదంటే కనీసం 30 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు సరఫరాచేయడం అవమానమే. రబీపంట విషయం నవంబరులో నీటి సరఫరా ఆలోచన చేయడం జరుగుతుందని శ్రీ గోపాలయ్య తెలిపారు. (కం)

అధికారుల ఉదాసీన వైఖరి

జోగిపేట, అక్టోబరు 18 : రాష్ట్ర ప్రభుత్వాన్ని, గృహ నిర్మాణ సంస్థను నమ్మి ఇండ్ల కోసం డబ్బు చెల్లించిన జోగిపేటలోని లబ్ధిదారులుఅయోమయంలో పడ్డారు. జోగిపేటలో 125 ఇళ్ళ నిర్మాణానికి గృహనిర్మాణ సంస్థ 1979 మార్చిలో నిర్ణయించి, వీటిలో ఎం.ఐ.జి 20. ఎల్. ఐ. జి 64, ఇడబ్ల్యు ఎస్. 41 ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించేరు. ఈ మేరకు ఎనిమిది ఎకరాల స్థలాన్ని అప్పటి తహసీల్దారు కేటాయించారు.

ఈ ఇళ్ళ కోసం ఎందరో దరఖాస్తు చేసుకోగా, 1982లో పంచాయతీ సమితి భవనంలో అధికార, అనధికారుల సమక్షంలో డ్రా తీసి పొందినవారికి ఇళ్ళు త్వరగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం 54 వేల రూపాయలు చెల్లించవలసిన ఎం.ఐ.జి ఇంటికి 16,200 రూపాయలు, 25 వేలరూపాయలు చెల్లించవలసిన ఎల్.ఐ.జి ఇంటికి ఏడువేల ఐదొందల రూపాయలను, పద్దెనిమిదివేలచెల్లించవలసిన ఇడబ్ల్యుఎస్ ఇంటికి 5,400 రూపాయల చొప్పున లబ్ధిదారుల నుండి డిపాజిట్లు గృహనిర్మాణ సంస్థవారు స్వీకరించారు.

అధికారుల మాటలనమ్మి ఇళ్ళు త్వరగానే వస్తాయి కదా అని ఆశించిన కొందరైతే మొదట్లోనే సగం డబ్బుకూడ చెల్లించారు. ఐదేళ్ళు గడిచినా ఆ ఇళ్ళు అతి గతి లేకుండా పోయాయి. కొన్నింటికి తళుపులు ఏర్పాటు చేసినా మరి కొన్నింటికి ఇంకా ఏర్పాటు చేయవలసి ఉంది. ఏర్పాటు చేసిన తలుపులైనా తన్నితే పడిపోయే స్థితిలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అసంపూర్తిగా ఉన్న ఈ ఇళ్ళకు ఇటీవలనే కలర్ వేశారు.

ఇళ్ళ నిర్మాణంలో నాణ్యత లోపించిన సిమెంట్‌వాడినందుకనికొన్నింటికి పగుళ్ళు అగుపిస్తున్నాయి. వీటి కిటికీలకు వేసిన జాలీల నాణ్యత కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఈ ఇళ్ళ కాలనీలో విద్యుత్ ఏర్పాటు చేయాల్సిఉంది.

ఇలాంటి పరిస్థితిలోనున్న ఇళ్ళను చూసి లబ్ధిదారులు భయపడుతుంటే బకాయి ఉన్నదబ్బును వెంటనే చెల్లించకపోతే ఇళ్ళను క్యాన్సిల్ చేస్తామని నోటీసుల ద్వారా బెదిరించారు.ఎలాగోలా సగం వరకు చెల్లించాం కదా అని ఇక బకాయి ఉన్న కొంతమొత్తాన్ని గత పిబ్రవరికో చెల్లించాడు. మంచినీటికోసం ప్రత్యేకంగా బోర్ వేసి, రిజర్వాయర్ ఏర్పాటుచేస్తామనిచెప్పి, ఒక్కోలబ్ధిదారుని నుండి గత పిబ్రవరిలోనే ఆరేసి వందల రూపాయలచొప్పున గృహనిర్మాణ సంస్థ అధికారులు వసూలుచేశారు. శాస్త్రవిజ్ఞానం పోయోక మాకు అప్పగిస్తారేమోనని ఆవేదెంపొందుతున్న ప్రస్తుత పరిస్థితులలో దనతో కుమిలిపోతూ జోగిపేటలబ్ధిదారులు మూఢనమ్మకం, మూర్ఖత్వం మూర్తీభవ తెల్పారు. (కం)

వినిన గృహనిర్మాణసంస్థ నిజామాబాద్ అధికారుల కాలనీలో బోరింగ్ వేయడానికి తంత్రాలతో చూసించి రెండుసార్లు వేసినా నీరురాలేదు. దాంతో అధికారులు నిజామాబాద్ తిరుగుముఖంపట్టి పోయారు.

ఇంతవరకు కన్పించలేదని లబ్ధిదారులు తెల్పారు. మంచినీటి సమస్య సమస్యగానే మిగిలింది.

గృహనిర్మాణసంస్థ అధికారులు ఉదాసీన వైఖరికి లబ్ధిదారులు అనేక అవస్థలు పాలవుతున్నారు. కట్టినఇళ్ళు కూలిపోయాక మాకు అప్పగిస్తారేమోనని ఆవేదెంపొందుతున్న ప్రస్తుత పరిస్థితులలో దనతో కుమిలిపోతూ జోగిపేటలబ్ధిదారులు మూఢనమ్మకం, మూర్ఖత్వం మూర్తీభవ తెల్పారు. (కం)

కర్నూలు జేసీస్ ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జేసీస్ అధ్యక్షుడు శ్రీ బుచ్చన్న, మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ప్రతాపరెడ్డి

కళ్యాణవేదిక

వధూవరుల సమాచారము ఉచితంగా
ప్రతి బుధవారం ప్రకటిస్తాము.
సమాచారం పంపేవారు
ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

★ వధువు / వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అచ్చులో 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
★ వధువు / వరుల తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చే సమాచారము వాస్తవమని, ఎవరికీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
★ సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగా వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వాటికి సంబంధించిన వారికి నెల రోజుల లోపు పంపడం జరుగుతుంది.
★ ఈ శీర్షికను కులమత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును.
★ అందిన సమాచారము ప్రతి బుధవారం అవి అందిన వరుసక్రమంలో ప్రకటించబడుతుంది. వీటిని తిప్పి పంపే ప్రసక్తి లేదు. కావున స్వంత అడ్రసు గల కవర్లు లేదా స్టాంపులు జతపర్చకూడదు.
★ ప్రకటనకు ఏవైనా అనర్హమైనదిగా తోచినపుడు వాటిని వెయ్యకుండా ఆపు చేసే హక్కు పత్రికకు వుంటుంది.
★ ఇతర విధములైన ఉత్తర ప్రత్యుత్తరములకు అవకాశం లేదు. ఫోటోలు పంపకూడదు.
★ సమాచారము పంపేవారు ఈ దిగువ కూపను పూర్తి చేసి, స్థానిక ఏజెంటుచే సంతకం చేయించి పంపాలి. కూపను జతపర్చనియెడల పరిశీలించబడవు.
★ కళ్యాణ వేదిక శీర్షిక ద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల ఫోటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము. ఏ తేదీన ప్రకటన పడినది తెలియజేస్తూ ఫోటోలు జతపర్చి "కళ్యాణ వేదిక ఫోటో ప్రచురణార్థం" అని వ్రాసి పంపవలెను.

కళ్యాణ వేదిక ఉచిత సమాచార కూపను

పేరు . . . . . .
చిరునామా . . . . . .
. . . . . పిన్‌కోడ్ . . . . . .
స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటు సంతకం .....

దినఫలం

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. ఆశ్వయుజ మాస బ. ద్వాదశి సోమవారం.

1987 వ సం. అక్టోబరు 19 : సోమవారం. బ. ద్వాదశి: రా. 9-32 పూ.వ : రా. 10-44, శేషవర్జ్యం : 7-02 వరకు.

1987వ సం. అక్టోబరు 20 : మంగళవారం బ. త్రయోదశి : రా. 10-37 ఉ.వ రా: 12-21వర్జ్యం: ఉ॥ 6-25 మొదలు 8-07 వరకు.

19-10-1987 సోమవారం
శకసం.1909-ఆశ్వయుజం-27

మేషం: దన వసతికి అస్కారం. విద్యార్థులకు ఆటపాటలకు అనుకూలం. శుభ సంబంధమైన వ్యవహారాలు ఉంటాయి. సుప్రసిద్ధుల సాహచర్యమున్నది.

వృషభం: గ్రహించండి మేలైన దినం. మాటకు అధిక ఆదరణం, సభా గౌరవం. పత్రికా గౌరవాదులకు అనుకూల దినం. దినఫలం గ్రహించడం మేలే గదా!

మిథునం: పత్రికా ముఖంగావచ్చిన దినఫలం గ్రహించి, అలా నడచుకోవటం శ్రేయస్కరం. ధనాదాయమున్నది. సజ్జన సాంగత్యమున్నది. ఆరోగ్యాభివృద్ధి.

కర్కాటకం: నూతన వ్యక్తుల సహచర్యం లభ్యం. వృత్తియందు అనుకూల దినం. విద్యల పెంపునకు క్రమించగలుగుతాడు. గ్రహించండి.

సింహం: ధన వసతికి అస్కారమున్నది. అధిక వసతి గల దినం. సుఖ శాంతులకు అనుకూలం. నూతన వ్యక్తుల సహాయమున్నది. రాజకీయంగా మేలున్నది.

కన్య: సుఖ శాంతులున్నాయి. ఆదాయమున్నది. వ్యవహార విజయమున్నది. రాజకీయంగా మేలున్నది. క్రమించండి.

తుల: అనుకూల మిత్రులు చేడతాడు. ఆదాయమున్నది. వ్యాపారానుకూలత గల దినం. విశిష్ట వ్యక్తుల సహాయమున్నది. సభామర్యాదకు అస్కారమున్నది.

వృశ్చికం: డబ్బు సు గూర్చిన యత్నాలు సానుకూలం, యత్నించండి వాహన యత్నం కూడా సానుకూలం కాగలదు. ఆరోగ్యాభివృద్ధికి ఎలాంటి లోపం లేదు.

ధనుస్సు: రాజకీయవాదులకు మేలైన దినం. శుభం జరుగవచ్చు. యత్న కార్యసిద్ధి. సుఖశాంతులున్నాయి. ఆరోగ్యంలో ఎలాంటి మార్పు రాదు. మేలైన దినం.

మకరం: నూతన వ్యక్తుల పరిచయమున్నది.రాజకీయంగా క్రమించేవారికి అనుకూలం. వాహన యత్నం చేసాడు గదా! మేలే. స్థితియందు మేలున్నది. క్రమం చేసిన యత్నాలు ఫలిస్తాయి.

కుంభం: రాజకీయవాదులకు మేలైన దినం. సుఖ శాంతులున్నాయి. ప్రజా గౌరవమున్నది, ప్రసిద్ధుల సాంగత్యమున్నది. అన్ని రంగాలలో మేలే. ఇంట శుభంజరుగుటకు అనుకూలదినం.

మీనం: నూతన మిత్ర సమాగమం, వ్యాపార లాభం, సభా గౌరవం,కొందరకు పత్రికాగౌరవాదులకు అస్కారం. ఏదో వ్యవహారం అనుకూలం కావిది ఈనాడు సానుకూలం కానున్నది. యత్నించండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్ర

అనంతపురంజిల్లా సహకార సంఘాల ఎన్నికలు

అనంతపురం, అక్టోబరు 18 : అనంతపురంజిల్లాలోనిపలు క్రింది సహకారసంఘాలకు ఎన్నికలకార్యక్రమాన్ని ప్రకటించాడు. ఆయా సొసైటీలకు పేర్లతో అధికారిగా ఈ క్రింది వారిని నియమిస్తూ అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ వి. ధన్కర్ ఉత్తర్వులు జారీ చేశాడు.

ముదిగుబ్బ పన్నెండుస్థాయి సహకార సంఘం: శ్రీ ఎన్. పద్మారెడ్డి, కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు, డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసు, హిందూపురం, ఎన్నికజరిగే ప్రదేశం: సొసైటీగోదాము దాలేటి సెంటరు దాచేస్థలం: ముదిగుబ్బ పోలీస్ స్టేషన్. తంపర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం: శ్రీ టి. నరసరాజారావు, కోఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రారు, డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసు, హిందూపురం ఎన్నిక జరిగే ప్రదేశం: డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసు, హిందూపురం పట్లలెక్కింపు కేంద్రం: ఎం. డి. ఎం. హైస్కూలు, హిందూపురం, దాలేటి దాచేస్థలం: సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, హిందూపురం, రనేకల్ రూరల్ బాంక్: శ్రీ జి.రాజ మోహన్, కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసు, ధర్మవరం ఎన్నిక జరిగే ప్రదేశం రనేకల్ రూరల్‌బాంక్ గోదాము, ఎలక్షన్ పెట్టెలు దాచేస్థలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, రనేకల్,

గడేకల్లు ఉన్నత స్థాయి సహకార సంఘం: శ్రీ ఆర్. వెంకటరెడ్డి, కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు, డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసు, అనంతపురం ఎన్నిక జరిగే ప్రదేశం. ఉరవకొండ మండల రెవెన్యూ కార్యాలయం ఎలక్షన్ పెట్టెలు దాచేస్థలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, ఉరవకొండ.

ఈ పై సంఘాన్నింటికీ ఎన్నికల కార్యక్రమం ఈ క్రింది విధంగా ఉంటుంది. ఎన్నికల నోటీసు ప్రకటన అక్టోబర్ 20 నామినేషన్ల, స్వీకరణకు పరిగణపు అక్టోబర్ 29 నామినేషన్ల పరిశీలనఅక్టోబర్ 30. ఉపసంహరణకు గడువు అక్టోబర్ 31 పోలింగ్ తేదీ: నవంబర్ 15 ఓట్లలెక్కింపు నవంబరు 16, ఉపాధ్యక్షుని ఎన్నిక: నవంబర్ 17. (వి)

బ్లాక్ మార్కెట్‌లో ఒరిస్సా బియ్యం

కాశీపూర్, అక్టోబరు 18 : ఒరిస్సాలో చౌకధరా డిపోల్లో పైవేటు వ్యక్తులలో లాలూచీడి పేద ప్రజలకు చెందవలసిన బియ్యాన్ని బాగా ఎత్తున నల్ల బజారుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. కోరాపుట్ జిల్లా కాశీపూర్ సమితిలో రేషన్‌కార్డులు మీద తమకు బియ్యం దొరకడంలేదనీ, అయితే న్యాయంగా తమకు దక్కవలసిన బియ్యం బయట మార్కెట్‌లో కిలో 3 రూపాయలనుంచి నాలుగున్నర దాకా అమ్ముడవుతోందనీ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కార్డులు లేక పోయిన పలుకుబడి గల వ్యక్తులు భూకడిపోల్లో 30 కేజీల బియ్యం పంపాదించుకుని బ్లాక్‌లో అమ్ముకుంటున్నట్లు టిక్రీ గ్రామ వాసులు అరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో చౌక డిపో డీలర్లు కూడా వాటా ఉన్నట్లు వారు తెలియజేశారు. అసలు మార్కెట్‌లో దొరికే బియ్యం అంతా చౌక డిపోల నుంచి అక్రమంగా తరలిస్తున్నదేనని విశ్వసనీయ వర్గాల వారు తెలియజేస్తున్నారు.

పౌర సరఫరాల శాఖ అధికారులు కొందరు డీలర్లతో కుమ్మక్కయ్యే అవకాశాలు లేకపోలేదనీ, అయితే కాశీపూర్ సమితిలోని చాలా చౌక దరల దుకాణాలలో ధాన్యం పంపిణీని మెరుగు పరిచే చర్యలు తీసుకున్నామనీ రాయగడ అధికారులు తెలియజేశారు. టిక్రీలేదా కాశీపూర్ డిపోల్లో అమ్మకానికి అధికారుల దగ్గర ధాన్యం కోటా తెచ్చుకునేటప్పుడు, మార్గ మధ్యంలో డీలరు అందులో 30 శాతం బ్లాక్ మార్కెట్‌కు తరలించి ఉండవచ్చునని అధికారులు చెబుతున్నారు. ఇటువంటి అక్రమాలు అరికట్టడానికే చౌక డిపోలకు డ్రాక్టర్ల ద్వారా సరాసరి ధాన్యం చేరవేసే చర్యలు తీసుకుంటున్నామని వారు తెలియజేశారు.

ప్రధాని వెళ్ళాక పని బంద్

పోయిన నెలాఖరులో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి పర్యటిస్తున్న సందర్భంగా టిక్రీ – కుచాయిపదార్ మార్గంలో 12 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం గ్రామీణ ఉపాధి కల్పన పథకం క్రింద చేపట్టారనీ, అయితే ప్రధాని పర్యటించి వెళ్ళాక ఈ పని అగిపోయిందనీ సర్పంచ్ ఒకరు తెలియజేశారు.

టి. కృష్ణ చలన చిత్రోత్సవం

హైదరాబాదు, అక్టోబరు 18 : ప్రముఖశీల యువసందేశ దర్శకుడు కీ॥శే॥ టి.కృష్ణ ప్రథమవర్ధంతిపురస్కరించుకొని ఆయన దర్శకత్వం వహించిన "నేటిభారతం" వందేమాతరం దేవాలయం, దేశంలోదొంగలుపద్దారు, తేనటిపాటలు, ప్రతిఘటనచిత్రాలను ఈనెల 18నుండి 22వరకు ఉదయం అబిడ్స్‌లో ఒడియన్ సినిమాథియేటర్‌లోనిజయలక్ష్మి స్మారకట్రస్టు ఆధ్వర్యాన ప్రదర్శిస్తున్నట్టు

'సంఘం' కార్యకర్తలపై అర్ధరాత్రి దాడులు

హైదరాబాద్, అక్టోబరు 18 : మహబూబ్‌నగర్‌జిల్లా గోపాల్‌పేట మండల గ్రామంపై గోపాల్‌పేట ఎస్.ఐ. అర్ధరాత్రి దాడులు జరపడాన్ని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఖండించింది.

గోపాల్‌పేట, వాగర్ కర్నూల్ మండలాల్లో గ్రామీణ పేదల సంఘంగా పనిచేస్తోంది. వీరి కార్యకలాపాలను అణచివెయ్యడానికే ఈ అర్ధరాత్రి దాడులు. శ్రీ మహబూబ్ ఇంటిపై జరిపిన ఇంటిలోని వ్యాని లయపెట్టాడు. సంఘం కార్యకర్తలయిన శ్రీ స్వామిరెడ్డి (వనపట్ల) శ్రీ అంజన్ రెడ్డి (మద్దమాడు) శ్రీ వెంకయ్య (గుంటకోడూరు)లను 4రోజులక్రితం నాగర్ కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. లాకప్‌లో వారిని కొట్టారని ఓ.పి.డి.ఆర్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ ఆర్.వి.కె. సత్యనారాయణన్ తెలిపాడు. అర్ధరాత్రి దాడులు, అక్రమ అరెస్టులు అక్రమ లాకప్పులు వెంటనే ఆపాలని మహబూబ్‌నగర్ పోలీసులకు ప్రభుత్వం ఆదేశించాలని ఓపిడిఆర్ విజ్ఞప్తి చేసింది

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అటవీ శాఖ

అటవీ నేరము సంఖ్య 17/87-88

ఆంధ్రప్రదేశ్ అటవీచట్టము 1967 సెక్షన్ 44 (2-బి) ననుసరించి జారీ చేయబడిన నోటీసు:

లారీ నెం. ఏ.పి.వి.4487 నెంబరుగల లారీని శ్రీ గంధం చెక్కలతో, పట్టం నేరకు సంబంధించిన 16 పెట్టెల యంత్ర పరికరముల బాటువారా, చేస్తుండగా/రవాణాలో వుండగా 16-6-87న పట్టుబడినవి, పైవాటితోబాటు ముగ్గురు ముద్దాయిలు కూడా అరెస్టు చేయబడి, కర్నూలు స్పెషల్ జ్యూడిషియల్ కోర్టుకు తరలించి పెషస్ట్రేటువారి ముందు జ్యూడిషియల్ కస్టడి నిమిత్తమై హాజరు పర్చబడినారు.

పట్టుబడిన లారీ మోటారు వాహనాన్ని కర్నూలు అటవీ రేంజి అధికారి గారు 17-6-87న తదుపరి దర్యాప్తై అటవీ శాఖాధికారి (డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు) కర్నూలు అటవీ విభాగము, మరియు ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టము 1967 సెక్షన్ 44 క్రింద అధికారము ఇవ్వబడిన అధికారి కర్నూలు వారి యెదుట హాజరు పర్చినారు.

ఇందు మూలముగా ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టము 1967 సెక్షన్ 44 (2-బి) క్రింద పై పట్టుబడిన లారీ మోటారు వాహనం (Shizares) నందలమున్న ఏ ఒక్కరికి గాని, అందరికి గాని నోటీసు జారీచేయనగా, పై పట్టుబడిన లారీలు అనగా లారీనెం. PBV 4487, శ్రీగంధము కొయ్యలు, యంత్ర పరికరములున్న చెక్క పెట్టెలు, కర్నూలు అటవీవిభాగము డి.ఓ.నెం. 17/87-88 క్రింద ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టము 1967 సెక్షన్ 32వ అంధ్రప్ర॥ అటవీ చట్టము 1967 సెక్షన్ 29 క్రింద చేయబడిన ఆంధ్రప్రదేశ్ ఎగుమతి దస్తావేజు, శ్రీ గంధం, కలప రవాణా చట్టము 1969 లోని 3వ నిబంధన, మరియు ఆంధ్రప్రదేశ్ శ్రీ గంధం స్వాధీనపరచు నిబంధనలు 1969-నేరములో స్వాధీనపర్చు కోర్నవిగా నమోదు అయినవి. కనుక ఈ నోటీసు ప్రకటించబడిన 10 (పది) దినములోగా పై స్వాధీన పర్చుకొనబడిన వాటిని ఏ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరం చేయరాదో లేక ఇతర ప్రాధాన్యత తీసుకొనరాదో ప్రాథమికముగా తెల్పుకొనవలెను.

పై నేరములో అరెస్టు కాబడిన వ్యక్తులు వాడు యిచ్చిన వివరముల ప్రకారం క్రింది విధంగా వున్నవి.

1) అమర్‌జీత్‌సింగ్ తండ్రి హైదర్‌సింగ్, ఇంటి నెం. 435 నలాగడ్ (గ్రామం) సోలన్ జిల్లా, పంజాబ్ రాష్ట్రము.
2) హర్‌జీత్‌సింగ్ తండ్రి హర్‌బన్‌సింగ్, ఇంటి నెం. 99 సురీదేవ బహదూర్‌నగర్, సంగ్రూర్ (గ్రా) సంగ్రూర్ (జిల్లా)
3) ప్రేమ్‌సింగ్ తండ్రి పూరాసింగ్, గోగర్‌పూరా (గ్రా) భోపాల్ జిల్లా మధ్యప్రదేశ్.

లారీ నెం. ఏ. పి. వి. 4487 ఇతర స్వాధీన పర్చుకొనబడిన వస్తువులోపాటు పై వారినుండి స్వాధీనపర్చుకోబడినందున ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టము 1967 సెక్షన్ 44 పనుస్సంధి, పై వారికి 17-6-87ననే వారికితగిన సమయమిస్తూ నోటీసు జారీచేయబడినది. కాని ఇంతవరకు వాడు ఎటువంటి ప్రాథమికమైన అర్జీలు దాఖలు చేయలేదు. 15-9-87న దేశమంతటా ఇంగ్లీషు వార్తా పత్రికలలో వివరములతో సహా నోటీసు జారీ చేయబడినవనీ, వాడు ఎటువంటి అర్జీదాఖలు చేయలేదు. పై వారికిని మరియు లారీలో దొరికిన వస్తువులు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ప్రకారంవున్న లారీ యజమాని అయిన శ్రీ అంపర్‌కాష్ తండ్రి దేవానింగ్, రాజోపురాకు ఇవ్వబడిన రిజిష్టరు నోటీసులు అమర్‌జీత్ సింగ్‌కప్పు, మిగిలిన వారికి జారీ కాదుండా తిరిగి వచ్చినవి. (13-10-87 నాటికి) ఇంత వరకు ఎవ్వరూ ఎలాంటి అర్జీ దాఖలు చేసికొనలేదు.

కనుక పై వారికినీ, పట్టుబడి జప్తులోవున్న వస్తువుల విషయంలో సంబంధమున్న మిగిలిన ఏ ఒక్కరికిని, అందరికిని ఇది ఆఖరినోటీసుగా భావించి, పట్టుబడి జప్తులోవున్న క్రింది జాబితా, అటవీ నేరమునకు సంబంధము వున్నందువల్ల, ఏం ప్రభుత్వ పరం లేక ఇతరత్రా చేయరాదో ఈ నోటీసు మొదటిసారిగా ప్రకటించబడిన 10 దినములోగా, ప్రాథమికంగాకాని, స్వయంగాకాని తెలియపర్చుకున్న పెంటనే తదుపరి చర్యలు తీసుకొనబడును. అందరూ ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను.

పట్టుబడి, జప్తులోవున్న వస్తువుల వివరం

1) లారీ నెం. ఏ పి వి 4487 గంధి
2) శ్రీ గ్రంధం కలప (కొయ్యలు) 6.115 టన్నులు
3) యంత్రపరికరములు వున్న చెక్క పెట్టెలు 16 (కోయంబత్తూరులోని ఎక్స్ టూల్స్ కంపెనీచే రవాణా నిమిత్తమై పంపబడినవిగా భావించబడుతున్నవి. దానికి సంబంధించిన కాగితము.
4) ట్రాన్స్‌పోర్టు కార్పోరేషన్ ఆఫ్ ఇండియా బిల్లు నెం. K0 8000 తెలిపే నోటు నెం. 16688
5) లారీ నెం. ఏ పి వి 4487 వకలు ప్రతి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్.
5) అపర్ జత్‌సింగ్ డ్రైవింగ్ లైసెన్సు.

ప్రాథమికమైన అర్జీలుకాని, స్వయంగాకాని ఈ ప్రకటన వార్తా పత్రికలలో మొదటిసారిగా ప్రచురించబడిన 10 దినములోగా క్రింద చిరునామాకు అందవలెను.

(సం) కె. రుక్మేంద్రబాబు
"అటవీ శాఖాధికారి"
కర్నూలు అటవీ విభాగము
బి/ఇ-9 బి క్యాంపు,
కర్నూలు-518002 (ఆం. ప్ర)

తెలుగు సమాచారం: Ro. No. 3418/KAR/Adl/C2/87

నేడు టి.వి.లో

- 7.30 వందేమాతరం
  సుప్రభాత్
  7-35 హిందీ వార్తలు
  7-45 యోగాభ్యాస
  8-05 ఇంగ్లీషు వార్తలు
- మ. 12-45, 4-00 ఉన్నత విద్యాకార్యక్రమాలు
- సా. 6-30 ఎన్. ఉషారాణి-కూచిపూడి నాట్యం
  6-55 వ్యవసాయ దాతల కార్యక్రమం
  7-10 జానపద గీతాలు
  7-20 సంపూర్ణ ఆరోగ్యానికి యోగ
  7-30 వార్తలు
  7-40 మనకు గుర్తులేదు. కన్నెం సీరియల్
  8-05 హజరత్ హుస్సేని 40 వ వర్ధంతిపై టి.వి. నివేదిక

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 హమ్ హిందూస్తాని-సీరియల్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీలో ప్రధాని శ్రీ రాజీవ్ ప్రసంగం
10-20 అదాలత్ సీరియల్
10-50 నాల్గవ సీనియర్ అనియన్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పైనల్స్
11-15 ముఖ్య వార్తలు

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

నల్లగొండ, అక్టోబరు 18 : దేవరకొండకు జాతీయ జూనియర్ కళాశాలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి శ్రీ ఎన్. టి. రామారావుకు నల్గొండ పార్లమెంటు సభ్యుడు శ్రీ కడుమూరెడ్డి కృతజ్ఞత తెలిపాడు. నల్గొండ జిల్లాలో, ముఖ్యంగా కనపర్తి పీఠిత ప్రాంతాలలో ముఖ్యమంత్రి పర్యటించి, ఇంతవరకు ఏ జిల్లాలో ప్రకటించని విధంగా ఎక్కువ మొత్తంలో రూ. 15.55కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించినందుకు అయనకు అభినందనలు తెలిపాడు.

నల్గొండ జిల్లాలోని అనేక పరపతి పీడిత ప్రాంతాలలో ముఖ్యమంత్రి పర్యటించి సహాయాన్ని ప్రకటించినందుకు నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ సి. దయాచారి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశాడు. పథకాలను అమలుపరచే పర్యటన విషయమై అక్టోబరు 7వ తేదీ జిల్లా అధికారులందరిలో అయన ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఏర్పాట్లు బాగా చేసినందుకు, ఉన్న పరిస్థితిని చక్కగా తెలియచేసినందుకు అధికారులను కలెక్టరు ప్రశంసించాడు. వృద్ధులనివారికి రెండు వేల బంగారునవర్గాల ఇళ్ళ యూనిట్లను మంజూరుచేయవలసిందిగా ముఖ్యమంత్రిని కోరినట్లు కలెక్టరు చెప్పాడు. బంగారునవర్గాలకు బ్యాంకర్లు రూ. 2.5 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించిగందుకు కూడా వారికి అయన కృతజ్ఞతలు తెలిపాడు. (వి)

కళాకారులకు గృహ నిర్మాణం

హైదరాబాద్, అక్టోబరు 18 : గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ టి. రాజేశంగౌడ్ ఇటీవల రంగారెడ్డి జిల్లా తూర్పు డివిజన్‌లో అనేక ఇళ్ళ కాలనీలను సందర్శించాడు.

తోడుమ్మల గ్రామంలో రూ. 6.72 లక్షల అంచనా ఖర్చుతో నిర్మాణంలో వున్న 84 ఇళ్ల కాలనీని తనిఖీచేస్తూ "సీఫ్ భాగవత రత్నాదులుగారు" పిలుపబడే గ్రామీణసాంస్కృతికకళాకారులకు అగ్రతాంబూలం కల్పించేందుకు ఈకాలనీని చేపట్టినట్లు అయన తెలియజేశారు.

వారి సాంప్రదాయ వైశిష్ట్యాన్ని అభివృద్ధిచేసేందుకు వారికి కావలసిన వాద్య పరికరాలు, ఆభరణాలతోపాటు రాబడిని తెచ్చే కార్యక్రమాలను చేపట్టేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, షెడ్యూల్డుకులాల సంస్థ ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ రాంబాబుకు మంత్రి చెప్పారు.

గ్రామీణ భూమి లేనివారికి ఉపాధి హామీ కార్యక్రమం క్రింద ప్రమోగాత్మకంగా చేపట్టి సీతారాంపేట గ్రామంలో నిర్మించిన 20 ఇళ్లను మంత్రి మొదట సందర్శించాడు. ఒక్కొక్క ఇంటికి రూ. 6,000 ఖర్చు అయింది. కొన్ని ఇళ్ళలో లీకేజీ అవుతున్నదని, దాన్ని సరిచేయవలసినదిగా గృహ నిర్మాణ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ భూధరరావును ఆదేశించినాడు.

చింతపల్లిలో రూ. 5.60 లక్షల అంచనా ఖర్చుతో బలహీన వర్గాల కొరకు నిర్మించిన 70 ఇళ్ల కాలనీని కూడా మంత్రి తనిఖీ చేశాడు. మొత్తం రూ. 680 లక్షల ఖర్చుతో ఆనుపురాలో బలహీన వర్గాలకు నిర్మించిన 85 ఇళ్ల కాలనీని కూడా మంత్రి సందర్శించాడు.

రంగారెడ్డి జిల్లాలో గృహ నిర్మాణ పథకాలను త్వరగా పూర్తి చేసినందుకు సంబంధిత అధికారులను అయన ప్రశంసించాడు. కాలనీలన్నింటిని తనిఖీ చేసి, ఎక్కడైనా లోపం తలెత్తితే తక్షణమే మరమ్మత్తులు చేపట్టవలసిందిగా బలహీన వర్గాల గృహనిర్మాణ జిల్లా మేనేజరు శ్రీ సోమేశ్వరరావును మంత్రి చెప్పాడు. అట్లా చేసినందువల్ల లబ్ధిదారులకు ఇబ్బంది ఉండదు అని అన్నాడు.

హోటల్ శ్రీదేవి లైసెన్స్ రద్దుపై రిట్

(లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, అక్టోబరు 18 : హోటల్ శ్రీదేవి బార్ రెస్టారెంట్ లైసెన్స్‌ను రద్దుచేసే అధికారం పోలీసు కమీషనర్‌కు లేదంటూ యాజమాన్యం పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. లక్ష్మీనారాయణరావు దాఖలుచేసుకున్నాడు. హోటల్‌లో నడవబడుతున్న ఇండియన్ డాన్స్ షో లైసెన్స్ రద్దుచేస్తూ ఇంతకు ముందు జారీచేసిన ఉత్తర్వు హైకోర్టు ముందు పెండింగ్‌లో వున్నందున ప్రస్తుత ఉత్తర్వు చట్టవిరుద్ధమని పిటిషనర్ వాదం.

ఆలూరు నియోజకవర్గంలో కరువు విలయతాండవం

ఆలూరు అక్టోబరు 18: వరుసగా 3సంవత్సరములు నుంచి కరువు నోర్లో ఒక్కుకున్న ఆలూరు నియోజక వర్గంలో ఏటు చూసినా ఎండిపోయిన పైర్లు దిక్కు తోచని రైతులు కనిపిస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నామినేట్ చేసిన నాయకుల బృందం తెలిపింది. వారు ఇటీవల ఆలూరు నియోజక వర్గం అంతట పర్యటించారు. ఈ ఏడుకూడా అనేక ప్రాంతాలలో కరువు తీవ్రంగా ఉందని అనేక ప్రాంతాల్లో అసలుపంటలు పేయలేదని వేసిన పైర్లు కూడా చాలా వరకు ఎండి పోయాయని బృందంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తొట్టా వెంకటరెడ్డి అన్నాడు. కరువు సహాయక చర్యలతోపాటు రుణాలపై వడ్డీ మాఫీ చేసి వడ్డీ లేని కొత్త రుణాలను పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని కర్నూలు కాంగ్రెస్ సత్యుడు శ్రీ వి. రామ్ భూపాల్ చౌదరి కోరాడు. చిప్పగిరి అప్పరి మండలాలో కరువు మరీ ఘోరంగా వుందని ఆలూరు హొళగుంద మండలాలో కొన్ని గ్రామాల్లో 70శాతం పొలాలలో ఇంత వరకు విత్తనాలు వేయలేదని ఆలూరు మండలంలోని హర్గగేరి చింతకుంట మల్లికార్జున హాళీ తదితర గ్రామాల్లో రైతులు విత్తనాలు వేసేదానికి సాహసించడం లేదని ఆయన అన్నాడు. సుమారు 10 ఎడవులు ఎండిపోయాయని తుంగభద్ర ఎగువ కాలువ క్రింద చివరి భూములకు నీరందక పోయిన ప్రభుత్వం నీటివసతులు వసూలు చేస్తున్నట్లు హంపాహర్వ మండల ప్రజాపరిషత్ చేర్మన్‌లు డి. బసవనగౌడ్ చిప్పగిరి మండల ప్రజాపరిషత్ చేర్మన్ శ్రీ నిత్యానందరెడ్డి కడుపు పరిశీలక కాంగ్రెస్ కమిటీ బృందానికి తెలిపాడు ఈ బృందంలో జిల్లా ప్రజాపరిషత్ చేర్మన్ శ్రీ మసాల తళరన్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాందాస్ యాదవ్ కోడుమూరు మండల ప్రజాపరిషత్ చేర్మన్ శ్రీ కె.ఇ వెంకటస్వామి ఉన్నారు. ఈ బృందం ఆలూరు అప్పరి చిప్పగిరి మండలాలో పర్యటించి కరువు గురించి తెలుసుకున్నారు. అనేక గ్రామాలో జరిగిన బహిరంగ సభలకు ప్రజలు తండోపతండాలుగా హాజరయ్యారు.

ప్రొ. రామకృష్ణరావు నియామకంపై హర్షం

హైదరాబాదు, అక్టోబరు 18 : ప్రొఫెసర్ కె. రామకృష్ణరావు ఉన్నత విద్య సలహాదారుగా నియమితులయినందుకు ప్రభుత్వ కళాశాలల డాక్టరేట్ లెక్చరర్ల సంఘం హర్షం వెలిబుచ్చింది.

ప్రొఫెసర్‌రావు ఇంటర్, టెక్నికల్ విద్యా విషయాలను కూడా తమ పరిధిలోనికి తీసుకొంటారని, ఇంటర్‌ను విశ్వవిద్యాలయాలకు లింక్ చేస్తారని ఆశిస్తోంది యూనివర్సిటీ పరిధి నుండి ఇంటర్ విద్య తొలగించడం వల్ల లెక్చరర్ల పరిస్థితి దిగజారి పోయిందని, ప్రభుత్వానికి ఆర్థిక భారం పెరిగిందని సంఘం తెలిపింది. యూనివర్సిటీలకు అప్పజెప్తే యు.జి.సి గ్రాంటు ఇస్తుంది కదా అని వారు సూచించారు.

ఫిజీలో తుపాకుల నీడన భారతీయుల మనుగడ

సోమో, సోమో (ఫిజీ) అక్టోబరు 18 : ఫిజీ రాజ్యాంగ సంక్షోభం కొన్ని నెలలుగా "సాగుతుండగా గవర్నర్ జనరల్ పర్‌గనిలావ్ ఆకస్మికంగా రాజీనామా చేయడంతో భారతీయ సంతతి వారు తమ భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. తామ వంటరివారమై పోయామని భావిస్తున్నారు.

ఫిజీ రిపబ్లిక్ అధ్యక్షపదవి గనిలావ్‌కు లభించవచ్చని తెలుస్తున్నది.

సైనిక నాయకుడు రబూకా యిటీవలే ఫిజీని రిపబ్లిక్‌గా ప్రకటించాడు. గనిలావ్ రాజీనామా ఫిజీకి బ్రిటన్‌తో గల బంధాన్ని త్రెంచి వేసింది. పైగా కామన్వెల్త్ సభ్యత్వం కొనసాగుతుందా లేదా అన్నది తేలలేదు. ఫిజీలోని భారతీయులు యీ కామన్వెల్త్ బంధం ప్రాణ ప్రదంగా చూసుకుంటున్నారు.

"సైన్యం ఏవో హామీలు యిస్తున్నది, కాని విదేశీ జర్నలిస్టులు, కామన్వెల్త్ దేశాలు మమ్మల్ని వదిలివెడితే యిక మాగోడు వినేదెవరు:" అంటూ ఒక భారతీయ వ్యాపారి మొత్తుకున్నాడు.

కామన్వెల్త్ నిబంధనల ప్రకారం ఏదేశమయినా రిపబ్లిక్‌గా మారితే కామన్వెల్త్ సభ్యత్వంగోల్పోతుంది అయితే మిగతా సభ్యత్వ దేశాలన్నీ అంగీకరిస్తే మళ్ళీ చేరవచ్చు.

ఫిజీ జనాభా 714 వేలు, ఇందులో భారతీయులు 48 శాతం వున్నారు. స్థానికులయిన ఫిజియన్లు శాతం 47. కాని భారతీయులదే ఆర్థిక వ్యవస్థపై పెత్తనం, ఇప్పుడు వారిలో చాలా మంది కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లకు వలస వెళ్ళాలనుకుంటున్నారు. కాని ఆ దేశాల వలస నిబంధనలు కఠినంగా వున్నాయి.

క్రొత్త రాజ్యాంగం అమలు చేసి ఏడాదిలోగా తిరిగి ఎన్నికలు జరిపిస్తామని రబూకా ప్రకటించాడు. దాంతో వారికి గా ప్రాతినిధ్యం లభిస్తుందని తెలిపాడు, అప్పుడు ఫిజియన్లకే పరిస్థితి అనుకూలంగా మారుతుందని అయన ఆశించాడు.

భారతీయులు మాత్రం వెనుకటి పలుకుబడి, హోదా మళ్ళీ పొందలేక పోవచ్చు. 1970 రాజ్యాంగాన్ని రబూకా చించి పారవేశాడు. ఫిజీ దీవుల సముదాయం 1874లో బ్రిటన్‌కు దత్తమయింది. 1970లో స్వాతంత్ర్యం వచ్చినా ఫిజియన్లకు అధికారం దక్కలేదు.

"ఇప్పుడుపాకిస్థాన్. దానితోనే రాజ్యాంగాన్ని ధ్వంసం చేశాడు రబూకా మళ్ళీ ప్రయోగిస్తాడు," అని ఒక భారతీయ కార్మికుడు గోంపెట్టాడు. రబూకా హయాంలో భారతీయులు దానినలుగానే మిగిలిపోతారన్న భయం వారిలో కలిగింది.

ఫిజియన్ గ్రామ పెద్దలు పైతం రబూకా అధికారం వదలుకునేది వట్టి మాటే నంటున్నారు.

ట్రిమెల్ మెంలోని ఇ.ఎం.ఇ మిలిటరీ కాలేజివద్ద రు 8 లక్షల ఖర్చుతో నిర్మించిన దేవాలయం.

ఇ. ఎమ్. ఇ. వారి 44వ వార్షికోత్సవం

హైదరాబాద్, అక్టోబరు 18 : మిలిటరీ కళాశాల ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీర్లు (ఇ.ఎమ్.ఇ.) 44 వ వార్షికోత్సవాన్ని జరుపుకొంటున్న సందర్భంగా ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్ మిలిటరీ కళాశాల (ఎమ్. సి. ఇ. ఎమ్. ఇ) కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ కె.డి. పరాశరప్రత్రికా ప్రతినిధులతో సమావేశమై మిలిటరీ కళాశాల పనితీరుపై ప్రసంగించాడు.

ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్ సిబ్బందిలోనూ, సామాగ్రిని ఎల్లవేళలా సంసిద్ధంగా, పటిష్టంగా ఉంచడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, వివిధ వాతావరణ పరిస్థితులు కనుగుణంగా తక్కువ సమయంలో ఆర్మీ సామాగ్రిని రిపేరు చేయడంలో గణనీయమైన కృషి సలుపుతున్నారు. దీనితోపాటు ఆర్మీ బేస్ వర్క్స్ షాపులలో ఎవరోవాలింగు కూడా చేస్తున్నట్లు అయన తెలిపాడు.

ఆర్మీ బేస్ వర్క్‌షాపులలో మిలిటరీ సిబ్బందితోపాటు, ఏటా 15,000 సాధారణ పౌరులను కూడా ఉద్యోగాలలో నియమిస్తున్నట్లు శ్రీ కె. డి. పరాశరం అన్నాడు.

దిన దినం ఆయుధ వ్యవస్థ విస్తృతము, సంక్లిష్టము అవుతున్నందు వల్ల సిబ్బందియొక్క పనితనముఇదివరకంటే ఇప్పుడు అధికమైనదని ఈ అదునాతనకు అనుగుణంగా సిబ్బందికి సరైన శిక్షణ ఎంతైనాఅవసరమని, దీనికోసం ఎమ్. సి. ఇ. ఎమ్. ఇ. అధికారులకోర్సు సిబ్బందికి సమర్థవంతమైన శిక్షణ కల్పిస్తున్నాని పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ, డిప్లోమా, సర్టిఫికెట్ స్థాయి సాంకేతిక కోర్సులనుకూడా ఎమ్.సి.ఇ.ఎమ్.ఇ నిర్వహిస్తున్నట్లు అయన తెలిపాడు.

ఎమ్.సి.ఇ.ఎమ్.ఇ. కంప్యూటర్ల అధారంగా డ్రైవింగ్ శిక్షణ సిములేటర్లను అభివృద్ధి చేస్తున్నట్లు, ఈ సిములేటర్లు వివిధ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వాహనాలునడుపుటకు డ్రైవర్లకు డ్రైవింగ్ టెక్నిక్‌లను బోధిస్తాయని, నూతనంగా ఏ వియేషన్ ఫాక్టరీ ఏర్పాటుచేసినట్లు, ఇక్కడ మొదటి బ్యాచ్‌కి శిక్షణ కల్పిస్తున్నట్లు కూడా అయన చెప్పాడు. ఇ.ఎమ్.ఇ, ఎమ్.సి.ఇ.ఎమ్.ఇ. ఈ రెండు ప్రముఖ సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నందువల్ల ఈ నగరం "ఇ.ఎమ్.ఇ. మాతృభూమి".

ఈ సంస్థ సిబ్బంది వివిధ క్రీడా రంగాలలో అత్యంత సామర్థ్యాన్ని కలిగియున్నట్లు మరియు అంతర్కాలేజీ యాత్రలలోకూడా ఈ సంస్థ సిబ్బంది పాల్గొంటున్నట్లు శ్రీ పరాశం తెలిపాడు. గాలిమిల్లులు, సోలార్ కుక్కర్లు మొదలగు అసంప్రదాయ శక్తి మూలాధారాలను ఈ సంస్థ వినియోగిస్తున్నట్లు అయన అన్నాడు.

సాంకేతిక శిక్షణను కల్పించడమేకాక ఈ సం

కెనడాపై బ్రిటన్ అసత్య ప్రచారం

వాంకోవర్, అక్టోబరు 18 : కామన్వెల్త్‌లో 48 సత్య దేశాల అధినేతలు, ద.ఆఫ్రికాపై మరింత తీవ్రతర ఆర్థిక ఆంక్షలను,జాతి విద్వేష విధానంనుసేట్లు ఒత్తిడి చేసేందుకుగాను వాడించాలనే ప్రతిపాదన ఆమోదించడంలో బ్రిటన్ పూర్తిగా శిలాగ్రగ సభలో ఏకాకి అయిపోయింది.

ప్రతిపాదనను బ్రిటన్ తిరస్కరించినా ద.ఆఫ్రికా ప్రభుత్వం పైఆంక్షలు అమలు చేయాలని లేక ఓకనగాన్‌రిట్రీట్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో 48మంది అధినేతలు స్పష్టీకరించారు.

కెనడాగురించి బ్రిటన్ అసత్య ప్రచారం చేస్తున్నదని ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ బాబ్‌హాక్ విలేకర్ల గోష్ఠిలో విమర్శించారు. ఆ విలేకర్ల గోష్ఠిలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ జాంబియాఅధ్యక్షుడుకెన్నెత్ కౌండా జింబాబ్వేప్రధాని రాబర్ట్‌ముగాబే కూడా, వ్యాఖ్యానించారు కెనడాప్రధానిముల్రోనీ వ్యక్తిగతరీతిలోకంగా ప్రచారంచేస్తున్నందుకు శ్రీ కౌండా బ్రిటన్ నాలుకాలు అడుతున్నదని విమర్శించాడు.

బ్రిటనువిదానం అంతర్యం తమకు బోధపడటంలేదని శ్రీ రాజీవ్ గాంధి అన్నారు.

తోక చుక్కలు భూమిని ఢీ కొంటాయి

న్యూఢిల్లీ, అక్టోబరు 18 : తోక చుక్కలుగాని లేదా పెద్ద పెద్ద శకలంగాని 650లక్షం సంవత్సరాల క్రిందట భూగోళాన్ని ఢీకొని వుండవచ్చు. ఈ వాదనలాకాంగా ప్రచారంలో వున్నదే.

అయితే, మేహాంయిలో భారతీయ శాస్త్రజ్ఞుల పరిశోధనలు జరిపి ఈ వాదాన్ని బలపరచే రాజులాలు తమకు కనిపించాయని చెప్పారు.

మేహాంయిలోని ఒకనదీ గర్భంలో భౌతిక శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు. ఈ నదీ గర్భంలో అడుగున కనిపించే ఇరిడియంబయట కనిపించింది. ఇది సాధారణంగా 650 లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడిన లోహం.భూగోళంలో ఇరిడియంబాలా తక్కువ చోట్ల కనబడింది. ఇవన్నీ బరోపా, అమెరికా ఖండాలలోనే కనిపించాయి. 650 లక్షల సంవత్సరాల నాటి శిలలో (ఇరిడియం ప్లాటినం వర్గానికి చెందిన లోహమాంశం) లోహాన్ని అమెరికన్‌భూగర్భశాస్త్రజ్ఞులు అరేళ్ళ క్రితం కనుగొన్నారు. తోక చుక్క, లేదా, అలాంటి మరో శిలా శకలం ఏదైనా వచ్చి భూమిని ఢీకొన్నదని ఈ తర్క 650 లక్షం సంవత్సరాల నాడే జరిగి వుండొచ్చని ఆ శాస్త్రజ్ఞులు నిర్ధారించారు.

ఈ విధంగా పలుచోట్ల జరిగిన పేలుడువల్ల వాతావరణంలోకూడా మార్పులు వచ్చినట్లు కాడు పేర్కొన్నారు.

మేహాంయిలో పరిశోధనలు, అహమ్మదాబాద్‌లోని భౌతిక శాస్త్ర పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు, డెహ్రాడూన్‌లోని భారత పెట్రోలియం పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు కలసి నిర్వహించారు. వీరు కరెంట్ సైన్స్ అనే పత్రికలో పూర్తివివరాలతో వ్యాసం వ్రాశారు.

పోరు ఆపండి: కంచి ఆచార్య పిలుపు

కాంచీపురం, అక్టోబరు 18 : తమిళ ఈలం విమోచనపైగర్‌లకు, భారత శాంతిరక్షణ దళాలకు మధ్య జరుగుతున్న పోరాటంలో తక్షణం కాల్పులవిరమణ జరగాలని కంచికామకోటి పీఠం (సీనియర్) శంకరాచార్య శ్రీ స్వామి చంద్రశేఖరేంద్రసరస్వతిశనివారంగట్టిగా కోరారు.

రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకటరామన్‌కు పంపిన ఒకటెలిగ్రాంలో, శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి తమ లా గట్టి కోర్కెను ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధి ఎక్కడ వున్నా ఆయనకు తెలియచేయవలసిందని, వెంటనే ఎల్.టి.టి.ఇ, ఐ.పి.కె.ఎఫ్.ల మధ్య పోరాటవిరమణకు ఉత్తర్వు చేయవలసిందిగా ప్రధానికి వర్తమానం చేయవలసిందని రాష్ట్రపతిని కోరాడు

సందర్శనలు జరిపి, పరిష్కారం కనుగొనుటకు తగిన స్నేహ వాతావరణాన్ని కల్పించాలనికూడా కంచి పరమాచార్య ప్రధానికి సూచించాడు. టెలిగ్రాం నకళ్ళను దేశీయాంగ మంత్రి శ్రీ బూటా సింగ్‌కు, రక్షణ మంత్రి శ్రీ వంక్‌కు అంతరంగిక భద్రతా సహాయ మంత్రి శ్రీ ఏ. చిదంబరంకి, పంపించాడు.

భీమా పాలసీదారు మరణిస్తే వారసులకు మరెన్ని రాయితీలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18 : ప్రీమియంలు బకాయిలు పెట్టిన రద్దయిన పాలసీదారుల విషయంలో మరణం సంభవించినపుడు వారసులకు చెల్లించే సొమ్ము విషయంలో ఎల్.ఐసి మరిన్ని రాయితీలు ప్రకటించింది.

కనీసం రెండేళ్లు ప్రీమియం క్రమంగాచెల్లించినమీదట. ప్రీమియం బకాయిపడ్డ 3 నెలల కాలంలో గనుక పాలసీదారు మరణిస్తే, వారసులకు భీమా పూర్తి ఇవ్వ చెల్లిస్తాడు. ప్రీమియం బకాయిపడ్డ 3 నుంచి 6 నెలల మధ్యకాలంలో పాలసీదారు మరణం సంభవిస్తే భీమా చేసిన మొత్తంలో సగం చెల్లిస్తాడు.బకాయిపడ్డ 6 నెలల తర్వాత 12 నెలల లోపల గనుక పాలసీదారు మరణించిన సందర్భంలో అంత వరకు జరిగిన చెల్లింపులను కృష్టిలోఉంచుకొని పై విస్తృతిని మరింత ఉదారంగా చెల్లింపులు చేయడానికి ఎల్.ఐ.సి. నిర్ణయించింది.

కనీసం మూడేళ్ళపాటుప్రీమియంలు క్రమంగా చెల్లించిన పాలసీదారులు విడుదలలో మాత్రమే, పాలసీ స్వాధీనపరిచే సందర్భంలో చెల్లించిన సొమ్ము వాపసుచేసే నిబంధనలు ఎల్.ఐ.సిలో ఇంతవరకు అమల్లో ఉన్నాయి. అయితే, రెండేళ్ళపాటు క్రమంగా బాయిదా సొమ్ము చెల్లించిన తర్వాత, కోలుకోలేనంత అనారోగ్య పరిస్థితులకు లోనయినా లేదా ఎట్లైనా ప్రమాదానికి గురైనా పాలసీదారులకు ఈ రాయితీలు బాగా ప్రయోజనకరంగా ఉంటాయని ఎల్.ఐ.సి, యాజమాన్యం ఆశిస్తోంది.

లక్ష ప్రతులతో "శ్రీపదార్చన"

హైదరాబాద్, అక్టోబరు 18 : అన్నమాచార్యునిపై డా॥ ముదిగొండ శివప్రసాద్ రచించిన చారిత్రక ప్రామాణిక నవల "శ్రీ పదార్చన" ఈ నెల 19వ తేదీ సాయంకాలం 6 గంటలకు కిన్నెర ఆర్ట్ థియేటర్సువారు శ్రీ త్యాగరాయ గానసభలో ఆవిష్కరణ సభ ఏర్పాటుచేశారు. శ్రీ అవుసు సాంబశివరావు కావ్యావిష్కరణ జరుపుతాడు. శ్రీ కె. వి. భాస్కరరావు సభకి అధ్యక్షత వహిస్తాడు.

అన్నమాచార్యుని ట్రస్టు వారు ప్రచురించిన ఈ నవల ప్రథమ ముద్రణ లక్షప్రతులు వేస్తున్నారు. తెలుగు నవలల ముద్రణ చరిత్రలో ఇదొక సరికొత్త రికార్డు.

పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వారోత్సవాల సందర్భంగా ట్రోఫీలను బహూకరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు.

పోలీస్ స్టేషన్‌లే దేవాలయాలు: ఎన్‌టిఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18 : పోలీస్ స్టేషన్‌లే ప్రభుత్వానికి నిజమైన దేవాలయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పునరుద్ఘాటించాడు.

రాష్ట్ర 29వ పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు వారోత్సవాల సందర్భంగా శ్రీ ఎన్.టి.ఆర్. శనివారంనాడు ప్రసంగిస్తూ, తెలిపారు. ప్రభుత్వం సాధించిన ప్రతి అభివృద్ధి వెనుక పోలీసులు చేయూత ఎంతయినా ఉందన్నారు. సమాజంలో నేరాలను అరికట్టడంలో అనుసరించే విధానాలు హేతుబద్ధమయిన రీతిలో ఉండరాదని, శాస్త్రీయ పద్ధతుల విధానాలు అనుసరించాలని ముఖ్యమంత్రి పోలీసులకు సూచన చేశారు.

"పోలీసులంటే ప్రజల్లో భయం స్థానే గౌరవం కలగాలి. అలా పెంపొందించుకొనేందుకు మీద ఉన్నతంగా ఎదగాలి" అని ఆయన అన్నారు.

"పోలీసు శాఖకు మనరితనం లేదు. శాంతిరక్షించినంతకాలం నవయువకుడిలానే వ్యవహరించాలి" అని ఆయన పోలీసులకు ఉద్బోధించారు.

ఇటీవలకాలంలో పంపువిద్రోహం చేత హత్యకుగురైన పోలీసులకు ఆయన ఈ సందర్భంగా శ్రద్ధాంజలిఘటిస్తూ వారిని "సాంఘికభక్తులు" దేశభక్తులుగా అభివర్ణించారు.

గృహణీ పోలీసు

సమావేశానికి అధ్యక్షత వహించిన హోంశాఖామంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ, రాష్ట్ర పోలీసులను గృహిణీలతో పోల్చాడు.

ఇంటిని చక్కదిద్దేది గృహిణి. గృహిణి అణకువ, ఆప్యాయత ప్రేమ ఇంటిని స్వర్గసీమ చేస్తాయి. అదేరకంగా పోలీసులుకూడా గృహిణీపాత్రమచక్కగా నిర్వహిస్తున్నారు అని శ్రీ శివప్రసాద్ అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితంతా ప్రశాంతంగా ఉందని శాంతి భద్రతలకు భంగం వాటిల్లే పెద్ద సమస్యలు ఇంత వరకు ఉత్పన్నం కాలేదని తొలుతప్రాగతం వివరిస్తూ డి.జి.పి. శ్రీ పి. యస్. రామమోహన్‌రావు చెప్పారు.

చట్టబద్ధంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలదోసేందుకు నక్సలైట్లు చేస్తున్న ప్రయత్నాలను త్రిప్పికొట్టి వారిని పూర్తిగా అణచివేస్తామని ఆయన ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.

"పోలీసులవల్ల వారికి (యన్. టి. ఆర్)ఉన్న అభిమానం కొండంతఅండ. అదే మనకు శ్రీరామరక్ష" అని డి.జి.పి. అన్నాడు.

ముఖ్యమంత్రి బంగారు పతకం పి.వి.పి.ఐ.డి.కి చెందిన శ్రీశంకరయ్యకు శ్రీ రామారావు అందచేశారు.

అర్చక వ్యవస్థకు న్యాయం సాధించాలి

ఇంబకు, అక్టోబరు 18 : "ప్రస్తుతం వున్న రాష్ట్రప్రభుత్వం అన్ని చట్టాలను రద్దుచేసి ఆలయాల వ్యవస్థపై కేంద్రమే దేశవ్యాప్తంగా ఒకేచట్టాన్ని తేవటం అవసరమని,యిందుకు కమిషను నియమించి ఆలయాల నిర్వహణపై సమగ్ర నివేదిక రూపొందించాలని, అర్చకవ్యవస్థ, వంశపారంపర్య విధానం చిరిగా కొనసాగాలని, అర్చకుల వంశపారంపర్యహక్కు రాష్ట్రప్రభుత్వం రద్దుచేస్తే, ఎన్.టి.ఆర్. వంశం కూడా రద్దేనని రాష్ట్రఅర్చక కాంగ్రెసు అధ్యక్షుడు కార్యదర్శి శ్రీ మాన్ తమిళి రామాచార్యులు (తెనాలి) కృష్ణా జిల్లా అర్చకపరిషత్ మహాసభలో అన్నాడు.

"రాష్ట్రప్రభుత్వానికి-అర్చకవ్యవస్థ మధ్య జరిగే ఈ మహాయుద్ధం ప్రజాస్వామ్యానికి నియంతృత్వానికి, సత్యానికి-అసత్యానికి, "న్యాయం- అన్యాయానికి" ధర్మం-అధర్మంకు మధ్య 2సంవత్సరాలుగా సాగుతోంది. ఆలయ-అర్చకవ్యవస్థకు న్యాయం సాధించాలని అని ఆయన వివరించాడు.

అఖిలభారత స్థాయిలో అన్నిరాష్ట్రాలకు ఒకే విధానం అమలుకు కృషి జరుగుతోంది. ఎన్. టి. ఆర్. దిల్లుమే అంతా ప్రతిఘటించాలి. ఇదేపోరాటం ప్రాణాస్వామ్య పంథాలో శాంతియుతంగా కొనసాగాలి అన్నారాయన.

నాడు ఆలయాలపై గజనీ మహ్మద్ దాడిచేస్తే ఈనాడు ఎన్.టి.ఆర్.ఆలయ వ్యవస్థ అస్తంపై దాడి చేస్తున్నాడు. మనది సెక్యులర్ స్టేటు అంటూ, ఒకమతాన్నిఎక్కువగాని, మరోమతాన్ని తక్కువచూడటం రాజ్యాంగ విరుద్ధం అని, పాంకులు అమలపరిస్తున్న విధానన్యాయ శాస్త్రానికి విరుద్ధమని అన్నాడు.

డా॥ ఎన్. శేషమూర్తి ప్రసంగిస్తూ, అర్చక కుటుంబాలు యికనైనా తమ విద్యార్థులకు విద్యాబుద్ధులతో యితరత్రా వృత్తులలో ప్రవేశపెట్టాలని, అయితే ఒకరిని మాత్రమే ఈ అర్చకవిధానంలో ప్రవేశం కల్పించాలని సంకోచించాడు.

రాష్ట్ర అర్చక కాంగ్రెసు ఉపాధ్యక్షులు డా॥కుందుర్తి సత్యనారాయణమూర్తి తమ ఉపన్యాసంలో ప్రముఖులకు, సంతకులున్న మచిలీపట్నంలో జరిగే ఈ మహాసభతో మనం అంతా ఐక్యతలో ముందుకు సదస గంపన్న ఆకాంక్షం వ్యక్తం చేస్తూ పరస్పర సంస్కారం విహీనంగా వ్యవహరించిన కొందరివల్ల విదారం వ్యక్తం చేశారు.

సభకు డా॥ రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు(జిల్లా అర్చకపరిషత్ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు.

పురమందిరంలో జరిగిన ఈ మహాసభ ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు డా॥ బృందావనం రాఘవాచార్యులు ఆచార్య స్వాగతం పలికారు.

ఆహ్వానసంఘం గౌరవాధ్యక్షులు డా. బృందావనం వెంకటరంగాచార్యులు, జిల్లా అర్చక పరిషత్ ప్రధానకార్యదర్శి డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు రాష్ట్ర అర్చక కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వడ్డెనపల్లి పేరయ్యాచార్యులు, రాష్ట్ర కోశాధికారి శ్రీ వేదాంతంపార్థసారథిఆచార్యులు, మా.గో.జిల్లా అ.కాం. అధ్యక్షులు డా॥ అంగర వెంకటాచార్యులు, పశ్చిమగోదావరిజిల్లా అధ్యక్షులు డా॥ నుదర్శనం శేషాచార్యులు, రాష్ట్ర అర్చక సేవా సమితి అధ్యక్షులు శ్రీ టిపి కోదండరామకర్ణ కూడా ప్రసంగించినవారిలో వున్నారు.

జిల్లా అన్నిప్రాంతాలనుండి సుమారు 300 మందికిపైగా సభలో పాల్గొన్నారు.

వర్యశ్రీ వడ్డెనపల్లి పేరయ్యాచార్యులు, డా॥ కుందుర్తి సత్యనారాయణమూర్తి, కమిటీ రామాచార్యులు, వేదాంతం పార్థసారథి, డా॥ నుదర్శనం శేషాచార్యులను అర్చక పరిషత్ సన్మానించి పండిత రాణావలతో సత్కరించారు.

ప్రత్యక్ష పోరాటమే నా నైజం: రెవిన్యూమంత్రి

కాకినాడ, అక్టోబరు 18 : : తన యొక్క పోరాటం ఎవరితోనైనా ప్రత్యక్షంగానే వుంటుందని అవసరి రాష్ట్ర ముఖ్యమంత్రియు శ్రీ చెన్నారెడ్డి, శ్రీ పి.వి. నరసింహారావు కొంతవరకూ శ్రీ జంగం వెంగళరావులో అదే విధంగానే వ్యవహరించారని, ప్రస్తుతం పనచ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుతో వసరు వివాదాస్పదానికి ఏ మాత్రం తావు లేదని. తెలుగు దేశం పార్టీకి, శ్రీ ఎన్. టి. రామారావుకు లాయల్ వర్కర్‌నని రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి శనివారం యిక్కడ పత్రికా విలేకరులు సమావేశంలో చెప్పారు.

రాజకీయాలకు అతీతంగా వుండటం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశంపై మంత్రివర్గంలో సోబర్‌గా ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

తనధైర్య ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుతో ఏమిమాట్లాడిందీ తనకు ఏమాత్రం తెలియదు. తాను నెల్లూరుజిల్లా పర్యటనకుముందు తన భార్యతోపాటు ముఖ్యమంత్రి శ్రీ రామారావును చూడటం జరిగిందని ఆయన అన్నారు.

నెల్లూరుజిల్లాకు విలేకర్స్ కమిషనర్‌ని నియమించిన మాట వాస్తవమని, ఈ నియామకాలు క్రమంగా అన్నిజిల్లాలకు విస్తరింపవచ్చునని తాను భావిస్తున్నానని మంత్రి పేర్కొన్నాడు.

కాంగ్రెసు వారి హయాంలో కన్నా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అవినీతి బాగా తగ్గిందని కొంతమంది కాంగ్రెసు వారు తప్పైన కక్షతో ప్రత్యక్షంగా ఏమీ చేయలేక బందుపులు, అనుయాయులలో కుమ్మక్కు అవుతున్నానని ఆరోపిస్తున్నారని తనపై వచ్చిన ఆరోపణలు ఒజాపు చేస్తే ఒక్క క్షణం కూడా మంత్రి పదవిలో వుండనని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వున్న రోజుల్లో కొంతమంది కాంగ్రెసువారు పని కాతం లంతం ఇస్తేలేస్తు వర్క్సు ఆర్డర్లు ఇవ్వలేదని శ్రీ శ్రీనివాసులురెడ్డి ఆరోపించాడు.

శ్రీ రామారావు తాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి అయితే ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి శ్రీ దాశర్థిని ప్రతిపాదిస్తాను అన్నాను కప్ప ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలే ముఖ్యమంత్రిని ఎన్నుకొంటారని అదే విధంగానే శ్రీ రామారావును ప్రజలే ఎన్నుకొన్నారని అందువల్లనే ముఖ్యమంత్రి అయ్యారని ఆయన అన్నారు.

దొడ్డిదారిన వచ్చిన శ్రీ నాదెండ్ల భాస్కరరావు ప్రజాబలం లేక ముఖ్యమంత్రి కాలేకపోయారని, తాను ముఖ్యమంత్రి పదవికి ప్రమోషన్ కోరటం లేదని ఒక ప్రశ్నకుసమాధానంగామంత్రి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజువేటు సంస్థలకు మాదిరిగా గోదావరి ఎదవుం కర్మాగారం నియామకానికి 34 సంవత్సరాలు గరిష్ట వయసుగా నిర్ణయించిందని, స్థానికులకు వుద్యోగాలు యివ్వడంపై జిల్లా కలెక్టరువారితో సంప్రదింపలనిందిగా రెవెన్యూ మంత్రి కోరారు.

కాకినాడపట్నంలో సూర్యాకాంప్లెక్స్ పేరుతో నిర్మించిన ఏడంతస్తుల భవనానికి ప్రణాళికాశాఖ వారు అనేక మినహాయింపులు ఎట్లా ఇచ్చారని వెంకటరమణ మూర్తి మంత్రిని అడుగగా దానివంన ప్రజలకు కలిగిన నష్టం ఎమిటి ? అని మంత్రి ప్రశ్నించారు.

ఈ సందర్భముగా కాకినాడ కాపవ సభ్యుడు రాష్ట్ర పౌర సరఫరాల ఉపమంత్రి అయిన శ్రీ ముత్తా గోపాలకృష్ణ కలుగచేసుకొని నష్టంలో పడో ఏడు గృహనిర్మాణ భవనాలకు మినహాయింపులు యివ్వటం జరిగిందని, అయితే అవసరాలనుబట్టి అనేక ప్రాంతాలలో ఇటువంటి మినహాయింపులు ఇస్తామని మంత్రి తెలియజేశారు.

రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ గోపాల్ల భాస్కర్య చౌదరి, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ గంటి మోహనచంద్ర దాంబోగి, జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.వి.వి. శాస్త్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. (వి)

ప్రభుత్వ ఉత్తర్వులకై ఉపాధ్యాయుల నిరీక్షణ

గుత్తి, అక్టోబరు 18 :

1986 జూలై 17వ తేదీన విడుదలైన రాష్ట్ర పే కమీషన్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింప చేసిన సూచన వేతనాలను, రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి వర్తింపచేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావు సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవంనాడు ప్రకటిస్తూ అందరు ఎదురుచూస్తున్న జి.ఒ. త్వరలోనే వస్తుందని అన్నారు.

ఎప్పటినుండి ఎప్పుడు జి.ఒ. వస్తుందా అని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు కాని నెలరోజులు గడచినా నడదు జి.ఒ. బయటికి రాలేదని ఆజి.ఒ. ఎక్కడ చిక్కువడిందో కనుక్కొని వెంటనే జి.ఒ. విడుదలచేసి, తాము కొత్తజీతాలు తీసుకునే అవకాశం కల్పించాలని గుత్తి, గుంతకల్లు,పామిడి మండలాలకు చెందిన ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. (కం)

ఆంధ్రసచిత్రవారపత్రిక

16-22 అక్టోబరు 1987 సంచిక



పైవారమే

దీపావళి సంచిక

కథల పోటీ ఫలితాలు

తారల దీపావళి కబుర్లు

బహుమతి పొందిన కథలు

ప్రత్యేక వ్యాసాలు, శీర్షికలు, కార్టూన్లు

విజయశాంతి, రాజేంద్రప్రసాద్, బేబీ శాలిని

ఎక్కువ పేజీలు – వెల మామూలే!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

నోటిఫికేషన్

జి.ఓ.ఆర్.టి.నెం. 947 ఇరిగేషన్ మరియు సి.ఎ.డి. ప్రాజెక్టు విభాగం (డిపార్టుమెంటు) తేదీ : 28-7-87

దిగువ షెడ్యూలులో చెప్పబడిన భూమి ప్రజోపయోగ కార్యములకు అనగా గుత్తి పట్ట్ ద్రాంచి కాల్వ త్రవ్వుటకు గాను, అవసరమైన భూములుగా వున్నందున 1923 భూసేకరణ సవరణ చట్టము క్రింద సవరించబడ్డ 1894 భూసేకరణ చట్టము 1వ సెక్షన్ 4 (1) ప్రకారం సంబంధితులందరికి నోటీసు యివ్వబడినది. మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నరు యిందు నిమిత్తమై స్పెషల్ డిప్యూటీ కలెక్టరు భూసేకరణ గుంతకల్లు ఎగువ కాలువ అనంతపురం వారిని ఆయన నియమించి వారి వారిని పైదరు చట్టము 4(2)లో చెప్పబడ్డ అధికారులను వినియోగించుకోవలసినదిగా ఆదేశించినారు.

ఈ కేసుయొక్క అవశ్యకతను, గుర్తించుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు పరదు చట్టము 4 సెక్షనులోని తన పెక్షన్ క్రింద షెడ్యూలులో విర్దేశించబడిన వృదాగాయున్న బంజరు లేదా పేర్యపు భూముల సేకరణకు చట్టము 5 లోని అంశాలు వర్తింతవని నిర్దేశించారు.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం మండలం : గుత్తి గ్రామం : యర్రగుడి

స.నెం.	పట్టాపు భూమి లేక పెట్టభూమి ఇనాం లేక పర్కాడు	పట్టా నెంబరు పట్టాదారు/ అనుభవదారు పేర	సేకరించవలసిన స్థలము సమారుగా	సాగుభూమి లేక బంజరు
1	2	3	4	5
		రీచ్ నెంబరు 1		
128-ఎ1బి	పర్కాడు ఖుష్కి	1. కాకర్ల పెద్దనాగిరెడ్డి 2. పెద్దబాలనాగిరెడ్డి 3. చిన్న నాగిరెడ్డి 4. చిన్న బాలనాగిరెడ్డి (1నుండి4బ్రాహ్మణపల్లి గ్రామస్థులు)	0-32.0	పాగు భూమి
119-2	డిటో	1) యన్నపూస చెన్నారెడ్డి 2. నారాయణరెడ్డి	0-02.5	డిటో
120-ఎ1బి	డిటో	1. బొల్లినేని కర్ణం వర వింహులు 2. నాయుడు వెంకటస్వామి 3. సూర్యనారాయణ 4. రామచంద్రయ్య 5. అదినారాయణ 6. గోపాల్, 7. వెంకటరాయుడు (2నుండి7 యిన్నములు 1వ యిప్పం కుమార్లు) 8. చంద్రమ్మ(భర్త వెనకలపాటి మునెయ్య (ఎదుగూడు) 9. బొల్లినేని వెంకటనాయుడు	0-33.0	డిటో
120-ఎ2బి	డిటో	1. బొల్లినేని వెంకటరాయుడు 2. క్రిష్ణమూర్తి, 3. వెంకట స్వామి, 4. భక్త వత్సలం 5. చంద్రమౌళి 6. విజయ నాయుడు 7. ప్రకాష్‌నాయుడు 8. శ్రీనివాసులు (2నుండి 8 యిన్నములు 1వయిప్పంకుమార్లు	0-18.0	..
121-బి2బి	డిటో	1. జిల్లా నాగమ్మ 2. జిల్లా మునిరెడ్డి 1. మరియు 2. బ్రాహ్మణపల్లి గ్రామస్థులు) 3) బొల్లినేని రామచంద్రయ్య 4) బొల్లినేని అదినారాయణ	0-15.0	..
121-బి1	డిటో	1. పామిరెడ్డిగారి నుబ్బారెడ్డి 2. నారాయణరెడ్డి తాడిపత్రి (రాచర్ల కర్నూలు జిల్లా) 3. పామిరెడ్డి గారి లేపాక్షిరెడ్డి 4. జయరామిరెడ్డి పుత్రుడు చిన్న బలరామిరెడ్డి	0-08.5	..
122-బి2	డిటో	1. అర్. లాలిరెడ్డి 2. నుంకమ్మ 3. లక్ష్మమ్మ 4. నాగలక్ష్మమ్మ (2నుండి 4యిన్నములు హనిమిరెడ్డి కుమార్తెలు) 5. జయమ్మ 6. నరోజమ్మ 7. నుంకమ్మ (5నుండి 7 యిన్నంలు పంకిరెడ్డి కుమార్తెలు) 8. అర్. వెంగళరెడ్డి 9. అర్. లాలిరెడ్డి (8వ మరియు 9యిన్నంలు 1వ యిన్నం కుమార్లు)	0-15.5	..
		మొత్తం	1-24.5	
		రీచ్ నెంబరు 2		
124-ఎ1బి	డిటో	1. రాగుల ఓబులేసు 2. రాగుల రాములు 3. పన్నడను గంగన్న 4. కదిరెన్న	0-04.5	పాగు
123-బి1బి	డిటో	1. పామిరెడ్డి ఓబిరెడ్డి 2. చిన్నమ్మ భర్త ఓబిరెడ్డి 3. చిన్నమ్మ భర్త రంగారెడ్డి 4. మాదిరెడ్డి 5. బుచ్చిరెడ్డి 6. రాజశేఖరరెడ్డి (4నుండి 6 యిన్నములు గంటారంగారెడ్డి కుమారులు)	0-33.0	..
82-2	డిటో	1. శ్రీ ఆంజనేయస్వామి 2. పూజారి పంజీవయ్య	0-34.0	..
79-ఎ2	డిటో	1. రొద్దా తిమ్మన్న 2. యెరికల మోటా నుంకన్న 3. మోటా నుంకన్న 4. మోటా చిన్న నుంకన్న	0-22.0	డిటో
78-ఎ2	డిటో	1. పుంటా చిన్నమ్మ 2. పుంటా రాజశేఖరరెడ్డి 3. నూదిరెడ్డి 4. బుచ్చిరెడ్డి 5. అబీద్ హుస్సేన్ (గుత్తి) 6. నంకన్న	0-18.0	డిటో
77-బి2	డిటో	1. రాగుల ముత్యాలమ్మ 2. రాగుల నారాయణ (కాపిస్టేబులు, ముదిగుబ్బ), 3. పన్నడను వెంకటన్న	0-13.0	డిటో
		మొత్తం	1-24.5	
		హె.నె. మొత్తం –	2-49-0	

(సం) యస్. హనుమంతరెడ్డి
అసిస్టెంటు సెక్రటరీ టు గవర్నమెంటు

తెలుగు సమాచారం : 10-45/ANT/Adl/C2/87

చక్కిలిగింతలూ, పులకరింపులూ, జలదరింపులూ, ఇకిలింతలూ, సకిలింపులూ, వగైరా, వగైరా మా ప్రత్యేకత

ఓడుగా, చుట్టుగా, గారిలో పీకార్లు చేస్తూంటాయి విమానాలు, వాటినిండిపోయే పైలట్లు, ప్రయాణీకుల సౌకర్యాలు చూసే ఎయిర్‌హోస్టెస్‌లు ఆ విహంగగానంలో మరింత జోరుగా ప్రేమాయణాలలో మునిగిపోతున్నారు.

నిజానికి ఒక ఉద్యోగి అంటాడు– "కాక్‌పిట్‌లో పైలట్ ఒడిలో కూచుని ఎయిర్ హోస్టెస్‌లు గుసగుసలాడుతూ వుంటారు. వారిని బయటకు పంపటంలో తలప్రాణం తోకకు వస్తోంది నాకు" అని. ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో 450మంది పైలట్లు, 1400 మంది హోస్టెస్‌లు వున్నారు.

వారి జీవితాలలో క్షణక్షణగండంతో పాటు కావలసినంత విశ్రాంతి, ఏకాంతం విలాసవంతమైన హోటల్, రోజులు అచకాలాలూ వుంటాయి. ఇలా పైలట్లు ఎయిర్‌హోస్టెస్‌ల వ్యవహారాలు ముదిరి పాస్లైమెంటుకు ప్రాకాయి. "ఇలాటి వ్యవహారాలలో మునిగిన వారిని ఒకే విమానంలో పంపటంలా జాగ్రత్తలు తీసుకుంటాం" అని పౌర విమాన యాన మంత్రి శ్రీ జగదీష్ టైట్లర్ పార్లమెంటులో చెప్పవలసి వచ్చింది.

ఈ వార్త పైలట్లకు, హోస్టెస్‌లకు ఆగ్రహకారణమైంది. మా వ్యక్తిగత జీవితాలలోకి తొంగిచూడటానికి యాజమాన్యానికి కాదురదా మంత్రిత్వ శాఖకు మాత్రం ఏం అధికారం వుంది? అని ఒక పైలట్ కోపగించుకున్నాడు.

"రాత్రుళ్లు–నడ్డులు, అతిరాటలు–వారి కార్యవర్తులు, ఎక్కడ చూసినా యిదే వ్యవహారం! కేవలం మామీదే ఏడుచుట పరమాలేం?" అని మరో పైలట్ కోప్పడ్డాడు. "ఎయిర్ ఇండియా మిస్టర్ క్లీన్ ప్రకటనలు కోవాలంటే కుదరదు" అని.

యాజమాన్యానికి యిదంతా పెద్ద తలనొప్పిగా తయారైంది. ఈ వ్యవహారాలు విధి నిర్వహణకు, నిబ్బందికుటుంబజీవితానికి భంగకరాలుగా నిర్వహణకు కరాబుగా వాడ ధ్వనిస్తున్నాడు. ఈ సణుక్షోభ వ్యవహారం కనుగొనడానికి వారు రహస్య సమావేశం కూడా జరిపారట.

ఒక కెప్టెన్ గారి భార్య యిలా అన్నాడు– "ఇలాటి వ్యవహారాలు మూర్ఖంగానే కనిపిస్తాయి, కానీ చాలా ప్రమాదకరంగా తయారైనాయి" ఒక పైలట్" నాతో సంబంధం వున్న ఎయిర్ హోస్టెస్ కూడా లదే విమానంలో వుంటే నా మనస్సు విధి నిర్వహణపై వుండదు" అన్నాడు "మొన్న రోజు రాత్రి నాతో గడిపిన ఎయిర్ హోస్టెస్‌చు మరునాడు పొద్దున ఒక ఉద్యోగిగా మాత్రమే చూడటం అసాధ్యం" అని మరో పైలట్ అన్నాడు.

12 ఏళ్లుగా పనిచేస్తున్న ఒక కెప్టెన్ గారికి భార్య కాక అనంగా "సింగిల్ ఫ్రెండ్" వుంది. ఆ విడ ఒక హోస్టెస్. ఆయనకు ప్రమోషన్ వచ్చినప్పుడు ఆ విడే స్వీట్స్ పంచింది.

మరో పైలట్‌గారికి, హోస్టెస్‌గారికి ఒక కుమారుడు జన్మించింది. ఆ తల్లి ఎయిర్‌లైన్స్‌నుండి మెటర్నిటీ లీవ్ వగైరా సౌకర్యాలన్నీ పొందింది. కొత్తగా చేరిన ఎయిర్‌హోస్టెస్‌లను పాత వాడు ఢిల్లీలోని ఒక కెప్టెన్‌లో ఆగ్రత్తగా వుండమని హెచ్చరించటం పరిపాటైంది. ఆయన అమ్మాయిలు పేటలో నిష్ణాతుడని ప్రసిద్ధి. ఒక ఎయిర్‌హోస్టెస్ తనను మోసగించాడనే ఆరోపణలో ఆయనకు కోర్టుకు యీడ్చిందట కూడాను.

కలకత్తా యిలాటి వ్యవహారాలకు ప్రసిద్ధి పొందింది. అక్కడి గ్రాండ్ హోటల్‌లో నీరికి జన. నీరి ప్రమేయ కలాపాలలో ఆ హోటల్ కళకళలాడుతూ వుంటుంది. అలాగే శ్రీనగర్‌లోని ప్రిడ్‌పే హోటల్‌లో మరీను.

పైలట్లు, హోస్టెస్‌లు జంటలుజంటలుగా ఒకే గదిలో రాత్రిఅంతా గడిపిన సందర్భాలుఎన్నో. ఈ వ్యవహారాలలో విసిగిపోయిన ఒక పైలట్ అంటాడు. "ఇలాటి వాళ్లను ఒకే విమానంలో పెళ్లనీయక పోవటంకాదు–వాళ్ళ ఉద్యోగాలు వూడపీకేయాలి–లేదా – సస్పెండ్ చేయాలి."

ఈ వ్యవహారాలలో తన్మయత్వంతో తేలియాడుతున్న పైలట్లలో చాలా మంది పెళ్ళిళ్ళు అయినవారే. అన్నట్లూ వూడుకున్న వారి భార్యలు యీ మధ్య కళ్లు తెరచారు. ఒక పైలట్‌గారు తన డ్యూటీకి వెళుతున్నానని చెప్పారు భార్యతో, అవిడకి అనుమానం వచ్చి ఆఫీస్‌కి ఫోన్‌చేసి అడిగాడు. అయనకి డ్యూటీలేదని తెలిసింది. అవిడకి అయనపై ఎప్పటి నుంచో అనుమానం లేకపోలేదు. అందుకని అర్ధరాత్రి బయలుదేరి తనకు అనుమానం వున్న హోటికి–అంటే ఒక ఎయిర్ హోస్టెస్ యింటికి వెళ్ళింది అవిడ. బయట తమ మాదులికారు వుండటం గమనించింది. ఇంటలో అవిడ రాకను కని పెట్టిన పలిచేపుడు కరాగాడుపడి బాల్కనీ నుండి దూకి పారిపోయాడట.

ఈ మధ్యనే పైలట్ల భార్యలు ఒక యానియన్‌గా ఏర్పడి ఎయిర్‌లైన్స్ యాజమాన్యానికి యీ వ్యవహారాలపై ఫిర్యాదుల వరంపర ప్రారంభించారు. వాటివల్ల యివి రచ్చకెక్కి పార్లమెంటు దాకా పోయాయి. చాలామంది పైలట్లకు ఎదిగిన పిల్లలు వున్నారు. యాజమాన్యం కనక ఏ పైలట్‌కు ఏ హోస్టెస్‌తో సంబంధం వుంది అని "పరిశోధించి" బయటపెడితే కలిగే సంక్షోభం ఎలా వుంటుందో! పోనీ అలాటి వారిని ఒకే విమానంలో వెళ్ళకుండా చేసినా ఒకే బోటికి వెళ్ళకుండా చేయటం కష్టమని ఒక అధికారి అన్నాడు.

పోనీ బ్రహ్మచారులని, అవివాహిత హోస్టెస్‌లను, విడదీసి,కేవలం వివాహితులతో మాత్రమే పంపాలని సహోదరుడా గా వుంటే ఒకే విమానంలో పంపితే ఏం అవుతుందో! అనుకుంటే ఒక ఎయిర్ హోస్టెస్ యింటికి వెళ్ళింది అవిడ. ఇంటి వాకిట్లో ఎయిర్ హోస్టెస్ అంకురూ హ్యారో ప్రయత్నిస్తున్నారట. కారిడేజుంచి బయటపడి కొత్తగా హోస్టెస్ అయిన ఒక యువతి యిలా అన్నది–"కొత్తగా వచ్చిన హోస్టెస్ అని తెలిస్తే చాలు – రాత్రివేళ ఎవరో ఒకరు హనీమూన్‌గది తలుపులు తడుతూనే ఉంటారు.

అయితే స్కిర్లో సజాయితీపరులు లేక పోలేదు. బొంబాయిలోని పైలట్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో నివసిస్తున్న 21 మంది పైలట్లు ఎయిర్ హోస్టెస్‌లను పెళ్ళి చేసుకున్నారు. కానీ "వ్యవహారాలు" నడిపేవారే అధికమని ఒక అధికారి అన్నాడు.

ఇలాటివి అనుమానించుకుంటే ఒక సీనియర్ పైలట్ యిలా అన్నాడు– "ఇవి నాకు అనుమానం. నా ఉద్యోగ ప్రతిష్ఠకి భంగకరం." "పోనీ అలా తడితే సంరోషమే. కానీ ఎలా అలా కడతారో చూడాలని మహోత్సరదాగా వుంది" అన్నాడు మరో పైలట్. ఇండియన్ ఎయిర్ లైన్స్ ప్రభుత్వ సంస్థ. ప్రభుత్వ ప్రర్ధ నిబ్బంది ప్రవర్తనపై అధారపడి వుంటుంది. కాక్‌పిట్‌లో తన్మయత్వంలో తేలోడే ఉద్యోగులు తనకరా, ప్రయాణీకులకూ కూడా ప్రమాదం తెప్పిస్తే లక్షణం వుంది కదా! కొందరు తెచ్చిన తమ విమానాలకు ఫలానా హోస్టెస్‌లు కావాలని పేయించుకుంటారట "దాదాపు 5 శాతం నిబ్బంది నిరంతరం యిలాటి వ్యవహారాలలో మునిగి తేలుతున్నారు 25 శాతం నిబ్బంది అప్పుడప్పుడు దారికి నప్పుడల్లా ప్రేమసంగతాన్ని యీడేస్తున్నారు" అని మరో పైలట్ అన్నాడు.

"ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక మనిషిని ఎంతకాలం నిఘాలో వుంచుతాం?" అని ఒక అధికారి అన్నాడు. ఇంతకీ యిందులో యాజమాన్యం చేయగలిగింది ఏమీ కనిపించటంలేదు. "ఏదో చెప్పారి కదా– అందుకే మంత్రిగారు మొద్దుబంతి సమాధానం చెప్పాడు" అని మరో అధికారి అన్నాడు. శుభం!

రాజధాని నగరంలో ఆదివారం జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రారంభించి నప్పటి దృశ్యం. రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి తదితర మంత్రులు కూడా దీనికి హాజరయ్యారు.

కరువు సహాయ చర్యలు

(1వ పేజీ తరువాయి)

అధికారులకు సూచించారు.

ఇరిగేషన్ పంట చేసుకొనే అవకాశాన్ని పొగొట్టుకున్న వారి కోసం నాగార్జున సాగర్, శ్రీరామసాగర్ ప్రాజెక్టుల కింద 13 లక్షల ఎకరాలకు మెరక పైదకు నీరివ్వాలని తీసుకున్న నిర్ణయం అమలు చేయాలనికోరారు. అదేవిధంగా మొదటి పంట.పాగొట్టుకున్న రైతులకు ఎడువు విత్తనాలకు ఎకరానికి 250 రూపాయల సబ్సిడీ ఇచ్చే విధానాన్ని అమలుచేయాలని చెప్పాడు.

రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 18 జిల్లాలో 643 మండలాలు కరువుకు గురయ్యాయని తెలిపారు. కేంద్రంగానున్న మంచినీటి కొరతను ఎదుర్కొనేందుకు రాష్ట్రప్రభుత్వం 11కోట్ల రూపాయలకు పైగా విడుదల చేసిందని జిల్లాలో పర్యటించి ముఖ్యమంత్రికూడా వివిధ పథకాలకు నిధులు మంజూరు చేశారని వివరించారు.

తుఫాను పెట్టిన, మండల కార్యాలయాలు నిర్మించే విషయంలో కలెక్టర్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలుగు మాగాణి పత్రికకంకింద గత ఆగస్టు 15వ తేదీన పంపిణీ కాకుండా మిగిలిన భూములను జనవరి 26వ తేదీనాటికి పంపిణీ చేయాలని ఆయన కోరారు. భూ సంస్కరణల చట్టం కింద భూములకు సంబంధించి తప్పుడు డిక్లరేషన్లు దాఖలుచేసిన కేసులుఉంటే ఆ కేసులను తిరగదోడడానికి వీలుగా సమాచారం పంపాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ నాయర్ తొలుత స్వాగతంచేస్తూడు. ప్రత్యేక ప్రతినిధులు, మంత్రులు కేబ్‌నెట్ ర్యాంక్ కల్పించినందువల్ల ప్రమాణ స్వీకారం జరిపించవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రి తెలిపారు.

వేటూరి శతజయంతి

ప్రామాణికమైన పరిశోధనలు, విద్వాంసులు సత్కవులు యోగిపుంగవులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి శత జయంతుత్సవాలు జరుపడం సంస్కృతి పరిరక్షకుల కర్తవ్యం. శ్రీ శాస్త్రి గారు సంస్కృతాంధ్ర భాషా పాండిత్యాలను సంపన్నం చేసిన తీరుతెన్నులను సంస్మరించే కార్యక్రమాలను నిర్వహించడం కోసం న్యాయ మూర్తులు శ్రీ కె. పున్నయ్య అధ్యక్షులుగా శత జయంత్యుత్సవ సమితి ఏర్పడింది.

ఈ సందర్భంలో కార్యక్రమ వివరాలను రూపొందించి అమలు పరచే ఉద్దేశ్యంతో ఈ నెల 20వ సాయంకాలం 6 గంటలకు శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో సమావేశం జరుగుతుందని డా. ఇరి వెంట కృష్ణమూర్తి కోరుతున్నారు.

క్రికెట్‌మాచ్ వాయిదా

ఇందూర్, అక్టోబర్ 18:

స్థానిక నెహ్రూ స్టేడియంలో ఆస్ట్రేలియా–న్యూజిలాండ్ జట్లమధ్య జరగవలసిన రిలయన్స్‌కప్ క్రికెట్ మాచ్‌ను వర్షం కారణంగా సోమవారంనాటికి వాయిదావేశారు.

సోమవారంఉదయం 8-45 నుండి దూరదర్శన్ ఈమ్యాచ్‌ను ప్రత్యక్షంగా ప్రసారం చేస్తుంది.

సైనిక జోక్యం ఉండదు: నట్వర్ స్పష్టీకరణ

వాంకోవర్, అక్టోబరు 18:

ఫిజీలో ధారవాదీ సైనిక పరంగా జోక్యం చేసుకోవని విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ నట్వర్ సింగ్ స్పష్టం చేశారు.

అక్కడ నివసిస్తున్న భారతీయ సంతతికి చెందిన వారి దేశం ఫిజీయే అవుతుందనీ, అక్కడి పరిస్థితులు వీరి జీవన స్థితిగతులు అడ్డురాకనే ధారవాదీ అడిగిస్తున్నదని శ్రీ సింగ్ ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియ చేశారు.

అక్కడ జరుగుతున్న కామన్వెల్త్ సమావేశాలలో ఫిజీ సంక్షోభం కూడా ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చింది.

అంజయ్యకు నివాళులు

(1వ పేజీ తరువాయి)

పార్టీలు అంగీకరించాయనిచెబుతున్నారని అన్నాడు.

"పార్టీలకు నిధులిస్తే ఎన్నికల సంస్కరణలు గావు. కాపాయ బట్టలు కట్టినంత మాత్రాన గాదు సంఘ సంస్కర్త, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తే వామపక్ష వాది గాదు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్రస్థాయిలో స్వయం ప్రతిపత్తిగల సంస్థ కావాలంట స్వయం ప్రతిపత్తిగల తిడుమలతిరుపతి దేవస్థాన సంఘం మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి మర్యాదలుచేసి పంపింది. ఇంతకంటె ఏమి కావాలి?" అని శ్రీ రెడ్డి ప్రశ్నించాడు.

శ్రీ అంజయ్య పెట్టిన వారవడిలో పార్టీ పనిచేసి ప్రజలకు సేవచేసే విషయం ఆలోచించాలనీ, పార్టీ పునరుజ్జీవానికి అంతా కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు.

రాష్ట్ర ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకొన్న కొద్ది నాయకులలో శ్రీ అంజయ్య ఒకరని మాజీ మంత్రి శ్రీ కె.రోశయ్య అన్నాడు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను పునః ప్రతిష్ఠించాలని అవిశ్రాంతం వరకు ఆరాటపడిన శ్రీ అంజయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని శ్రీరోశయ్య విజ్ఞప్తి చేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.వి. కృష్ణారావు మాట్లాడుతూ, రోజు ప్రజా సదస్సులను నిర్వహించి ప్రజాసమస్యలను పరిష్కరించిన ప్రజాముఖ్యమంత్రి శ్రీఅంజయ్య అని తోహదిస్తిపించారు.

రాష్ట్రంలో కాంగ్రెసును పటిష్టం చేసి పూర్వప్రతిష్ఠను తీసుకురావాలన్న శ్రీ అంజయ్య చివరికోర్కె నెరవేర్చవలసిన బాధ్యత ఈనాడు అందరిపై ఉన్నదని అందుకు అందరూ కృషి చేయాలని శ్రీ రావు కోరాడు.

పదవి ఉన్నా లేకున్నా, పేద ప్రజలకు సేవచేసి, ప్రజలు మరిచి పోలేని మహోన్నత వ్యక్తి శ్రీఅంజయ్య అని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి ప్రశంసించాడు.

శ్రీ రెడ్డి శ్రీ ఎన్.టి. ఆర్‌ను అన్యాపదేశంగా ప్రస్తావిస్తూ, పన్యాని పంటూ ప్రజలను మోసగిస్తున్నారనీ, కులతత్వాన్ని ప్రవేశపెట్టిన నాయకుడని, కొన్నాళ్ళు ఉంటే ఈ రాష్ట్రాన్నే తన అన్తిగా చేసుకోగలరని హెచ్చరించారు. గత నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రం 30ఏళ్ళు వెనక్కుపోయిందనీ, ఎంత త్వరగా ఈ ప్రభుత్వాన్ని తొలగించుకుంటే అంత మంచిదని ఆయన అన్నాడు. దేశం క్లిష్ట సమయంలోగల ఈ తరుణంలో శ్రీ రాజీవ్‌గాంధి నాయకత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని బలపరచవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

శ్రీ బాగారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో వివిధ పదవులలో శ్రీ అంజయ్యచేసిన సేవలను కొనియాడాడు.

మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ పి. జగన్నాథరావు, శాసనసభ్యులు శ్రీ కె. బాపిరాజు శ్రీ మహమ్మద్‌ఖాసీం, విశాఖ ఉత్కళకార్మాగార ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ రాజశేఖర్ రామగుండానికి చెందిన కార్మికనాయకుడు శ్రీ నర్సయ్య నగరపాలక సంఘ కౌన్సిలర్ శ్రీ రామారావు పార్లమెంటుసభ్యుడు శ్రీ టి. బాలాగౌడ్ పార్లమెంటు మాజీసభ్యుడు శ్రీ రెహమత్‌అలీ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి లక్ష్మీదేవి, జాతీయ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ పి. సుధాకరరెడ్డి, మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎస్. సంతోషరెడ్డి ప్రభృతులు శ్రీ అంజయ్య గుణగణాలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

శ్రీ అంజయ్య సతీమణి, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి టి. సుజమ్మ, అనేక మంది మాజీ మంత్రులు, మాజీ శాసన సభ్యులు, పేదిక్పై ఆసీనులయ్యారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

ప్రకాశం హాలంతా జనంతో కిక్కిరిసిపోయింది.

సమావేశానంతరం శ్రీ అంజయ్య ఆత్మశాంతికి సభకులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

హైదరాబాదుకు 24న బహుగుణ రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18:

అఖిలభారత లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ హేమవతీ నందన్ బహుగుణ ఈనెల 24వ తేదీన హైదరాబాద్‌కు వస్తారని లోక్‌దళ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ సి. మాణిక్‌రావు తెలిపారు.

25న 'ఇండో–అరబ్ సాంస్కృతిక కేంద్రం సభలో, ఒక బహిరంగ సభలో కూడా శ్రీబహుగుణ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

నగరానికి కేంద్ర ఆర్థిక మంత్రి రాక

హైదరాబాద్, అక్టోబర్ 18:

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ ఎన్. డి. తివారీ ఈనెల 20వ తేదీ బొంబాయి నుండి విమానంలో హైదరాబాదు వస్తారు. ఆయన సెంట్రల్ ఎక్సైజు భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఆయన అదేరోజు హైదరాబాదు నుండి విమానంలో ఢిల్లీకి తిరిగి వెళతారు. కేంద్రమంత్రి హైదరాబాదులో లేక్‌వ్యూ అతిథిగృహంలో బసచేస్తారు.

కర్నాటక కార్మిక మంత్రి రాక

హైదరాబాద్, అక్టోబర్ 18:

కర్నాటక కార్మికశాఖ మంత్రి శ్రీ యస్.కె. కంకా ఈనెల 20వతేదీ గుల్బర్గా నుండి హైదరాబాదు వస్తారు. ఆయన 21వతేదీ హైదరాబాద్ నుండి విమానంలో బెంగుళూరుకు వెళతారు.

కర్నాటక శ్రీ. శత సంక్షేమ శాఖల మంత్రి శ్రీ శివకంఠ బయరాజ్ చతుర ఈనెల 24వ తేదీ బీదర్ నుండి హైదరాబాదు వస్తారు. మరుసటి రోజు ఆయన విమానంలో బెంగుళూరు వెళతారు.

గృహ నిర్మాణ ప్రగతి

నల్లగొండ, అక్టోబరు 18:

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అదనపు లక్షల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి, రూ. 600 కోట్ల ఖర్చుతో వాటిని పూర్తి చేసినట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ రాజేశంగౌడ్ నల్గొండ జిల్లా వీ.వీ.నగర్ మండలంలోని చినరావుపల్లిలో తెలియజేశారు. ఇళ్లు లేనివారికి 1987లో అంతర్జాతీయ అవాస సంవత్సరం జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి, ఈ సంవత్సరం రెండులక్షల ఇళ్లను పూర్తి చేయాలనే కార్యాక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి చెప్పాడు. నల్గొండ జిల్లాలో బలహీన వర్గాల ప్రయోజనార్థం ఇంత వరకు 32,000 గ్రామీణ పక్కా ఇళ్లను రూ. 22.21 కోట్ల ఖర్చులో నిర్మించినట్లు చెప్పాడు.

భువనగిరి ప్రాంతంలో బలహీన వర్గాలకు ఒక కోటి రూపాయలఅంచనా ఖర్చుతో 964 ఇళ్లను పట్టణాభివృద్ధి పథకం కింద నిర్మించేందుకు ప్రతిపాదించినట్లు ఆయన చెప్పాడు. చిన్న రావులపల్లిగ్రామంలో 30 ఇళ్లతోవున్న హరిజన కాలనీని కూడామంత్రి సందర్శించారు. యాదగిరిగుట్ట మండలంలోని వెంగపల్లి గ్రామంలో 80 ఇళ్లతో వున్న మోడల్ కాలనీని కూడా మంత్రి సందర్శించారు.

విద్యార్థుల పీజు మింగేసిన మనులు

నల్లగొండజిల్లామర్రిగూడెం మండల కేంద్రంలో డాక్టర్ జి. శ్రీనివాస్, శ్రీ హన్మంతరావు అనేవాళ్లు శాతవాహన జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి విరాళాలు, ఫీజులు వసూలు చేసిమింగేసి కొద్ది రోజుల క్రితం కళాశాల మూసివేసి పరారీఅయ్యారని మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీవి. నారాయణరావు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. సుమారు 60మంది విద్యార్థులను చేర్చుకొన్నారనీ, సెప్టెంబర్‌మాసంలో కూడా అడ్మిషన్లు యిచ్చి డబ్బు గడించారని ఆయన అన్నారు. కళాశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని ఇట్టి కళాశాలను పార్లమెంట్ సభ్యులు శ్రీఎం. రఘుమారెడ్డి ప్రారంభోత్సవం చేయటం విచారకరమని ఆయన అన్నాడు.

ఈవిషయాన్ని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఇంద్రారెడ్డి దృష్టికి తేగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శ్రీ నారాయణరావు తెల్పాడు.

ఈకళాశాల విద్యార్థులను జిల్లా లోని ఇతర కళాశాలలో అడ్మిషన్స్ యిప్పించి వారి భవిష్యత్తును కాపాడాలని కోరాడు.

డిగ్రీ కళాశాల టీచర్ల సంఘం

నల్లగొండనాగార్జునసాయంత్రండిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా శ్రీ కె. రంగయ్య, కార్యదర్శిగా శ్రీ కె. శంకరయ్య ఎన్నికైనారు రాష్ట్ర ప్రభుత్వ కళాశాల గజిటెడ్ టీచర్ల సంఘం అనుబంధంగా ఈ యూనిట్ ఉంటుంది.

ఎస్. ఐ. ఎస్. ఆరోగ్య పర్యవేక్షణ

న్యూఢిల్లీ, అక్టోబరు. 18:

హైదరాబాదులోని జాతీయపౌష్టికాహార సంస్థ డైరెక్టర్ డా॥ బి. ఎస్. నరసింగరావు నేతృత్వంలో దేశంలోని వివిధ కరువు పీడిత ప్రాంతాలలోని ఆరోగ్య వ్యవహారాలు అధ్యయనం చేసేందుకు ఒక కమిటీని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వారు ఏర్పాటుచేశారు

23-10-87వ తేది శుక్రవారం ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

23వ తేది శుక్రవారం నుండి 25వ తేది ఆదివారంవరకు రోజూ 4 ఆటలు.

గమనిక: ఈ చిత్రములోని పాట 22-10-87వ తేది గురువారం రాత్రి హైదరాబాద్ దూరదర్శన్‌వారి "చిత్రలహరి" కార్యక్రమములో చూచి ఆనందించండి.

ఆడదే ఆధారం మన కథ ఆడనే ఆరంభం
ఆడదే సంతోషం మనుషికి ఆడదే సంతాపం

శ్రీమతి ఒక బహుమతి

ఎవిడికిరెడ్డి నిర్మాతలు
నిర్మాతలు: దయాకర్ కరుణాకర్
టువన్‌ఎంటర్‌ప్రైజెస్

శ్రీనివాసాఫిల్మ్స్

సుభాష్ హైదరాబాద్ | ప్రశాంత్ సికింద్రాబాద్ | తారకరామ 70 ఎంఎం కాచిగూడ

ఉదయం ఆటలు

శోభన థియేటర్ బాలానగర్ | కోణార్క్ థియేటర్ దిల్‌సుఖ్‌నగర్

26-10-87వ తేది సోమవారం నుండి ఉదయం ఆటలు

అమరావతి 70ఎంఎం లకిడికాపూల్ | సత్యం 70ఎంఎం అమీర్‌పేట | శ్రీదేవి చిలకలగూడ

జెమినీపిక్చర్స్‌పాలెస్ ధరంగల్ | శ్రీదేవిథియేటర్ హన్మకొండ | అశోక్‌టాకీస్ నిజామాబాద్

—శ్రీనివాస ఫిల్మ్స్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : 68092, 68037

మునిసిపాలిటీలకు నిధులు

ఆదోని, అక్టోబరు 18:

లోకాస్టు సానిటరీ పథకం క్రింద రాష్ట్రంలోని 70కాలం మునిసిపాలిటీలకు నిధులు విడుదల చేశామని, వచ్చే ఏడు ఆదోని మునిసిపాలిటీకి కూడా నిధులు విడుదల చేస్తామని అదనపు డైరెక్టర్ శ్రీ పి. నాగేశ్వరరావు తెలిపాడు.

మంచినీటికొరత నివారణకు మొదటి దశగా 48 మునిసిపాలిటీలను ఎన్నుకొని పనులు చేపట్టామని, ఈ ఖర్చులో సగభాగం మునిసిపాలిటీలు, మిగిలిన సగం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయని ఆయన తెలిపారు.

ఆదోని మునిసిపాలిటీ సగం ఖర్చు భరించడానికి సంసిద్ధత తెలిపిందని, ఆదోనిలో మంచినీటి సరఫరా పథకాలు త్వరలో చేపడతామని ఆయన తెలిపాడు. ఆదోని మునిసిపాలిటీ పరిధిలో అభివృద్ధికి రు. ఒకటిన్నర లక్షలు మంజూరు చేశామని, త్వరలో మరో లక్షన్నర ఇస్తామని తెలిపాడు. ఇచ్చిన నిధులను ఖర్చు చేయడంలో ఆదోని మునిసిపాలిటీ చాలా చొరవ చూపిందని ఆయన అన్నాడు. ఇచ్చిన నిధులు పూర్తిగా ఖర్చు చేస్తే తప్ప, కొత్త నిధులను పొందేందుకు అవకాశం ఉండదని ఆయన అన్నాడు.

నిధుల వ్యయం విషయంలో మునిసిపాలిటీలు యుటిలైజేషన్ సర్టిఫికేట్లు దాఖలు చేయవలసి ఉందని ఆయన అన్నాడు. ఈ సంవత్సరం మునిసిపాలిటీలో సూచాలు భవనం నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపాడు. మునిసిపల్ సిబ్బంది సర్దుబాటును ప్రాంతీయకరణ చేసే విషయం ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉందని అన్నాడు. విలేకరుల సమావేశంలో రీజియనల్ జాయింట్ డైరెక్టరు శ్రీ గోపాల్‌పట్నాయక్ కూడా పాల్గొన్నారు. (కం)

వస్త్రవ్యాపారుల బంద్

ఆదోని, అక్టోబర్18:

ప్రభుత్వం వస్త్రాలపై విధించిన ప్రవేశపన్నుకు నిరసనగా ఆదోనిలోని వస్త్ర వ్యాపారులు శనివారంనాడు బంద్ పాటించారు. భవిష్యత్ కార్యక్రమాన్ని హైదరాబాదులో జరిగే పేడ రేషన్స్ అప్‌టెక్స్‌టైల్ అసోసియేషన్స్ యాక్షన్ కమిటీ సమావేశంలో నిర్ణయిస్తారని వస్త్రదుల ప్రతినిధి శ్రీ హిందూమల్‌షా తెలిపాడు.

అలూరు, పత్తికొండ తదితర ప్రాంతాల వస్త్రవ్యాపారులు కూడా ఈ ఆందోళనలో పాల్గొంటున్నారని ఆయన తెలిపాడు. (కం)

సభలు-సమావేశాలు

సాయంకాలం 6గంటలకి త్యాగరాయ గానసభ హాలులో కిన్నెరఆర్ట్ థియేటర్ ఆధ్వర్యాన శ్రీ ముదిగొండ శివప్రసాద్ 'శ్రీపదార్చన' నవలావిష్కరణ

* * *

సాయంకాలం 6గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్తులో యువభారతి ద్వాదశోత్సవం డా. వేటూరిఆనంద మూర్తి వ్యాసంపై డా. పోరంకి దక్షిణామూర్తి చిన్న కథపై ఉపన్యాసములు శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు గ్రంథావిష్కరణ

* * *

సా.6.30 నల్లకుంట శంకరమఠం డా. మల్లాదిగోపాలకృష్ణశర్మ సౌందర్యలహరిపై ఉపన్యాస సభ